జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 26 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 171 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:06 AM , సూర్యాస్తమయం : 06:41 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృఢ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


## మోడీ డిగ్రీ వివాదంపై హైకోర్టు విచారణ

**వివరాలు తెలపాల్సిన అవసరం లేదని వెల్లడి**

న్యూఢిల్లీ,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ డిగ్రీ వివరాలను వెల్లడించాలంటూ దిల్లీ విశ్వవిద్యాలయానికి కేంద్ర సమాచార కమిషన్ గతంలో జారీ చేసిన ఆదేశాలను దిల్లీ హైకోర్టు పక్కనపెట్టింది. ఈ మేరకు ఫిబ్రవరి 27న రిజర్వ్ చేసిన

మిగతా1 2లో..

## జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు

- విపక్షాల తీరును తప్పు పట్టిన అమిత్ షా
- ఆయన అనరోగ్య కారణాలతో రాజీనామా చేశారు
- దీనిపై రాద్దాంతం చేయడం తగదని షా హితవు

న్యూఢిల్లీ,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ హోమ

మిగతా 2లో..

## ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా

# అభివృద్ధి చేద్దాం

## తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు

- తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా
- మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే
- ఓయూకు పూర్వవైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు
- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం
- నలిసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సీఎం






హైదరాబాద్,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, భీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు

మిగతా 2 లో..

## ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

**నిలదీస్తారనే భయంతో విద్యార్థుల అరెస్ట్**

**సీఎం ఓయూ పర్యటనపై హరీశ్ రావు**



హైదరాబాద్,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ- పర్యటన నేపథ్యంలో విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంపై నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే

మిగతా 2 లో..

## కోదండరామ్‌పై మొసలి కన్నీరు

- దమ్ముంటే కోదండరామ్‌ను సీఎంను చేయాలి
- ఉస్మానియాకు వేయికోట్లు ప్రకటించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్



హైదరాబాద్,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శించారు. సోమవారం బీఆర్ఎస్ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదండరాం పట్ల రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారు. రేవంత్ రెడ్డిని హీరోగా పెట్టి ఆహా నా పెళ్లంట సినిమా తీయాలని ఎద్దేవా చేశారు.

మిగతా 2 లో..

## ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్, మంత్రులు

- బీసీ బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చ
- రాహుల్ ర్యాలీలో పాల్గొనేందుకు నేడు బీహార్‌కు

న్యూఢిల్లీ,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి,డిప్యూటి సిఎం మల్లు భట్టి క్రమార్క, పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరులు ఢిల్లీ చేరుకున్నారు. బిసి బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చించనున్నారు. అలాగే సీనియర్ లాయర్, ఎంపి అభిషేక్ సింఘ్వీ, జస్టిస్ సుదర్శన్ రెడ్డిలతో

మిగతా 12 లో..

## ప్రొఫెసర్ కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తాం

**సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు**

**ఓయూ పర్యటనలో బీఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్**

హైదరాబాద్,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు.

మిగతా 2 లో..

## సీఎంకు ఖైరతాబాద్, బాలాపూర్ ఉత్సవ కమిటీల ఆహ్వానం

హైదరాబాద్,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖైరతాబాద్ గణేష్ అడ్÷-హక్ కమిటీ సభ్యులు కలిసారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో

మిగతా 2 లో..

## జూబ్లీహిల్స్‌లో మరో ఆక్రమణ తొలగింపు

**ప్రభుత్వ భూమికి కబ్జా చెర నుంచి విముక్తి**

**2వేల గజాల భూమి విలువ వందకోట్లు: హైడ్రా**




హైదరాబాద్,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): హైడ్రా మరో ఆక్రమణను తొలగించింది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టుకు చేరువలోని ప్రధాన రహదారికి ఆనుకుని, ఆక్రమణలకు గురైన 2,000 చ.గ.ల భూమిని కాపాడినట్టు- హైడ్రా అధికారులు వెల్లడించారు. మార్కెట్‌లో ఈ భూమి విలువ సుమారు రూ.100 కోట్లుగా ఉంటుందని హైడ్రా పేర్కొన్నది. గత రెండు దశాబ్దాలుగా అక్రమార్కుల చేతిలో కబ్జా అయిన భూమికి హైడ్రా సోమవారం విముక్తి కల్పించింది. జూబ్లీహిల్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన ఈ భూమి లేఅవుట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిందని హైడ్రా తెలిపింది.

మిగతా 12 లో..

## బీఆర్ఎస్ అదృశ్యం

# ఖాయం

**రాజకీయ ముఖచిత్రంలో ఇక మాయం**

**టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ వ్యాఖ్యలు**



కరీంనగర్,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ అనే పార్టీ ఉండదని టీ- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ కార్యకర్తల మీటింగ్ లో మాట్లాడిన ఆయన.. పది మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్ పై సెటైర్ వేశారు. లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ వాళ్లను దోషులుగా తేలిస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారు కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ కు శిక్ష తప్పదని హెచ్చరించారు. గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిపించారని ఫైర్ అయ్యారు. సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్..

మిగతా 12 లో..

## భారీ వర్షాలకు తావి నదికి వరదలు

**పాక్‌ను అప్రమత్తం చేసిన భారత్**



న్యూఢిల్లీ,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): భారీ వర్షాల కారణంగా జమ్మూకశ్మీర్‌లోని తావి నది ఉప్పొంగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. అదే జరిగితే పాకిస్థాన్‌లో వరదలు సంభవించే

మిగతా 12 లో..

## దర్యాప్తుకు సహకరించండి

**ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం**

న్యూఢిల్లీ,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్‌రావును ఆదేశించింది. ప్రభాకర్ రావు

మిగతా 12 లో..

## గేట్ పరీక్షకు 28నుంచి దరఖాస్తులు

హైదరాబాద్,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): దేశంలోని ఐఐటీ-లు సహా పలు ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఎం.టెక్, పిహెచ్‌డి కోర్సుల్లో వచ్చే ఏడాది ప్రవేశాలకు నిర్వహించే గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్ 2026) పరీక్షకు సంబంధించినఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల తేదీల్లో మార్పు చోటుచేసుకుంది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం సోమవారం ఆగస్టు 25నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా.. తాజా నిర్ణయం ప్రకారం ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు- ఐఐటీ- గువాహటి ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ మేరకు బుక్‌లెట్‌లోనూ మార్పులు చేసింది. ఆలస్య రుసుంతో అక్టోబర్ 9 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

## యూరియా సరఫరాలో

# కేంద్రం విఫలం

- కేంద్ర అసమర్థత కారణంగానే ఇబ్బందులు
- రైతులకు బహిరంగ లేఖరాసిన మంత్రి తుమ్మల
- కొనసాగుతున్న యూరియా పడిగాపులు




హైదరాబాద్,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే రాష్ట్రంలో యురియా కొరత ఏర్పడిందంటూ లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో కేంద్రం ఘోరంగా విఫలమైందని లేఖలో ఆరోపించారాయన. కేంద్ర

మిగతా 12 లో..

# సంపాదకీయం

## ఆర్థిక దివాళాపై ఎన్నాళ్లీ మౌనం!

ఉద్యోగలుకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడమే ప్రభుత్వ సక్సెస్‌గా భావిస్తున్నారు. పెన్షన్లు ఇవ్వడం, ఇంటింటికీ తిరి రేషన్ కార్డులు, రేషన్ ఇవ్వడం కూడా ఘనతగా భావిస్తున్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థలు, అధికారులు, సర్పంచ్, వార్డుమెంటర్లు చేయాల్సిన పనులను మంత్రులు, ముఖ్యమంత్రులు చేపట్టడం సిగ్గుచేటు. అడ్డోగోలుగా కిలో కూపాయికి సన్నబియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, తల్లికి వందనం, ఆరోగ్యశ్రీలు వంటివన్నీ పెట్టి సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజలను చేతగాని వాళ్లుగా తయారుచేసి, కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మారుస్తున్నారు. దీంతో ఆస్పత్రాలు, స్కూళ్ల అభివృద్ధి లేకుండా పోయింది. రోడ్లు వేయడం లేదు. అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సిన ప్రజల డబ్బును పాలకులు దుబారాచేసేస్తున్నారు. మోడీ మొదలుకుని చంద్రబాబు,రేవంత్ వరకు ఇదే చేస్తున్నారు. ఇలా ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని నిలదీయడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చన్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం? ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న పథకం అని చెప్పడం నిజంగానే కష్టం. వృత్తిచేసుకునే వారికి అవసరమైతే వారు వ్యాపారాలు చేసుకోవడానికి, పనులు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూతను అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు ఆ చిన్న పరికరాలపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించకూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్ధత కు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అదేపనిగా అప్పులు చేస్తూ పథకాలు అమలు సమంజ సమా కాదా అన్నదే ముఖ్యం. అప్పుడే అభివృద్ధి అన్నది ముందుకు సాగుతుంది. రేపటి తరం భవిష్యత్ కూడా ముఖ్యమన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పథకాలను సమీక్షించాలి. చర్చించాలి. అప్పుడే అభివృద్ధికి నిధుల కనుక ఆ దిశగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే సంకల్పంతో ముందుకు సాగాలి. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీలకే వేలకోట్లు తగలేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దివాళా అంచున ఉన్నాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. పందేరం పథకాలు అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే దానకర్ణుడిలా గత సిఎం జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకున్నారు. దీంతో ఎపి అప్పులకప్పగా మారింది. ఇలాంటి పథకాలకు ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు గతంలోనే అభిప్రాయపడింది. మనమంతా అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో అన్నది చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఉచితాలు ఎంతవకు అవసరమో అన్నది ప్రజలే సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్ధంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్న మైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. ఈ విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదు. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. పార్లామెంట్ అని చూడకుండా చట్టసభల్లో రాష్ట్రాలు చర్చించాలి. ప్రజల్లో నేతలు చర్చించాలి. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి.

# ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

మొదటిపేజీ తరువాయి..

అమలు చేయాలన్నారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని చెప్పారు ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఇనుప కంచెలు, బ్యారికెడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరు. పోలీసు బలం, బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఉస్మానియా విద్యార్థి, నిరుద్యోగులు సింహాలై గర్జిస్తరు. ఉద్యోగాల పేరిట మీరు చేసిన మోసాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తరు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా రేవంత్ రెడ్డి చేసిందేముందన్నారు. జాబ్‌క్యాలెండర్‌ను జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ-కి వస్తున్న సందర్భంగా విద్యార్థులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక, పిరికిపంద చర్య అన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక్క విద్యార్థి మీద పోలీసు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తున్నాం. ఇందుకేనా విద్యాశాఖను, హోం శాఖను మీ వద్ద పెట్టు-కున్నది. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నది. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా... ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెచ్చిండు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇవ్వడం. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా నువ్వు చేసింది ఏముంది రేవంత్ రెడ్డి?. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేసారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేసారు.

# ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం

మొదటిపేజీ తరువాయి..

పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటే రియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలంది స్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. ఉస్మానియా యూనివర్సిటీ- లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ- అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీ లో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్ సార్ పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకండి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు..వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.



# ప్రొఫెసర్ కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. గత పదేళ్లలో యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీ-నే అని వివరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు.

అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీలు ప్రొ. కోదండరామ్,అమీర్ అలీఖాన్ సభ్యత్వాన్ని సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వీరిద్దరిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించారు. అయితే వీరి నియామకాలపై బీఆర్ఎస్ నేత దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలుగా వీరిద్దరి నియామకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నేపథ్యంలో మరో 15 రోజుల్లో ప్రొ. కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# కోదండరామ్‌పై మొసలి కన్నీరు

మొదటిపేజీ తరువాయి..

ఓయూకు వెయ్యి కోట్లు-ఇవ్వాలన్నారు. కోదండరామ్ సీఎం పదవికి రేవంత్ రెడ్డి కంటే అర్హుడుఅన్నారు. రేవంత్ రెడ్డి సీఎం పదవి నుంచి దిగిపోయి కోదండరామ్ కు సీఎం పదవి అప్పగించాలని సూచించారు. నేను రాజకీయాల్లోకి రియల్ ఎస్టేట్ దందాల కోసం రాలేదన్నారు. నేను ఏ పార్టీలో ఉన్నా ప్రజల కోసం పనిచేశానని స్పష్టం చేశారు. మా కష్టానికి, త్యాగానికి విలువ లేదా? ఎరుకుల బిడ్డ కుర్రా సత్యనారాయణకు ఎమ్మెల్సీ ఇస్తే అడ్డుకున్నారని అన్నారు. మేము కోదండరామ్ ను అడ్డుకోలేదు. మా గొంతుకోయడం కోసం కోదండరామ్ ను రేవంత్ రెడ్డి అడ్డుపెట్టారన్నారు. కోదండరామ్ తో రేపు పొద్దున మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కోదండరామ్ ను నిలబెట్టాలని సవాల్ విసిరారు. కోదండరామ్ ను లిటిగేషన్ లో ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. సీఎం కుర్చీని గౌరవించాలని అంటున్న రేవంత్ రెడ్డి మంత్రి పదవిని, వైస్ ఛాన్సలర్ పదవిని ఎందుకు గౌరవించడం లేదన్నారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అంటే అందరికి ఆత్మీయత ఎక్కువ. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సావాస దోషాలతో రేవంత్ రెడ్డి లైన్‌లో నడుస్తున్నారన్నారు. అప్పులపై స్పీకర్ అబద్దాలు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన రూ.3 లక్షల 50 వేల 520 కోట్లు- అని పార్లమెంటులో కేంద్రమంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపి స్పీకర్ ప్రసాద్ కుమార్ సీఎం కావాలన్నారు. పార్లమెంట్‌లో రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి అప్పులపై సమాధానం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ కోసం యాదయ్య, శ్రీకాంతాచారి ఆత్మబలిదానా లు చేసుకుంటే రేవంత్ మాత్రం చంద్రబాబు నాయుడు సంకలో ఉన్నారని ఎద్దేవా చేశారు.



నేను కుమార్‌ను ఓయూ వైస్ ఛాన్సలర్ ను చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. దీంతో రేవంత్ రెడ్డి ఫ్యూడలిజం, భూస్వామ్య మనస్తత్వం బయటప డిందన్నారు. ఓయూలో కాళేశ్వరం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు . జీవో 29 పేరు మీద రేవంత్ రెడ్డి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు. కోర్టుల్లో ఉన్న అంశాల గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. కోర్టులను, కోర్టు తీర్పులను రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని సీఎం చేసేందుకు నిరుద్యోగులు బస్సులు వేసుకుని రాష్ట్రం మొత్తం తిరిగారు. 60వేల ఉద్యోగాలు రేవంత్ రెడ్డి గుర్తించిన ఉద్యోగాలా? సృష్టించిన ఉద్యోగాలా? అని ప్రశ్నించారు. హెచ్‌సీయూలో రేవంత్ రెడ్డి చంపింది ఏనుగులు, సింహాలను కాదు జింకలు, నెమళ్లను చంపారన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డికి భయం మొదలైంది. ఉస్మానియా భూములను బీఆర్ఎస్ ప్లాట్లు- చేసుకుని అమ్ముకుంటారని రేవంత్ రెడ్డి అంటున్నారు. గచ్చిబౌలి భూములను ప్లాట్లు- చేసి అమ్ముకున్నది ఎవరో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

## జైలు నుంచే పాలన చేస్తామంటే ఎలా?

### ఎవ్వరైనా జైలుకెళితే పదవి ఊడాల్సిందే

### కేంద్రహోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి అయినా.. ప్రధానమంత్రి అయినా జైలు నుంచే పరిపాలన చేయడం ఎలా కుదురుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశ్నించారు. మన ప్రజాస్వామ్యానికి అది మర్యాదపూర్వకంగా ఉంటుందా? అంటూ విపక్షాలపై మండిపడ్డారు. ఓ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ అమిత్ షా ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈసందర్భంగా 130వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 2013 నాటి ఉదంతాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై ధ్వజమెత్తారు. రాజ్యాంగ సవరణ బిల్లులో నైతికత లేదని విపక్షాలు అంటున్నాయి. నాడు లాలూ యాదవ్‌ను కాపాడేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ పత్రాలను రాహుల్ గాంధీ చింపేశారు. ఆ రోజే ఆయన నైతికతతో వ్యవహరిస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఈ రాజ్యాంగ సవరణపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోంది. వరుస వైఫల్యాలతో ఆ పార్టీ ఆలోచనావిధానం మందగించి ఉంటుందని కేంద్రమంత్రి ఎద్దేవా చేశారు. విపక్షాలు ఇప్పటికీ కూడా జైలుకు వెళ్తే సులభంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేయగలమని అనుకుంటున్నారు. వారు జైలునే సీఎం, పీఎం అధికారిక నివాసాలుగా మార్చేస్తారు. అప్పుడు డీజీపీ, చీఫ్ సెక్రటరీ, కేబినెట్ సెక్రటరీ వంటి ఉన్నతాధికారులు జైలు నుంచే ఆదేశాలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఇలాంటి సిద్ధాంతాలను నేను, మా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. జైలు నుంచే ప్రభుత్వాలను నడిపే పరిస్థితి మన దేశంలో రాకూడదని అమిత్ షా అన్నారు.ప్రధాని గానీ, ముఖ్యమంత్రి గానీ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఏ నేత అయినా సరే.. ఏదైనా కేసులో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ పొందాలి. లేదంటే తమతమ పదవులకు రాజీనామా చేయాలి. అలా చేయకపోతే.. చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను తీసుకొస్తున్నాం. చట్టమేదైనా ప్రభుత్వం, ప్రతిపక్షానికి ఒకేలా అమలవుతుంది. ఈ నిబంధన ప్రధాని పదవికి కూడా వర్తించేలా స్వయంగా నరేంద్రమోదీనే దీన్ని సవరణలో చేర్చారు. రాజ్యాంగ సవరణను తీసుకొస్తే దానిపై అభ్యంతరాలు లేవనెత్తే హక్కు అందరికీ ఉంటుంది. అంతేగానీ, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కూడా అవకాశం లేకుండా ఆందోళనలు చేస్తే ఎలా అని ప్రతిపక్షాలపై హోంమంత్రి మండిపడ్డారు. ఈ బిల్లు కచ్చితంగా పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. 130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై విపక్షాల ఆరోపణలను అమిత్ షా తీవ్రంగా ఖండించారు.

## మోడీ డిగ్రీ వివాదంపై హైకోర్టు విచారణ

మొదటిపేజీ తరువాయి..

తీర్పును జస్టిస్ సచిన్ దత్తా సోమవారం వెలువరించారు. నీరజ్ అనే వ్యక్తి ప్రధాని మోదీ డిగ్రీ వివరాల కోసం సమాచార హక్కు చట్టం కింద సీఐసీకి దరఖాస్తు పెట్టారు. ప్రధాని 1978లో బీఏ పూర్తి చేశారు. దీంతో ఆ ఏడాది బీఏ పరీక్షలో ఉత్తీర్ణులైనవారి రికార్డుల తనిఖీకి 2016 డిసెంబరులో ప్రధాన సమాచార కమిషనర్ అనుమతించారు. దీన్ని డీయూ సవాలు చేయగా.. 2017 జనవరిలో దిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది. తెలుసుకునే హక్కు కన్నా వ్యక్తిగత గోప్యతా పరిరక్షణ హక్కు మిన్న కాబట్టి.. సీఐసీ ఉత్తర్వును కొట్టివేయాలని దిల్లీ విశ్వవిద్యాలయం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. ప్రధాని మోదీ డిగ్రీ వివరాలను కోర్టుకు అందించడానికి యూనివర్సిటీ- సిద్ధంగానే ఉన్నా.. ఆర్టీఐ కింద ఈ వివరాలను అపరిచితులతో పంచుకునేందుకు సుముఖంగా లేదని తెలిపారు.

## జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి..

అరెస్ట్ అంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రహోంమత్రి అమిత్ షా ఖండించారు. ఓవార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపై స్పందించారు. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే, ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోతున్నారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో (ఐ÷ఎషు ఆసస।ష)లో ఉన్నారంటూ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖడ్ రాజీనామాపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తాజాగా స్పందించారు. ఈ మేరకు 'హౌస్ అరెస్ట్' వార్తలను తీవ్రంగా ఖండించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యల కారణంగా ధన్‌ఖడ్ రాజీనామా చేసినట్లు- చెప్పారు. 'రాజీనామాకు గల కారణాలను ధన్‌ఖడ్ సాబ్ లేఖలో స్పష్టంగా చెప్పారు. ఆరోగ్య కారణాల రీత్యా ఆయన రాజీనామా చేశారు. ఆయన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తి.. పదవిలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ చక్కగా పని చేశారు. ఆయన రాజీనామా గురించి ఎక్కువగా ఊహించుకోవాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదని అమిత్ షా స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ధన్‌ఖడ్ రాజీనామాతో తదుపరి వీపీగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బీజేపీ ప్రభుత్వం బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఇక విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి ఎంపిక చేశారు. వచ్చే నెల 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

## సీఎంకు ఖైరతాబాద్, బాలాపూర్ ఉత్సవ కమిటీల ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి..

శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతి-2025 నవరాత్రి ఉత్సవాలకు సీఎంను అడ్÷-హక్ కమిటీ ఆహ్వానించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా కలిశారు. బాలాపూర్ గణేష్ నవరాత్రి వేడుకలకు గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానించింది. కార్యక్రమంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు.. యూ ట్యూబర్‌పై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ,ఆగస్ట్25(ప్రజాజ్యోతి): మానసిక, శారీరక దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ సమే రైనాతో పాటు- ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు గటట్‌ఇ హెచ్చరిక చేసింది. దివ్యాంగుల మనోభావాలను కించపరిచిన ఘటనలో క్షమాపణలు చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వాణిజ్యపరమైన భావస్వేచ్ఛా ప్రకటనలతో ఓ కమ్యూనిటీ- మనోభావాలను దెబ్బతీయడం సరికాదు అని కోర్టు చెప్పింది. సోషల్ మీడియా ఛానళ్లలో దివ్యాంగులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని సమే రైనాతో పాటు- ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. దివ్యాంగులు ఎదుర్కొంటు-న్న సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించే రీతిలో కార్యక్రమాలు నిర్వహించాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. సమే రైనాతో పాటు- విపున్ గోయల్, బల్‌రాజ్ పరంజీత్ సింగ్ ఘాయ్, సొనాలీ థక్కర్, నిశాంత్ జగదీశ్ తన్వర్‌కు కూడా కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఇండియాస్ గాట్ లాటెంట్



యూట్యూబ్ షోలో.. స్పైనల్ మస్క్యులార్ అట్రోఫీ దివ్యాంగుల గురించి అనుచిత రీతిలో రైనా జోక్ చేశాడు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ క్యూర్ ఎస్ఎంఏ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కోర్టులో పిటీ-షన్ వేసింది. ఇవాళ దివ్యాంగుల గురించి, రేపు మరొకరి గురించి మాట్లాడుతారని, దీని వల్ల సమాజం ఎక్కడికి వెళ్తుందని, ఇది ఎలా ముగుస్తుందని జస్టిస్ కాంత్ ప్రశ్నించారు.

# గిరిజన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం తగదు

కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాలను తరలిస్తే ఆందోళన తప్పదు

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టరుకు వినతి

కల్లూరు, ఆగస్టు 25, ప్రజాజ్యోతి: కల్లూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సత్తుపల్లి కి తరలింపు విరమించుకోకపోతే ఆందోళన తప్పదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్థానిక కల్లూరు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ కల్లూరు డివిజన్ కేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో సుమారుగా వందమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు విద్యా సంవత్సరం ప్రారంభమైన అప్పటి నుంచి ఆశ్రమ పాఠశాలలో తరచుగా ఇప్పటికి మూడుసార్లు ఫుడ్ పాయిజన్ అవడం బాధాకరమన్నారు విద్యార్థుల పట్ల ఆశ్రమం పాఠశాల వార్డెన్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ డిడి పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి ఘటనలు మరలా పునరావతం అవుతున్నాయన్నారు ఐటీడీఓ పిఓ ఐదు రోజుల క్రితం ఆశ్రమం పాఠశాలను సందర్శించి ఆశ్రమ పాఠశాల మరమ్మత్తుల కోసం సుమారుగా పది లక్షల రూపాయలు మంజూరు చేస్తున్న అని చెప్పి ఇప్పుడు రెండు రోజులు క్రితం ఖమ్మం జిల్లా గిరిజన డిప్యూటీ డైరెక్టర్ కల్లూరు ఆశ్రమ పాఠశాలను సత్తుపల్లి కి తరలించాలని ఆదేశాలు ఇచ్చారు కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గల కారణాలను సమీక్షించకుండా కల్లూరు డివిజన్ కేంద్రంలోని గిరిజన ఆశ్రం పాఠశాలను సత్తుపల్లి కి తరలించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు కల్లూరు లోనే గిరిజన ఆశ్రమ పాఠశాలను కొనసాగించాలని ఆయన అన్నారు సత్తుపల్లికి తరలించాలని ఆలోచనలను విరమించుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ఏఐఎస్ఎఫ్ కల్లూరు డివిజన్ సమితి నాయకులు వేము సందేశ్ క్రాంతి తనీష్ ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు అవంతిక శశికళ నందిని రచిత రేణుక తదితరులు పాల్గొన్నారు.



# బీటెక్ పరీక్షా ఫలితాలలో మిస్ట్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి, ఆగస్టు 25(ప్రజాజ్యోతి): మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో



ద్వితీయ సంవత్సరం మిస్టు విద్యార్థుల ప్రతిభ 2024 -25 విద్యా సంవత్సరంలో అత్యధిక ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ సోమవారం తెలిపారు. గత జూన్ నెలలో జెఎన్టియు హెచ్ నిర్వహించిన బిటెక్ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థుల యొక్క బ్రాంచీల వివరములు వారీగా. ఏఐఅండ్ ఎం ఎల్ విభాగము నుండి శ్రీరాముల మహిమ జ్యోతి 8.95,దోబగుంట్ల దుర్గా భావన 8.65, రాజవరపు హిందూ కీర్తి 8.50, దూది గోవర్ధన చక్రవర్తి 8.50, ఎస్. జి పి .ఏ లు సాధించారు. సిఎస్సి విభాగం నుండి. నీలం రవి శ్రేణి 8.65, సరికొండ లోహిత 8.65, కిష్ట రుక్మిణీ దేవి 8.50, ఓగిరాల శిరీష 8.50, తల్లపనేని నందిని 8.50, వేముల విజయ 8.50, కె మ శ్రీ వర్షిని 8.35,మేడా శివకృష్ణ 8.35, ఎస్ జి పి ఏ లు, ఈసీఈ విభాగం నుండి. షేక్ షబానా 8.80, బొల్లా సాయి ధృతి 8.65,మల్లెల్లి సాయి హర్షిత 8.50,ఎస్ జి పి ఏ లు, సివిల్ ఇంజనీరింగ్ విభాగం నుండి. దేవల్ల జూ ప్రేమ్చంద్ 8.05, బచ్చలి నవీన్ 7.15 ఎస్ జి పి ఏ లు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నుండి. వాంకుడోత్ జస్వంత్ 8.50, జక్కంపూడి ఉమామహేశ్వరరావు 7.90, నాగళ్ళ అజయ్ కుమార్ 7.90, ఎస్ జి పి ఏ లు, మైనింగ్ ఇంజనీరింగ్ విభాగం నుండి. కోటా ప్రవీణ్ 8.35, కాకాటి కళ్యాణ్ 8.20, ధర్మరాజుల భరత్ 7.90,ఎస్ జి పి ఏ లు సాధించారు. ఇంతటి అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని సాంబశివరావు , చైర్మన్ శ్రీ కంచర్ల సత్యనారాయణ , ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో చేయగలిగిన పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనలను వివరిస్తూ సమాధానం ఇవ్వాలని సూచించారు. బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన నిమ్మతోట నాగయ్య తనకు నాగార్జునసాగర్ కాలువ బోనకల్ బ్రాంచ్ పరిధిలో 5 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉందని, ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా లష్కర్ గా నియామకం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఇరిగేషన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కమీషన్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,డీలర్లకు కమీషన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్ మార్క్ ఫెడ్ ద్వారా ఖరీఫ్ పెసర పంటను కొనుగోలు చేయుటకు ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎం మార్క్ ఫెడ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజెర్ల మండలం తనికెళ్ళ గ్రామానికి చెందిన ప్రజలు తనికెళ్ళ గ్రామం నుంచి బోడ్యా తండా గ్రామానికి వెళ్లే డొంక రహదారి ఆక్రమణకు గురవుతుందని, డొంక రహదారికి ప్రభుత్వం సర్వే చేసి అభివృద్ధి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు రాస్తూ చర్యలు చేపట్టాలని అన్నారు. ఖమ్మం నగరం గాంధీ చౌక్ కు చెందిన రేపాల వెంకటరావు, నూతన రైల్వే 3వ లైన్ కొరకు తన ఇంటి స్థలం 24 గజాలు తీసుకొని 25 లక్షల నష్టపరిహారం చెల్లించారని, లూప్ లైన్ కొరకు మరో 17 చదరపు గజాలు జూలైలో తీసుకున్నారని, దీనికి నష్టపరిహారం 17 లక్షలు తక్షణమే చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ రైల్వే శాఖతో సమన్వయం చేస్తూ త్వరగా నష్టపరిహారం చెల్లించేలా చూడాలని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన యనమందల కృష్ణ బాబు తన కుమారుడు తెలంగాణ సాధన కోసం ఆత్మబలిదానం చేసుకున్నాడని, తన కోడలికి అమరవీరుల కుటుంబానికి అందించే ప్రభుత్వ ఉద్యోగం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్వో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏవో కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **SHIVARATHRI PANDU** (Old Name),R/O 4-2/1, Chinthalapalle, Sangem Mandal, Warangal Dist, T.S. here by declare that, I have Changed my name as SHIVARATHRI LATHIKA SRI (New Name).

**CORRIGENDUM TO THE PUBLIC ANNOUNCEMENT, DETAILED PUBLIC STATEMENT AND DRAFT LETTER OF OFFER FOR THE ATTENTION OF THE PUBLIC SHAREHOLDERS OF**

# VILIN BIO MED LIMITED

**(CIN: L24230TG2005PLC046689)**

**Having registered office at Plot No. 43, H. No. 8020269/S/43, 2nd Floor, Sagar Co-op Housing Society Ltd., Road No.2, Banjara Hills, Khairtabad, Hyderabad, Telangana, India, 500034.**

**e-mail ID: cs@vilinbiomed.co.in; Tel: 040- 79618843 Website: www.vilinbiomed.co.in**

**OPEN OFFER FOR ACQUISITION OF UP TO 36,27,000 (THIRTY-SIX LAKHS TWENTY-SEVEN THOUSAND ONLY) FULLY PAID-UP EQUITY SHARES OF FACE VALUE OF ₹10/- EACH ("EQUITY SHARES") REPRESENTING THE 26% OF THE VOTING SHARE CAPITAL OF VILIN BIO MED LIMITED ("TARGET COMPANY") FROM THE PUBLIC SHAREHOLDERS OF TARGET COMPANY AT A PRICE OF ₹23.40/- (RUPEES TWENTY PAISA FORTY ONLY) ('OFFER PRICE') PER FULLY PAID-UP EQUITY SHARE OF RS. 10 EACH, PAYABLE IN CASH, BY ALLU RAMA KRISHNA REDDY ("ACQUIRER-1"), VENNA PRAVALLIKA ("ACQUIRER-2"), JULAKANTI NAGA AVINASH REDDY ("ACQUIRER-3"), MADDULA JWALA VEERAVENKATA PANDURANGA PRANEETH ("ACQUIRER-4"), ADI MOHAN RAO ("ACQUIRER-5"), SHANKAR REDDY KATIREDDY ("ACQUIRER-6"), KUNDOOR KARUNAKAR REDDY ("ACQUIRER-7") AND SHAIK SHARAZ ("ACQUIRER-8") (HEREINAFTER COLLECTIVELY REFERRED TO AS 'ACQUIRERS') ALONG WITH RAMIZA SHAIK ('PAC 1'), SHARAF SHAIK ('PAC 2') HEREINAFTER COLLECTIVELY REFERRED TO AS 'PACS') PURSUANT TO AND IN COMPLIANCE WITH THE REQUIREMENTS OF THE SEBI (SAST) REGULATIONS (THE "OPEN OFFER" OR "OFFER").**

This corrigendum to the Public Announcement ("PA"), Detailed Public Statement ("DPS") and Draft Letter of Offer ("DLOF') ("Corrigendum") is being issued by AFCO Capital India Private Limited, the Manager to the Offer ("Manager to the Offer" or "Manager"), for and on behalf of the Acquirer to the Public Shareholders of the Target Company. This Corrigendum should be read in continuation of and in conjunction with (a) PA dated March 27, 2025; (b) the DPS dated April 04, 2025 that was published in (i) Financial Express (English) all over India; (ii) Jansatta (Hindi) all over India; (iii) Pratahkal (Marathi) in Maharashtra; and (iv) Pragyajyothi (Telugu) in Telangana State; (c) the Corrigendum to Public Announcement dated April 04, 2025; and (d) DLOF dated April 15, 2025. This Corrigendum is being published in all Newspapers in which the DPS was published.

Capitalised terms used but not defined in this Corrigendum shall have the meanings assigned to such terms in the DPS, the DLOF and the Letter of Offer dated August 18, 2025 ("LOF"), as the context may require. The Public Shareholders of the Target Company are requested to note the following developments/amendments and revisions with respect to PA, DPS and DLOF. The LOF has been suitably updated for the changes and comments issued by SEBI in accordance with SEBI (SAST) Regulations.

Public shareholders are requested to note the following material update/addition to the DLOF, in relation to the open offer.

1. **The revised schedule of activities is as under:**

| Tentative Activity Schedule | Day and Date* | REVISED Day and Date (1) |
|---|---|---|
| Issue Date of the Public Announcement | Thursday, March 27, 2025 | Thursday, March 27, 2025 |
| Publication date of the Detailed Public Statement in the Newspapers | Friday, April 04, 2025 | Friday, April 04, 2025 |
| Last date for filing the Draft Letter of Offer with SEBI | Tuesday, April 15, 2025 | Tuesday, April 15, 2025 |
| Last date for Competing Offer(s) (2) | Wednesday, April 30, 2025 | Wednesday, April 30, 2025 |
| Last date for receipt of comments from SEBI on the Draft Letter of Offer | Thursday, May 08, 2025 | Tuesday, August 12, 2025 (3) |
| Identified Date (4) | Tuesday, May 13, 2025 | Thursday, August 14, 2025 |
| Last date for dispatch of the Letter of Offer to the Public Shareholders of the Target Company whose names appear on the register of members on the Identified Date | Tuesday, May 20, 2025 | Friday, August 22, 2025 |
| Last date for publication of the recommendations of the committee of the Independent Directors of the Target Company to the Public Shareholders for this Offer in the Newspapers | Friday, May 23, 2025 | Thursday, August 28, 2025 |
| Last date for upward revision of the Offer Price and/or the Offer Size | Monday, May 26, 2025 | Friday, August 28, 2025 |
| Last date of publication of opening of Offer public announcement in the Newspapers | Monday, May 26, 2025 | Friday, August 28, 2025 |
| Date of commencement of Tendering Period | Tuesday, May 27, 2025 | Monday, September 01, 2025 |
| Date of closing of Tendering Period | Tuesday, June 10, 2025 | Monday, September 15, 2025 |
| Last date for publication of post-offer public announcement in the newspapers in which this DPS has been published | Tuesday, June 17, 2025 | Monday, September 22, 2025 |
| Last date of communicating the rejection/ acceptance and completion of payment of consideration or refu nd of Equity Shares to the Public Shareholders | Tuesday, June 24, 2025 | Monday, September 29, 2025 |
| Last date for filing the post Offer report with SEBI | Tuesday, July 01, 2025 | Tuesday, October 07, 2025 |

**Notes:**

1. To clarify, the actions set out above may be completed prior to their corresponding dates subject to compliance with the SEBI (SAST) Regulations.
2. There had been no competing offer to the Acquirer's offer.
3. Actual date of receipt of SEBI's final observations.
4. Identified Date is only for the purpose of determining the Public shareholders of the Target Company as on such date to whom the Letter of Offer would be sent in accordance with the SEBI (SAST) Regulations. It is clarified that all the shareholders holding Equity Shares of the Target Company (registered or unregistered) (except the Acquirers, PACs, and any person deemed to be acting in concert with them) are eligible to participate in this Offer at any time before the closure of this Offer.

2. Offer Price: The Open Offer is made at a price of ₹ 23.40 (Rupees Twenty Three and paisa Forty only) per Offer Share ("Offer Price"). The Equity Shares of the Target Company are frequently traded within the meaning of Regulation 2(1)(j) of the SEBI (SAST) Regulations, 2011. However, the Company's shares are currently under the Additional Surveillance Indicator (ASI), with the status of "SME scrip is not regularly traded," as indicated on the NSE website, due to irregular trading activity. The Offer Price shall be paid in cash, subject to the terms and conditions specified in the PA, the DPS and the Letter of Offer.
3. There has been no upward revision of the Offer Price since the issue of the DPS.
4. The date of the tendering period, i.e. Offer Opening Date and Offer Closing Date, was updated as per revised schedule on pages 4, 12, 13 and 55 of DLOF.
5. The date of the Letter of Offer has been incorporated on page 11 of the DLOF.
6. The definition of Maximum Sale Consideration for the Offer, Registrar to the Offer, Underlying Transaction has been updated on page no. 11, 12 and 13 respectively of the DLOF.
7. The buying broker has been changed from Stockholding Services Limited to Tradewell Securities Limited, and the details have been updated on pages 10, 40, 41 & 44 of the DLOF
8. The following paras have been inserted/updated in Section 3 - Details of the Open offer of the DLOF:
[please note the page numbers indicated in this corrigendum are as per the Draft Letter of Offer ("DLoF"), and may differ from the pagination in the final Letter of Offer ("LoF")]

a. **Para 3.1 on page 14:**

**3.1 Background of the Offer**

This Open offer is being made pursuant to the execution of a Share Purchase Agreement ("SPA") dated March 27, 2025, entered into between the Acquirers and the existing Promoters/Promoter Group shareholders ('Sellers') of Vilin Bio Med Limited ("Target Company" or "TC"). As per the SPA, the Acquirers have agreed to acquire 84,57,200 fully paid-up equity shares ('sale shares') of the Target Company from the Sellers, constituting 60.63% of the voting share capital of the Target Company, at a price of ₹20.30 (Rupees Twenty and Thirty Paise only) per equity share aggregating to a total consideration of ₹17,16,81,160 (Rupees Seventeen Crores Sixteen Lakhs Eighty-One Thousand One Hundred and Sixty only).

b. **Para 3.1.1 on page 14:**

3.1.1 This acquisition is being undertaken by the Acquirers in compliance with Regulation 3(1) and Regulation 4 of the SEBI (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 ("SEBI SAST Regulations"), which obligates the Acquirers to make an open offer to acquire equity shares of the Target Company from its public shareholders.

c. **Para 3.1.4 and paras from 3.1.4.1 to 3.1.4.8 on page 14:**

**3.1.4 The salient features of the SPA are as follows:**

3.1.4.1 The SPA was executed on March 27, 2025, between the Acquirers and the existing Promoter ('Sellers') of the Target Company. )

3.1.4.2 Under SPA, the Acquirers have agreed to acquire 84,57,200 equity shares representing 60.63% of the Target Company's voting share capital.

3.1.4.3 The negotiated consideration for the Sale Shares is ₹20.30 per share, amounting to a total of ₹17.61 crores approximately.

3.1.4.4 The transaction shall be consummated off-market, subject to completion of the Open Offer formalities.

3.1.4.5 The Sale Shares shall be held in a Share Escrow Demat Account, and the consideration shall be deposited into a Cash Escrow Account until the Open Offer process is complete.

3.1.4.6 Post Open Offer, the Sale Shares will be transferred to the Acquirers and the Escrow funds will be released to the Sellers in accordance with the terms of the SPA and the SEBI (SAST) Regulations.

3.1.4.7 Obligations of the Sellers under the SPA:

**The Sellers have warranted that:**

a. They hold clear, marketable title to the Sale Shares.
b. The Sale Shares are free from any encumbrance or third-party claims.
c. The Sale Shares shall be held in a Share Escrow Demat Account until the Open Offer process is complete.
d. All regulatory approvals required for transfer have been or shall be obtained.
e. The Sellers shall not transfer, pledge, or otherwise encumber the Sale Shares from the Effective Date until completion of the transaction as per SEBI (SAST) Regulations.
f. The Sellers shall provide all cooperation and necessary documentation required by the Acquirers and the Manager to the Offer (Merchant Banker) for filing and completing the Open Offer process under SEBI SAST Regulations.

**3.1.4.8 Obligations of the Acquirers under the SPA:**

**The Acquirers shall:**

a. Deposit the total consideration amount into the Cash Escrow Account within the stipulated timeline.
b. Make the Public Announcement and file the Draft Letter of Offer / letter of Offer in accordance with the SEBI SAST Regulations.
c. Complete the acquisition of Sale Shares from the Sellers post successful closure of the Open Offer and payment of consideration to public shareholders.
d. The Acquirers shall ensure compliance with all applicable SEBI regulations and other relevant laws in relation to the transaction and the Open Offer.

e. **Para 3.1.6 on page 15:**

**3.1.6 "Persons Acting in Concert (PACs)"**

a. Ms. Ramiza Shaik ('PAC-1') and Mr. Shaik Sharaf ('PAC-2') are classified as Persons Acting in Concert (PACs) with Acquirer-8 for the purposes of this Open Offer. Although PAC-1 and PAC-2 are not parties to the Share Purchase Agreement dated 27th March 2025, they are immediate family members of Acquirer-8 (his wife and son, respectively) and are existing shareholders of the Target Company. Accordingly, they fall within the definition of PACs due to their relationship and coordinated investment intent with Acquirer-8.

**The details of PAC-1 and PAC-2 are as follows:**

| S. No. | Name | Shares Purchased | Shareholding % | Date of Acquisition |
|---|---|---|---|---|
| 1. | Ms. Ramiza Shaik | 8,000 | 0.058 | 26-09-2024 |
| | | 4,000 | 0.029 | 27-09-2024 |
| | | 4,000 | 0.029 | 03-10-2024 |
| | | 4,000 | 0.029 | 18-03-2025 |
| | | 4,000 | 0.029 | 27-03-2025 |
| | Total | 24000 | 0.17 | |
| 2. | Mr. Shaik Sharaf | 4,000 | 0.029 | 27-03-2025 |

b. PAC-1 and PAC-2 are not related to any of the existing promoters or directors of the Target Company.

c. PAC-1 and PAC-2 are classified under the category of Promoter Group of the Target Company, as they fall within the definition of "immediate relatives" as provided under Regulation 2(1)(pp) of the SEBI (SAST) Regulations, 2011.

f. Sub-para (c) in para 3.1.8 on page 17:

d. There are no ongoing civil, criminal, SEBI-related litigations, or regulatory proceedings involving them, either in their personal capacity or in their capacity as promoters of the Target Company.

g. Sub-para (a) and (b) in para 3.2.4 on page 18:

a. Mr. Sharaf Shaik acquired 4,000 equity shares of the Target Company on March 27, 2025, at a price of ₹17.15 per share.

b. Further, Ms. Ramiza Shaik has also acquired 24,000 equity shares of the Target Company on various dates and at different prices, as detailed below:

| Acquisition Date | Shares Acquired | Acquisition Price | % of shares purchased |
|---|---|---|---|
| 26-09-2024 | 4,000 | 19.65 | 0.029 |
| 26-09-2024 | 4,000 | 19.7 | 0.029 |
| 27-09-2024 | 4,000 | 19.4 | 0.029 |
| 03-10-2024 | 4,000 | 20.15 | 0.029 |
| 18-03-2025 | 4,000 | 18.25 | 0.029 |
| 27-03-2025 | 4,000 | 17 | 0.029 |
| **Total** | **24000** | | **0.17** |

Details of equity shares acquired by Mr. Sharaf Shaik and Ms. Ramiza Shaik during the 52 weeks preceding the date of the Public Announcement are as follows:

| Name of Acquirer | Acquisition Date | Shares Acquired | Acquisition Price | % of shares purchased |
|---|---|---|---|---|
| Mr. Adi Mohan Rao | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 22.90 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.35 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.35 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.30 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.10 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| Mr. Sharaz Shaik | 27/08/2024 | 4,000 | 19.55 | 0.028674 |
| | 29/08/2024 | 4,000 | 18.55 | 0.028674 |
| | 30/08/2024 | 4,000 | 19.50 | 0.028674 |
| | 09/09/2024 | 4,000 | 18.05 | 0.028674 |

h. **Para 3.2.19 on page 20:**

3.2.19 Upon completion of the Transactions, if the public shareholding of the Target Company falls below the minimum level of public shareholding as required to be maintained by the Target Company as per the SCRR and the SEBI (LODR) Regulations, the Acquirers undertakes to take necessary steps to facilitate the compliance by the Target Company with the relevant provisions prescribed under the SCRR as per the requirements of Regulation 7 (4) of the SEBI (SAST) Regulations and/or the SEBI (LODR) Regulations, within the time period stated therein, i.e., to bring down the non-public shareholding to 75.00% within 12 months from the date of such fall in the public shareholding to below 25.00%, through permitted routes and/or any other such routes as may be approved by SEBI from time to time. Any failure to do so could have an adverse effect on the price of the Equity Shares.

i. Sub-para (d) of para 4.1.1, UDIN No. 25271992BMODBM3412 on page 21 is added.
j. Sub-paragraph (c) of paragraph 4.1.2 (UDIN No. 25271992BMODBM2220) on page 22, and the words "and unlisted" in sub-paragraph (d) of paragraph 4.1.2 on page 24, have been added.
k. Sub-paragraph (d) of paragraph 4.1.3 (UDIN No. 25201522BMHVTF8873) on page 22, and the words "and unlisted" in sub-paragraph (f) of paragraph 4.1.3 on page 22, have been added.
l. Sub-para (d) of para 4.1.4, UDIN No. 25271992BMODBO9677 on page 23 is added.
m. Sub-paragraph (c) of paragraph 4.1.5 (UDIN No. 25237940BMHXKR4195) on page 24, and the words "and unlisted" in sub-paragraph (e) of paragraph 4.1.5 on page 24, have been added.
n. Sub-para (c) of para 4.1.6, UDIN No. 25233581BMISRB2248 on page 24 is added.
o. Sub-para (c) of para 4.1.7, UDIN No. 25271992BMODBK5026 on page 25 is added
p. Sub-paragraph (d) of paragraph 4.1.8 (UDIN No. 25201522BMHVTE5468) on page 26, and the words "and unlisted" in sub-paragraph (f) of paragraph 4.1.8 on page 27, have been added.
q. Sub-paragraph (d) of paragraph 4.2.1, words "and unlisted" have been added.
r. Sub-paragraph (d) of paragraph 4.2.2, words "and unlisted" have been added.
s. Para 4.3.15 & 4.3.16 on page 29:

4.3.15 There are no ongoing civil, criminal, or regulatory proceedings involving them as of the date.

4.3.16 The open offer is subject to SEBI and other statutory approvals as applicable under any law for the time being in force.

t. Para 5.9, date August 14, 2025 have been updated on page 30.
u. Para 5.10, Quarter ended date June 30, 2025 have been updated on page 30.
v. Para 5.13, notes are added on page 31:
**Note:** On 06/05/2025, Punjab National Bank issued a No Dues Certificate confirming that the Company does not owe any dues to the Bank in respect of the accounts that were previously classified as Non-Performing Assets.
w. Para 5.17 on pages 31 and 32, designation of Viswa Prasad Sadhanala and Prasanna Lakshmi Venna has been updated as on the date of filing LOF.
x. Para 5.20 on pages 32 and 33 has been updated to include audited financial details for the year ended 2025.
y. Para 5.22 on pages 33 and 34: Updated the table w.r.t Pre and Post Offer Shareholding Pattern of the Target Company.
z. Section 11 - Documents for Inspection on page 56 - additional email id afcocapital.india@gmail.com is mentioned and Letter No. and the date of SEBI Observation has been incorporated on page 56.

**OTHER INFORMATION**

1. Except as detailed in this Corrigendum, all other terms, conditions and contents of the Open Offer and the DPS remain unchanged. The aforementioned developments/ amendments have been incorporated in the DLOF/ LOF.
2. The Acquirer accepts full responsibility for the information contained in this Corrigendum (other than such information which has been obtained from the public sources or provided or relating to and confirmed by the Target Company), and also for the obligations of the Acquirer as laid down in the SEBI (SAST) Regulations and subsequent amendments made thereof and undertakes to comply and full the same.
3. This Corrigendum will also be available on the website of SEBI at www.sebi.gov.in.

**ISSUED ON BEHALF OF THE ACQUIRERS BY THE MANAGER TO THE OFFER**

**AFCO CAPITAL INDIA PRIVATE LIMITED**
604-605, Cosmos Plaza, J.P Road, Near D.N Nagar Metro Station, Andheri (West), Mumbai-400053
**Tel:** 022-26378100
**Fax:** +91 22 2282 6580
**Contact Person:** Mr. Atul B Oza / Nikita Bansal
**E-mail:** capital@afcogroup.in and afcocapital.india@gmail.com
**Website:** www.afcogroup.in
**SEBI Registration Number:** INM000012555

### పర్యావరణ సమతుల్యత కోసం
# మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలి
– జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి – కలెక్టరేట్‌లో మట్టి గణపతుల పంపిణీ




**మహబూబ్ నగర్ ఆగస్టు 25 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని సోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు, ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిని ఇందిర, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# 2 కే రన్‌లో క్రీడాజ్యోతితో మంత్రి పరుగు





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** ఈనెల 29 న సుప్రసిద్ధ భారతీయహాకీహాకీటగాడు ధ్యాన్ చంద్ జయంతి జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో నారాయణపేట జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వెంకటేష్ ఆధ్వర్యంలో టూకే రన్ నిర్వహించగా రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొని క్రీడాజ్యోతిని చేత పట్టుకొని విద్యార్థినీ విద్యార్థులతో కలిసి పరిగెత్తారు. క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు, వారికి భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉద్యోగాల్లో క్రీడా కోటా దక్కనుందని అందుకు ప్రతి విద్యార్థిలో క్రీడా స్ఫూర్తి రావాలని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీహరితో పాటు సీఐ రాంలాల్ రాథోడ్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, డీఎస్ఓ వెంకటేష్, పాఠశాల విద్యార్థులు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### స్మశాన వాటికకు
# స్థలం కేటాయించాలని మంత్రికి వినతి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని నందిని నగర్, ఎల్బీ కాలనీ,ఆనంపల్లి వీధి, శ్రీరాం నగర్, ఆజాద్ నగర్ కాలనీవాసులు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ సోమవారం తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక మత్స్య పాడి పరిశ్రమ అభివృద్ధి క్రీడా యువజన మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. గతంలో పట్టణ శివారులోని తిరుమలయ్య చెరువులో ఖననం చేసే వారమని, అయితే చెరువు పూర్తిగా నిండి ఉండటం, స్థలాభావ సమస్యల కారణంగా ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు చేసేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మరోచోట స్మశానానికి స్థలం కేటాయించాలని కోరారు. స్పందించిన మంత్రి సాధ్యమైనంత త్వరగా స్మశాన వాటిక సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లంపల్లి లక్ష్మణ్, శాలంబిన్ ఉమర్, ఎ.రవి కుమార్, బోయ వెంకటేష్,టీవీ9 వెంకటేష్, బోయ నరసింహ, మీస్కిన్ నాగరాజ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తాం
– ఆర్ఓబి సర్వీస్ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**దేవరకద్ర ఆగస్టు 25 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తామని అన్ని కొత్త హంగులతో తీర్చిదిద్దుతామని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారము దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో కోటి పది లక్షల నిధులతో ఆర్ఓబి సర్వీస్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సర్వీస్ రోడ్డు పనులు వేగవంతంగా జరగాలని ఇందులో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేయరాదని ఎమ్మెల్యే సూచించారు. దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తాను నిరంతరంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే సర్వీస్ రోడ్లు ప్రారంభం కాలేదని అందుకు తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సర్వీస్ రోడ్ నిర్మాణం పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని ఈ పనులు కూడా త్వరగా పూర్తి అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. తదుపరి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు కథలయ్యా దేవస్థానం చైర్మన్ నరసింహ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫరూక్ అలీ, కొండ గోవర్ధన్ రెడ్డి కొండ అంజన్ కుమార్ రెడ్డి, రాంపండు శ్రీనివాస్ రెడ్డి రఘువర్మ రాము రామాంజనేయులు కొన రాజశేఖర్ అర్జున్ చారి శ్రీనివాసులు జమీల్ అంబేద్కర్ చంద్రమౌళి నరసింహులు మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు సీతా నాయక్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలి
– జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 45 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు
– ర్యాగింగ్ మన సంస్కృతి కాదు, ఇలాంటి విష సంస్కృతికి ఎవరూ పాల్పడవద్దు
– తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దు



**గద్వాల ఆగస్టు24(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ర్యాగింగ్ చేయడం నేరం,ఎవరైన ర్యాగింగ్ లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్ట%శీ% ప్రకారం కఠినమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు హెచ్చరించారు. విద్యాసంస్థల్లో ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు.నూతన విద్య సంవత్సరం ప్రారంభం అయిన తరుణంలో జిల్లాలో ర్యాగింగ్ నియంత్రణపై జిల్లా ఎస్పీ ఓ ప్రకటన చేస్తూ విద్య సంస్థల యాజమాన్యంకు పలు సూచనలు చేశారు.విద్యా సంస్థలలో ర్యాగింగ్‌కు పాల్పడటం అనేది ప్రోహిబిషన్ అఫ్ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం తీవ్రమైన నేర%శీ% గా పరిగణించబడుతుందని,ముఖ్యంగా సీనియర్ల ముసుగులో జూనియర్ విద్యార్థుల పట్ల అసాంఘిక కృత్యాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ,విద్యాసంస్థల నుండి తొలగించడంతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ర్యాగింగ్ పాల్పడిన విద్యార్థుల విద్య,ఉద్యోగ,భవిష్యత్తు అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు.అలాగే విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణకై యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి వుంటుందని.ఇందులో భాగంగా ప్రతి ఉన్నత విద్యా సంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు,స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని,నూతనంగా వచ్చిన విద్యార్థుల పై ప్రత్యేక పరివేక్షణ వుండాలని అన్నారు.ముఖ్యంగా ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలతో పాటు సెమినార్లు,వర్క్‌షాపులు నిరంతరం నిర్వహించాలని అందుకు పోలీస్ యంత్రంగం కూడా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు.విద్యార్థులు ఫిర్యాదు చేసేందుకుగాను 24గంటల హెల్ప్‌లైన్ నంబర్లను విద్యాసంస్థల యాజమాన్యం అందుబాటులో వుంచాలని,విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు,దౌర్జన్యాలు,అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని,ఎవరైన పాల్పడితే గుర్తైతే తక్షణమే ప్రిన్సిపాల్ లేదా యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని.ర్యాగింగ్‌కు పాల్పడం ద్వారా విద్యా భవిష్యత్తు నాశనం అవుతుందని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తుంచుకోవాలని సూచించారు.ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తుపై మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది,కావున విద్యా సంస్థల యాజమాన్యం,అధ్యాపకులు,విద్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని తెలియజేసారు.ఒక విద్యార్థిని ఇంకో విద్యార్థి ఎవరైనా అవహేళన చేసిన,అవమానంగా మాట్లాడిన,ర్యాగింగ్ చేసిన వెంటనే డయల్ 100,జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670306 సమాచారం అందించాలని అన్నారు.ఈ విధంగా సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# రైతులకు వెంటనే యూరియా మంజూరు చేయండి
– ధర్నా చేసిన బీఆర్ఎస్ నాయకులు





**దేవరకద్ర ఆగస్టు 25 ప్రజాజ్యోతి** రైతులకు ప్రభుత్వం వెంటనే యూరియా మంజూరు చేయాలని కోరుతూ సోమవారము నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల కేంద్రంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యూరియా రైతులకు పంపించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయినదని నాయకులు ఆరోపించారు. అధికారులు కూడా రైతుల పక్షాన ఉండి సక్రమంగా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ నాయకులకు గురి కాకూడదని యూరియా సక్రమంగా రైతులకు పంపిణీ చేయాలని నాయకులు కోరారు. తదుపరి ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాలచంద్ర గౌడ్ మాజీ ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి శ్రీకాంత్ ఖలీల్ బసవరాజ్ బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చవితికి సిద్ధమవుతున్న గణపతులు




**దేవరకద్ర ఆగస్టు 25 ప్రజా జ్యోతి** ఈనెల 27 నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా చవితి కోసము గణపతి ఉన్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు గత ఆరు నెలల నుంచి వినాయకుని తయారు చేయడం జరిగింది. వాటికి రంగురంగులతో అలంకరణ చేశారు. వినాయక విగ్రహాలకు ధరలు కూడా అధికంగా ఉన్నట్లు కొనుగోలుదారులు అంటున్నారు. వినాయక చవితి కోసము దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో వివిధ వాడలో యువకులు మంట పాలను తయారు చేసుకుంటున్నారు. వినాయక చవితి ఉత్సవాలను సామరస్యంగా జరుపుకోవాలని ఎస్సై నాగన్న ఉత్సాహ కమిటీ సభ్యులను కోరారు. ఎవరు కూడా డిజేలు పెట్టరాదని ఒకవేళ డీజేలు ఏర్పాటు చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# సమాజాన్ని మేల్కొల్పిన గొప్ప సంఘసంస్కర్త సురవరం ప్రతాపరెడ్డి
– మార్కెట్ యార్డ్ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న అణిచివేతలను ఎదిరించిన సాహసి రాజకీయ సాంఘిక సాంస్కృతిక పరంగా స్వేచ్ఛారహిత, చైతన్య రహితంగా ఉన్న సమాజాన్ని మేల్కొల్పిన గొప్ప సంఘసంస్కర్త సురవరం ప్రతాప రెడ్డి అని వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. సురవరం ప్రతాపరెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న సురవరం ప్రతాపరెడ్డి విగ్రహానికి మార్కెట్ కమిటీ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్ పూలమాలతో ఘనంగా సత్కరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘసంస్కర్తగా, కవిగా, చిత్రకారుడుగా, రచయితగా, వ్యాసకర్తగా, పత్రికా సంపాదకుడిగా, పరిశోధకుడిగా, ఇలా తాను చేపట్టిన ప్రతి రంగంలోనూ తెలంగాణ ప్రజల బాధలను కళ్ళకు కట్టినట్లు వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ నిజాం పాలకుల దాష్టికాలపై ముప్పుట దాడి చేసిన గొప్ప ప్రజ్ఞశీలి సురవరం ప్రతాపరెడ్డి అని అన్నారు. తెలంగాణలో కవులే లేరనే నిందావ్యాఖ్యలను సవాలుగా తీసుకొని 354 కవులతో కూడిన "గోల్కొండ కవుల సంచిక" గ్రంథాన్ని కవుల జీవిత విశేషాలతో సహా ప్రచురించి గ్రంథరూపంలోనే సమాధానమిచ్చిన వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి అని గుర్తు చేశారు. ఇలాంటి మహోన్నతమైన వ్యక్తికి నేటి తెలంగాణ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ హయాంలో గొప్ప గౌరవం దక్కిందనీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి నామకరణం చేయడం ఎంతో గొప్ప విషయమని అని వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు గంధం రాజశేఖర్, బంజారా గిరిజన విద్యార్థి సమైక రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంబటి రమేష్, క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ నందిపేట తిరుపతయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, అరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 26 ప్రజాజ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట మండలం బోల్గట్ పల్లికి గ్రామంలో విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. సోమవారం తెల్లవారు జామున ఇంటికి చేరుకోక పోవడంతో కుటుంబ సభ్యులు వ్యవసాయ పొలానికి వెళ్లి చూడగా మృతి చెంది ఉండడంతో ఒక్కసారిగా కుటుంబ సభ్యులు అవాక్కయ్యారు. మృతుడికి భార్య చక్రి,ఓ కుమారుడు, ఓ కూతురు ఉన్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చెరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని అచ్చంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి
# భూమి పూజ చేసిన నాయకులు



**దేవరకద్ర ఆగస్టు 25 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ సోమవారము స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కుమ్మరి లక్ష్మమ్మ ఇంటి వద్ద ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కై మండల కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. నిర్మాణం పనులు కూడా త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి సయ్యద్ ఫరూక్ అలీ అంజన్ కుమార్ రెడ్డి రాంపండు నరసింహారెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరసింహ బాలరాజు శీను రఘు బోలగం శీను గౌని రాము చెన్నప్ప బంగిరాజు శ్రీను నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయంలో భక్తులకు అన్నదానం



**దేవరకద్ర ఆగస్టు 25 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో సోమవారము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గద్దె గూడెం గ్రామానికి చెందిన చాకలి నారాయణ శాంతమ్మ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదానాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు నాగభూషణం ఆలయ సిబ్బంది వారు పాలక మండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

### చైతన్య రహితంగా ఉన్న సమాజాన్ని మేల్కొల్పిన గొప్ప సంఘసంస్కర్త సురవరం ప్రతాప రెడ్డి
– రేవంత్ రెడ్డి సర్కార్‌లో
సురవరం ప్రతాపరెడ్డి దక్కిన గొప్ప గౌరవం
– సురవరం ప్రతాపరెడ్డి సేవలను
స్మరించుకున్నా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న అణిచివేతలను ఎదిరించిన సాహసి రాజకీయ సాంఘిక సాంస్కృతిక పరంగా స్వేచ్ఛారహిత, చైతన్య రహితంగా ఉన్న సమాజాన్ని మేల్కొల్పిన గొప్ప సంఘసంస్కర్త సురవరం ప్రతాప రెడ్డి అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సురవరం ప్రతాపరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన వారి సేవలను కొనియాడారు. 1896 మే 28న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా గద్వాల సంస్థానంలోని ఇటిక్యాల పాడులో నారాయణరెడ్డి రంగమ్మ దంపతులకు సురవరం జన్మించారని ఆయన తెలిపారు. ఇలాంటి మహోన్నతమైన వ్యక్తికి నేటి తెలంగాణ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ హయాంలో గొప్ప గౌరవం దక్కిందనీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి నామకరణం చేయడం ఎంతో గొప్ప విషయమని ఎమ్మెల్యే తెలిపారు. సంఘసంస్కర్తగా, కవిగా, చిత్రకారుడుగా, రచయితగా, వ్యాసకర్తగా, పత్రికా సంపాదకుడిగా, పరిశోధకుడిగా, ఇలా తాను చేపట్టిన ప్రతి రంగంలోనూ తెలంగాణ ప్రజల బాధలను కళ్ళకు కట్టినట్లు వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ నిజాం పాలకుల దాష్టికాలపై ముప్పుట దాడి చేసిన గొప్ప ప్రజ్ఞశీలి సురవరం ప్రతాపరెడ్డి అని ఎమ్మెల్యే అన్నారు. రాజకీయ ఉద్యమం, సంఘసంస్కరణోద్యమం, భాషా సహాహిత్యోద్యమం అనే మూడు మార్గాలను ఎంచుకొని వాటికోసం ఎన్ని అవరోధాలు ఎన్ని నిర్బంధాలు ఎదురైనా మడమ తిప్పకుండా ముందుకెళ్లిన గొప్ప ధీరశాలి సురవరం అని ఎమ్మెల్యే గుర్తుకు చేశారు. స్థానిక ప్రజల కడగండ్ల గురించి అతను పడిన నిరంతర తపనకు ప్రతి అక్షరం ప్రత్యక్ష సాక్ష్యమని అన్నారు. తెలంగాణలో కవులే లేరనే నిందావ్యాఖ్యలను సవాలుగా తీసుకొని 354 కవులతో కూడిన "గోల్కొండ కవుల సంచిక" గ్రంథాన్ని కవుల జీవిత విశేషాలతో సహా ప్రచురించి గ్రంథరూపంలోనే సమాధానమిచ్చిన వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి అని కొనియాడారు.

## డాక్టర్ ఇంద్రసేనారెడ్డికి జాతీయ ఉత్తమ గ్రంథాలయాధికారి అవార్డు



**హసన్‌పర్తి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** కిట్స్ వరంగల్ గ్రంథాలయాధికారి డాక్టర్ కోమల్ల ఇంద్రసేనా రెడ్డికి జాతీయ ఉత్తమ గ్రంథాలయాధికారి అవార్డు లభించింది. చెన్నైలో జరిగిన ఎస్.ఆర్.రంగనాథన్ 133 వ జయంతి సందర్భంగా మద్రాస్ లైబ్రరీ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ నిత్యానందం ఈ అవార్డును ఆయనకు ప్రదానం చేశారు. ఇంద్రసేనారెడ్డి రెండు దశాబ్దాలుగా ఆధునిక గ్రంథాలయాల అభివృద్ధి, డిజిటల్ లైబ్రరీల స్థాపనలో విశేష కృషి చేశారు. దేశవ్యాప్తంగా లైబ్రరీ ప్రొఫెషనల్ నెట్‌వర్క్‌లలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కిట్స్ చైర్మన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతారావు, కోశాధికారి నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి వి.సతీష్‌కుమార్ తదితరులు అభినందించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ "గ్రంథాలయాన్ని పుస్తకాల గది కాకుండా జీవంతమైన విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దడమే నా సంకల్పం" అన్నారు.

## సిపిఐ పార్టీకి సురావరం సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటు

**– సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**



**మరిపెడ, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) :** సిపిఐ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యుడు సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటు అని సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు.సుధాకర్ రెడ్డి మృతికి సిపిఐ మరిపెడ మండలం సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్ అధ్యక్షత సిపిఐ మరిపెడ మండల సమితి తరపున సుధాకర్ రెడ్డి మృతికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండి ఏఐఎస్ఎఫ్ ఏవైఎస్ఎఫ్ నుండి అంచలంచెలుగా జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగి పేదల పక్షాన నిరంతరం ప్రజా ఉద్యమాలపై గల మెచ్చిన నేత మృతి ఈ లోకానికి వామపక్ష కమ్యూనిస్టు పార్టీలకు సిపిఐ పార్టీకి తీరనిలోటని సురావరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ఆయన యొక్క లక్ష్యాలను సిపిఐ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏటియు ఏఐటీయూసీ నాయకులు నారాయణ అంజి,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్,కాంగ్రెస్ నాయకులు బోర గంగయ్య,సురావరం సుధాకర్ రెడ్డి మృతికి సంతాపం ప్రకటించారు.

## పురుగుల మందు తాగి వృద్ధుడు మృతి

**– ఎస్సై ముత్యం రాజేందర్**



**రాయపర్తి ఆగస్టు 25 ప్రజాజ్యోతి :** భార్య మందలించిందని మనస్థాపన చెందిన వృద్ధుడు (78) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని టికే తండలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని టికే తండాకు చెందిన వృద్ధుడు బానోత్ కాన్య తండ్రి సక్రు వయస్సు (78) గత కొంత కాలంగా వివిధ ఆనారోగ్య కారణాలతో బాధపడుతున్నాడు అనారోగ్య బాధలు తట్టుకోలేక మత్తుకు బానిసై మద్యం సేవిస్తు ఉండేవాడని. గత సంవత్సరం హార్ట్ ఎటాక్ రాగా ఎంజీఎం ఆస్పత్రిలో చేర్పించామని చికిత్స పొందిన తర్వాత వైద్యుల సూచన మేరకు మత్తుమందు సేవించొద్దని చెప్పినా కూడా వినకుండా ప్రతిరోజు మద్యం సేవిస్తూ ఉండేవాడని ఈ క్రమంలో ఆదివారం రాత్రి అతిగా మద్యం సేవించి భోజనం చేసి పడుకున్నాడని, తెల్లవారుజామున మల, మూత్ర విసర్జనలు తాను పడుకున్న మంచంలోనే చేసుకున్నాడని దీంతో భార్య లక్ష్మి బాగా మందలిచ్చిందని, దీంతో మనస్థాపన చెందిన వృద్ధుడు సోమవారం ఉదయమే లేచి పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు సేవించి పడి పోయాడని దీన్ని గమనించిన పక్క పొలం నకు చెందిన భానోతు నితిన్ తండ్రి సొమ్ల భానోత్ కాన్య కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించగా తన కుమారుడు అయినా బానోతు రమేష్ వెళ్లి చూసి వరదన్నపేట ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని రమేష్ తెలిపారు. మృతుని కుమారుడు భానోత్ రమేష్ తండ్రి కాన్య ఫిర్యాదు మేరకు పంచనామా నిర్వహించి,కేసు నమోదు చేసికొని పోస్టుమార్టం నిమిత్తం శవం ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## "కార్మికులు ఉచిత బస్సు సర్వీస్"..ను సద్వినియోగం చేసుకోవాలి..!

**– కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నుండి వరంగల్ బస్టాండ్ వరకు నూతన బస్ సర్వీస్ ను ప్రారంబించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**– కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో మరిన్ని మార్గాల్లో కొత్త బస్సులను అందించే దిశగా కృషి చేస్తుంది**




**సంగెం, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** టెక్స్టైల్ పార్క్లో పనిచేస్తున్న కార్మికులు,సిబ్బందితో పాటు సమీప గ్రామ ప్రజలకు బస్ సర్వీస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.సోమవారం రోజున కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నుండి వరంగల్ బస్టాండ్,వరంగల్ బస్టాండ్ నుండి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ వరకు ఆర్టీసీ బస్సు సేవలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఊకల్ హవేలీ,కోనేమాకుల,ధర్మారం,జాన్ పీర్,వరంగల్ బస్టాండ్ మీదుగా వెళ్తుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్నదని,ఉచిత బస్సు సర్వీస్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడితేనే పరిశ్రమల అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు.ఇండస్ట్రీ విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.ప్రజా అవసరాల మేరకు రవాణా శాఖతో చర్చించి బస్ సర్వీస్ ఏర్పాటు చేస్తామని,భవిష్యత్తులో మరిన్ని మార్గాల్లో కొత్త బస్సులను అందించే దిశగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంగెం గీసుగొండ మండలాల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం

**– మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్నది ప్రజాహిత యాత్ర కాదు పిచ్చియాత్ర**
**– కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ ను ఖతం చేసే యాత్ర. – ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి.**
**– ప్రొద్దున లేస్తే ప్రజలకు ఏం చేయాలని తప్పించే కరీంనగర్ ముద్దుబిడ్డ బండి సంజయ్.**
**– హిందూ ధర్మం కోసం సనాతన ధర్మ కోసం నిరంతరం పోరాడే పార్టీ బిజెపి పార్టీ. – బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్.**

**ఎల్కతుర్తి ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) :** ప్రజాహిత పాదయాత్రలో భాగంగా కరీంనగర్లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బండి సంజయ్ పైన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మను మండల సర్కిల్లో దహనం చేయడం జరిగింది అనంతరం శ్రీకాంత్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ, మహేష్ గౌడ్ చేస్తున్నది ప్రజాహిత యాత్ర కాదు ఇది ఒక పిచ్చి యాత్ర ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలను అవమానించే యాత్ర అని మహేష్ కుమార్ గౌడ్ పై నిప్పులు చెరిగారు కచ్చితంగా మహేష్ కుమార్ గౌడ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి. పొద్దున లేస్తే ప్రజలకు ఏం చేయాలో అని తపించే కరీంనగర్ ముద్దుబిడ్డ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ జిల్లా అభివృద్ధికి సుమారు ఎనిమిది వందల కోట్లు తీసుకువచ్చిన ఘనత బండి సంజయ్ ది ఆరు గ్యారెంటీలు అంటిరి మీ ప్రభుత్వం కనీసం రాజీవ్ యువ వికాస పథకం పేద చదువుకున్న విద్యార్థులకు జాడ పత్తా లేకుండా పోయింది ఫ్రీ బస్సు అని చెబుతూనే పండగలకు అడ్డగోలుగా ఇష్టం వచ్చినట్లుగా చార్జీలు పెంచుతున్నారు మీరు ఇచ్చిన హామీలు పేద ప్రజలకు అందుతున్నాయ అని కాకుండా ఇలా ఒక వ్యక్తి మీద బండి సంజయ్ పై ఇలా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు మేము భారతీయ జనతా పార్టీ కార్యకర్తలమని మల్లొకసారి గుర్తు చేస్తున్నాను ఈ విధంగా తల పొగురుతూ మాట్లాడినటువంటి టిఆర్ఎస్ పార్టీ గెస్ట్ హౌస్ కే పరిమితం అయింది నువ్వు కూడా ఇలాంటి పోకడలకు పోతే నువ్వు నీ పార్టీకి ఇలాంటి గతి పట్టే దుస్థితి నీ వల్లే అవుతుంది అని హెచ్చరిస్తున్నాను చివరగా మేము రోజు స్నానం చేస్తాము గుడికి పోతాము బొట్టు పెట్టుకుంటాం నా బొట్టు చెమటకు పోయింది అని ఎద్దేవా చేస్తున్నావు నీలాంటివారు గుడికి పోయేది బొట్టు పెట్టుకునేది మీరు రాజకీయాలలో ఎదగాలి అని మీ స్వార్థంగా తరచూ చేసే పని కానీ



మా బండి సం జయ్ మాత్రం మా కరీంనగర్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అలాగే తను పోయే ప్రతి దేవాలయాల సనాతన ధర్మాన్ని కాపాడే గొప్ప వ్యక్తి బండి సంజయ్ అని తెలియచేశారు.

# రాయపర్తిలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

**కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్.పార్టీలోకి భారీగా చేరిన మాల కాలనీ వాసులు**





**రాయ పర్తి, ఆగస్టు 25, ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం రాయపర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు.గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన మండల పార్టీ నాయకులు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మాల కాలనికి చెందిన 30 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిన ఉబ్బని రాములు, ఉబ్బని వెంకటేశం, ఉబ్బని శ్యాం, కౌటమ్ ఎల్లమ్మ, కౌటమ్ స్వరూప, ఉబ్బని ఉపేంద్ర, ఉబ్బని ఎల్లమ్మ, ఉబ్బని సమ్మక్క, బల్లెం సమ్మక్క ఉబ్బని ఎల్లమ్మ, ఉబ్బని ఐలమ్మ, కారం ఏలేంద్ర, మేకల పద్మ, ఉబ్బని లక్ష్మి, ఉబ్బని లక్ష్మి, దొంతమల వినోద, ఉబ్బని సాగరిక, ఉబ్బని యాకమ్మ, ఉబ్బని ఉప్పలమ్మ బీఆర్ఎస్ పార్టీలో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,రాయపర్తి గ్రామ పార్టీ ఇంచార్జి గాదె రవీందర్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్ ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు గజావెల్లి ప్రసాద్, ఐత కుమార్, పెద్దగోళ్ళ రాజు, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, కుంట రాంబాబు, బల్లెం యాదగిరి, ఐత రవి, పెద్దగోని జీవన్, పిరని వెంకన్న, మైస వెంకటేశం, ఉబ్బని కిషోర్, చందు లక్ష్మణ్, ఉబ్బని మధు, పిరని రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాప్‌లపై డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనిఖీ

**– డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్**





**భీమదేవరపల్లి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** మెడికల్ షాపులను తనిఖీ చేసిన డ్రగ్ ఇన్స్పెక్టర్. సోమవారం మండలంలోని ముల్కనూర్‌లో పలు మెడికల్ షాప్‌లను డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ తనిఖీ చేశారు. మెడికల్ షాప్స్ డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ యాక్ట్ 1940 ప్రకారం సదురు మెడికల్ షాపులు నిబంధనలు పాటిస్తున్నాయా లేదా అని తనిఖీలు చేశారు. దాదాపు 6 మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో ఎంటిపి కిట్లు (అబార్ట్ ఫేషియెంట్ టాబ్లెట్లు) అనధికార విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించారు. ముఖ్యంగా వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మకం, హెచ్, హెచ్ 1 షెడ్యూల్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించకపోవడం, ఈ ఉల్లంఘనలపై సంబంధిత మెడికల్ షాప్‌లపై కేసులు నమోదు చేశారు. ఎంటిపీ కిట్ల విక్రయంలో డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ చట్టం 1940, 1945 ను ఉల్లంఘించే ఫార్మసీలపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# రేషన్ డీలర్ల కమిషన్ డబ్బులను విడుదల చేయాలి

**– తహసిల్దార్‌కి వినతి పత్రాన్ని అందజేసిన చేసిన రేషన్ డీలర్లు**
**– సెప్టెంబర్ 5వ తేదీన బందుకు పిలుపు**
**– రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు ఎనగందుల ఉపేందర్**



**రాయపర్తి, ఆగస్టు 25, ప్రజాజ్యోతి :** తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం పిలుపు మేరకు రాయపర్తి రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం సభ్యులు ఐదు నెలల కమిషన్ డబ్బులు విడుదల చేయాలనీ కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల రేషన్ డీలర్ సంఘం అధ్యక్షుడు ఎనగందుల ఉపేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రేషన్ డీలర్లకు 140 రూపాయల నుండి 300 రూపాయల కమిషన్ ఇస్తానన్న ప్రభుత్వం ఏర్పడ్డాక రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటివరకు కమిషన్ పెంపు చేయలేదు.

దీంతో పాటు రేషన్ డీలర్లకు గౌరవ వేతనంగా 5000 రూపాయలను చెల్లిస్తామని మేనిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు హామీని నెరవేర్చలేదని తెలియజేశారు. గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లు కమిషన్ రాక నానా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కమిషన్ డబ్బులను విడుదల చేసి డీలర్లను ఆదుకోవాలని కోరుతున్నారు. రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు కమిషన్ డబ్బులను విడుదల చేయాలని లేనియెడల వచ్చేనెల సెప్టెంబర్ 5వ తారీఖున ఒకరోజు తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం పిలుపుమేరకు బంద్ పాటించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శి తాటికాయల భాస్కర్ ఉపాధ్యక్షులు నాగపూరి యశోద సోమయ్య,సహాయ కార్యదర్శి గాజుల శ్రీనివాస్, కోశాధికారి గుగులోత్ లింగ్యానాయక్, గద్దం యాకాంతం, మత్తగజం పంచాక్షరి,వంగాల నరసయ్య కుక్కడం ప్రభాకర్, అనిల్ కుమార్, లక్ష్మి, డెక్క రాజశేఖర్, కిరణ్, మునావత్ రవి, బి.వెంకన్న, వశపాక యాకయ్య, అంజయ్య, వినయ్, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజించండి పర్యావరణాన్ని కాపాడండి

**– ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి**






**హసన్‌పర్తి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, "పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి గణపతులను మాత్రమే పూజించి చెరువులో నిమజ్జనం చేయాలి. ప్లాస్టర్ విగ్రహాలు నీటిని కలుషితం చేసి జీవజాలానికి హానికరం" అన్నారు. గౌరవ అతిథులుగా పాల్గొన్న కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, సిఐ చేరాల మాట్లాడుతూ, సుజాత పాఠశాల 23 ఏళ్లుగా ప్రతి సంవత్సరం 1500కు పైగా మట్టి గణపతులను విద్యార్థుల చేత తయారు చేసి ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ శాంతారాం కర్ణ మాట్లాడుతూ, పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 30 వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేశామని, జాతీయ స్థాయిలో ఆరు పర్యావరణ అవార్డులు అందుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా అయ్యప్పస్వామి పడిపూజ

**ఉత్తర నక్షత్రం సందర్భంగా అభిషేకాలు..**





**నర్సంపేట, ఆగస్టు 25 ప్రజాజ్యోతి :** నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి మహాదివ్య పడిపూజ సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్పస్వామి ఉత్తర నక్షత్ర జాతకంతో జన్మించిన నేపథ్యంలో ప్రతీ నెల వచ్చే ఉత్తర నక్షత్ర గడియలు వస్తున్న తరుణంలో నర్సంపేట శ్రీ ధర్మ శాస్త దేవాలయ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏడవ ఉత్తర నక్షత్ర ప్రత్యేక పడిపూజ నిర్వహిస్తున్నారు. దేవాలయ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షుడు సైపా సురేష్,ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవాలయంలో అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు.ఉదయం గర్భగుడిలో సుప్రభాతంతో మొదలై హోమం కార్యక్రమం, ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అయ్యప్పస్వామి ఉత్తర నక్షత్ర పడిపూజ,అభిషేకం, అన్నదాన దాతలుగా బండారి విజయలక్ష్మి దామోదర్, కుమారుడు శ్రవణ్,అలాగే జనగాం సుజాత మహేందర్ రావు, కూచన వనజ వేణుగోపాల్,దేశు రాధిక సంపత్ కుటుంబాల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా బృందం వేధ మంత్రోచ్చారణతో మహాదివ్య పడిపూజ చేపట్టారు. ముందుగా 18 కలశాల పూజలు,మెట్ల పూజలు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి నెయ్యి, తేనే, చక్కర, పంచాంతృతం, గంధం, విభూదితో అష్టాభిషేకాలు, కలశాభిషేకాలు చేపట్టారు. అనంతరం పుష్పాభిషేకం చేశారు.ఈ నేపథ్యంలో పదునెట్టాంబడిపై కర్పూర జ్యోతులతో వెలిగించడంతో భక్తులు మురిసిపోయారు. కళ్యాణరాముడు సురేష్,దొడ్డ వేణు, రంగనాథ్ బృందం ఆలపించిన భజన పాటలతో, భక్తుల శరణఘోషతో దేవాలయ ప్రాంగణం ఎంతగానో మారుమ్రోగింది.అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని దాతలు ట్రస్ట్ సభ్యులలో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్టు కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా,దోమకుంట్ల నందయ్య గురుస్వామి, శ్రీరాం ఈశ్వరయ్య ఇరుకుల్ల వీరలింగం,భూపతి లక్ష్మీనారాయణ,బండారుపల్లి చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్, గంధం నరేందర్,వజినపెల్లి శ్రీనివాస్,దొడ్డ వేణు,అనంతుల రాంనారాయణ, మల్యాల రాజు,మల్యాల ప్రవీణ్,శ్రీరాం కిరణ్,బాదం అనిల్ ,తుమ్మలపెల్లి సురేందర్,బాదం రంజిత్,మాలే రాజేష్,మాలె సరేష్,దొడ్డ మనోహర్, సైపా రవి, రాంచందర్, కర్ణాకర్,శ్రీనివాస్,బండారి శ్రావణ్, వంగేటి గోవర్ధన్,మద్దేనపెల్లి సత్యనారాయణ, పబ్బా శ్రీనివాస్,ఆకుల ప్రభాకర్,బిట్స్ స్కూల్ ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్,కాకతీయ గ్రాడ్యుయేట్ కళాశాల ప్రిన్సిపల్ మాధవరెడ్డి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వంగాల ప్రేమ్ సాగర్ రెడ్డి, గురుస్వాములు సంజీవ రావు,బొట్ల నాగరాజు, యాదగిరి,అనిల్,గంగిశెట్టి శ్రీనివాస్,ఆలయ గుమస్తా దేశి రాము అర్చకులు ఫ్రాన్స్, శివాంకిత్,ఆనంద్,తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడిగా ఎర్రోళ్ల సతీష్ కుమార్



**ఎల్కతుర్తి ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల సమాచార హక్కు చట్టం నూతన అధ్యక్షునిగా ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామానికి చెందిన ఎర్రోల్ల సతీష్ కుమార్ నీ నియమిస్తూ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ ప్రజల కులాలు ప్రవేశించేందుకు సమాచార హక్కు చట్టం ఆర్టిఐ ద్వారా ప్రభుత్వా నిబంధనాల ప్రకారం పౌరులకు లభించాల్సిన ప్రయోజనాలను పొందడంలో సహాయపడేందుకు కృషి చేస్తుంది. ముఖ్యంగా శివ శక్తి అసూ శక్తి రంగాలలో పనిచేస్తున్న ప్రజల గృహ కుటుంబ సమస్యలు పరిష్కరించేందుకు వారి సంక్షేమానికి నిబద్ధతగా పనిచేస్తుంది ఈ సందర్భంగా తన నియామకం పట్ల ఎర్రోల్ల సతీష్ మాట్లాడుతూ. సమాచార హక్కు చట్టం కమిటీ విధానాలను పటిష్టం చేయడంలో ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు అందించడంలో తన పూర్తి సేవను చేస్తానని తెలిపారు. అదేవిధంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్‌కి, రాష్ట్ర అధ్యక్షులు సురా స్రవంతికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ హుజురాబాద్ మండల అధ్యక్షులు పల్లె సతీష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పాము కాటుకు గురై చికిత్స పొందుతూ రైతు మృతి



**కొత్తగూడ, ఆగస్టు 25 ప్రజాజ్యోతి :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలొ పాముకాటుకు గురై మృతి చెందిన సంఘటన పోలారం తండాలో జరిగింది. పోలవరం తాండకు చెందిన బానోతు చక్రు (44) ఉదయమే పత్తి చేనుకు నీళ్లు పెట్టడానికి వెళ్ళాడు ఈ క్రమంలో నీళ్లు పరించడానికి పైపులు సరిచేసే క్రమంలో నాగపాము కాటువేసింది. ఈ క్రమంలో స్థానికుల సాహయంతో కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు వెళ్లి ప్రాథమిక చికిత్స చేయించుకొని మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులతో కలిసి నర్సంపేట ఏరియా ఆసుపత్రికి వెళ్లారు. ఈ క్రమంలో నర్సంపేట ఏరియా హాస్పిటల్ లొ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని తండావాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## అంగడి స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలు తొలగించాలని వినతి

నార్కట్ పల్లి, ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి ): పట్టణ కేంద్రంలో కూరగాయల అంగడి స్థలం లో ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ యాదవ్ ఎంపీడీవో ఉమేష్ కు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. పట్టణంలోని




కూరగాయలు అంగడి స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని పలుమార్లు అధికారము కలిసి కోరగా ఇటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా హనుమాన్ దేవాలయం ఎదురుగా ఉన్న చికెన్ సెంటర్లు మోసివేయాలని కోరిన స్పందన లేదని, చికెన్ సెంటర్ నుంచి వచ్చే దుర్వాసన వలన భక్తులు ఇబ్బందులు పడుతున్న, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు నోముల నాగరాజు, పాల్వాయి భాస్కరరావు, బొక్కంటి గణేష్, యువ మోర్చా మండల ఉపాధ్యక్షుడు ఏర్పుల పరమేష్, నాయకులు వడ్డే గోని రామలింగం, మేడ బోయిన శేఖర్, లింగాల నవీన్ పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం


నాంపల్లి, ఆగస్టు,25(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరిపడా యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి



సరిపడా యూరియా సరఫరా చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు ఉన్న రాష్ట్ర రైతాంగానికి ఒరిగిందేమీ లేదని ఎద్దేవ చేశారు.ఇప్పటికైనా రాజకీయాలు చేయకుండా యూరియా తెప్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా యూరియా పైన పోరాడకుండా కల్లప్పగించి చూస్తూ రైతులను ఇబ్బందులకు పెట్టడం ఏంటని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమ్ము లక్ష్మయ్య, సిరగోని వీరయ్య, బొడ్డుపల్లి తిరుపతమ్మ, పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి,వీరయ్య, చింటూ, యాదయ్య, రాములు, వెంకటయ్య, సైదులు, వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి

నార్కట్ పల్లి, ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి ): యువత అన్ని రంగాలలో ముందుండి వినియోగ దారులకు కావలసిన నాణ్యమైన వస్తువులను అందజేస్తూ మంచి పేరు తెచ్చుకొని ముందుకు నడవాలని కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వస్తిక్ మోటార్స్ మెకానిక్ షాప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు గౌడ్, మాజీ ఎంపిటిసి



సిల్వర్ గిరి, పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ గౌడ్, జాల సైదులు మంజుల, జనగా ఐలయ్య, గొలుసుల చందు పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ ను దూషించిన ఆంధ్రా ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలంటూ డిఎస్పికి ఫిర్యాదు

మిర్యాలగూడ, ఆగస్టు 25,(ప్రజాజ్యోతి): తమ అభిమాన హీరో ఎన్టీఆర్ ని, అతని తల్లిని వ్యక్తిగతంగా దుర్భాషలాడిన ఆంధ్రప్రదేశ్ లోని అనంతపూర్ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం మిర్యాలగూడ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇండ్ల గణేష్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డి.ఎస్.పి



కె. రాజశేఖర్ రాజు కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఇటీవల ఎన్టీఆర్ నటించిన వార్ 2 చిత్రం విడుదలైన సందర్భంలో అక్కడి థియేటర్లలో సినిమా ప్రదర్శించవద్దని అనటమే కాకుండా ఎన్టీఆర్ అభిమానులకు ఫోన్ చేసి ఇష్టం వచ్చిన రీతిలో తీవ్ర పదజాలంతో ఎన్టీఆర్ ను, అతని తల్లి శాలిని ని వ్యక్తిగతంగా దూషించాడని ఆరోపించారు. కాబట్టి అతనిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలంటూ ఫిర్యాదులు పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంటు రాజు, శివశంకర్, సాయి, ధర్మ తేజ, శివ,రామారావు, సైదులు, సోమయ్య, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కృషి చేయాలి

**ధనవంతుల మాదిరిగానే పేదవారికి అధునాతన వైద్య సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో నల్గొండ జిల్లాలో వైద్య రంగాన్ని పటిష్టం**

**జిల్లాలో పేద ప్రజలకు మంచి వైద్యం అందించేందుకు కృషి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో సుమారు కోటి రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన లాప్రోస్కోపిక్ యూనిట్ ను పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ప్రారంభం**

నల్గొండ ఆగస్టు 25(ప్రజాజ్యోతి ప్రతినిధి): ధనవంతుల మాదిరిగానే పేదవారికి అధునాతన వైద్య సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో నల్గొండ జిల్లాలో వైద్య రంగాన్ని పటిష్టం చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో సుమారు కోటి రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన లాప్రోస్కోపిక్ యూనిట్ ను పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ప్రారంభించగా, రాష్ట్ర మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలలో



మెడికల్ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే గర్వించదగ్గ పద్మ విభూషణ్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అదనాతన వైద్య సదుపాయాలు కలిగిన లాప్రోస్కోపిక్ యూనిట్ ప్రారంభించడం సంతోషమని అన్నారు. జిల్లాలో పేద ప్రజలకు మంచి వైద్యం అందించేందుకు గాను గతం నుండి తాను కృషి చేస్తున్నానని, సంవత్సరంలోపే ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మించామని, 40 కోట్లతో నర్సింగ్ కళాశాలను సైతం కట్టిస్తున్నామని, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని అంచలంచెలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో లాప్రోస్కోపిక్ యూనిట్ ఏర్పాటు చేయడం వల్ల చిన్న చిన్న ఆపరేషన్లను ఇక్కడే నిర్వహించే విధంగా, పేదవారికి మేలు చేసేందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కృషి చేయాలని, పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడికల్ విద్య పూర్తి చేసిన విద్యార్థులకు ఏఐజి ఆసుపత్రిలో ఇంటర్న్షిప్ శిక్షణ చేసేందుకు అవకాశం కల్పించాలని ఆయన డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి జిజిహెచ్ కు వెళ్లేందుకు గాను ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. పద్మ విభూషణ్, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యాధునిక, ఉన్నత స్థాయి ప్రమాణాలు కలిగిన లాప్రోస్కోపిక్ యూనిట్ ఏర్పాటు చేయడం పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అభినందించారు. దీని ద్వారా పేద ప్రజలు వివిధ రకాల శస్త్ర చికిత్సల కు హైదరాబాదు కు వెళ్ళాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు. దీనివల్ల ఎన్నో సర్జరీలు పెరిగే అవకాశం ఉందని ,అంతేకాక నల్గొండ చుట్టుపక్కల ప్రాంతాల పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.




తన తండ్రి ఆశయం మేరకు పేద ప్రజలకు సేవలు అందించడమే కాకుండా, వైద్య విద్యార్థులకు శిక్షణ, పరిశోధన వంటి వాటిలో తాను కృషి చేస్తున్నానని, అందులో భాగంగానే ఏఐజి ఆసుపత్రిని స్థాపించడం జరిగిందని తెలిపారు. ఏఐజి అనేది ఆస్పత్రి మాత్రమే కాదని, ఇది పరిశోధనా కేంద్రం అని ,ఇక్కడ ఇంటర్న్షిప్ తో పాటు, వివిధ రకాల పరిశోధనలు చేసే విద్యార్థులు సైతం ఉన్నారని చెప్పారు. మరో గ్యాస్ ఎంట్రాలజిస్టు డాక్టర్ జి వి రావు మాట్లాడుతూ నల్గొండ ప్రభుత్వ వైద్యు కళాశాల చాలా బాగుందని అన్నారు. ప్రముఖ సామాజిక కార్యకర్త, చారిటీ నిర్వాహకులు ఎస్పి రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి, డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్, నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు హాఫీజ్ ఖాన్, ఆర్డీఓ వై అశోక్ రెడ్డి, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రాధాకృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్వోలు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలతో మానసిక ఉల్లాసం.. విద్యార్థులు మంచి క్రీడాకారులుగా రాణించాలి

### వెంపటిలో ఎస్జిఎఫ్ కబడ్డీ క్రీడలను ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి, ఆగస్టు 25(ప్రజాజ్యోతి): మానసికొల్లాసానికి క్రీడలు



దోహదపడతాయని, మంచి క్రీడాకారులుగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు ఆకాంక్షించారు. సోమవారం మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తో కలిసి కబడ్డీ క్రీడలను గుడిపాటి సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత పాఠశాల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు శారీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ వెంపటి గ్రామం కబడ్డీ క్రీడలకు పెట్టింది



పేరుగా ఎంతోమంది క్రీడాకారులుగా తీర్చిదిద్ది తద్వారా ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడే విధంగా తీర్చిదిద్దిన ఈ గ్రామంలో నిర్వహిస్తున్న పోటీలను నా చేతుల మీదుగా ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని క్రీడా పోటీల్లో ప్రతి విద్యార్థిని, విద్యార్థి గెలుపు ఓటమి పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కబడ్డీ క్రీడలు రెండు రోజులు నిర్వహించనున్నట్లు ఎస్ జి ఎఫ్ మండల కన్వీనర్ కొండగడుపుల యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేష్ తన చక్కటి వాగ్దాటి తో యాంకరింగ్



చేస్తూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం మార్చి ఫస్ట్ లో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతి తో పాటు షీల్డ్ ను బహూకరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బోయినీ లింగయ్య, ఎస్ జి ఎఫ్ నియోజకవర్గ బాధ్యులు యాకన్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామ నరసమ్మ, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీను,రావులపల్లి ప్రధానోపాధ్యాయురాలు గీత, గ్రామ కార్యదర్శి వీరేందర్, క్రీడల నిర్వహణకు సహకరించిన దాతలు శ్రీకాంత్ చార్యులు,మాజీ ఎంపిటిసి గాజుల యాదగిరి, గుండగాని అంజయ్య, కోరుకొప్పుల చంద్రయ్య, రచ్చ చంద్రమౌళి,అబ్బ గాని మహేష్, వెంకన్న, వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యతనివ్వాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ఆగస్టు 25(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యతనివ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులను సమర్పిస్తారని, అధికారులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాలను ఫిర్యాదు దారుకు తెలియజేయాలని చెప్పారు. ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం వల్ల ఫిర్యాదుదారులకు మేలు జరుగుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కారం కాని వాటిని పై స్థాయికి పంపించాలని, ఆ విషయాన్ని ఫిర్యాదుదారుకు తెలియజేయాలని చెప్పారు. ప్రజావాణి ఫిర్యాదులతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను కూడా సకాలంలో పరిష్కరించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎక్కడ జాప్యం చేయొద్దని, జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఇదే వరవడిని కొనసాగించాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం 85 ఫిర్యాదులు రాగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 50, ఇతర శాఖలకు సంబంధించి 35 పీర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.



## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా బీపీ మండల్ జయంతి

మిర్యాలగూడ, ఆగస్టు 25,(ప్రజాజ్యోతి): భారత సామాజిక రాజకీయాలను కదిలించి, బీసీ లకు 27 శాతం రిజర్వేషన్లు సిఫార్సు చేసిన బీసీ ల ఆరాధ్యుడు బీసీ రిజర్వేషన్ సునామి బిందెశ్వరి ప్రసాద్



107 వ జయంతి సందర్భంగా బీసీ జేఏసీ మిర్యాలగూడ ఆధ్వర్యంలో అన్ని సామాజిక కులాల వారు, ఉద్యోగ సంఘాలు వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, సామాజికవేత్త డాక్టర్ రాజు, కో కన్వీనర్ దాసరాజు జయరాజు, మురళి యాదవ్, సామాజికవేత్త కస్తూరి ప్రభాకర్ లు మాట్లాడుతూ రాష్ట్ర నలమూలలోని ప్రతి బీసీ కుల సంఘాలు సామాజిక ప్రజలు ఉద్యోగ, ఉపాధ్యాయులుఆయనను స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు.

**కుర్చీల విరాళం:**

పట్టణంలోని బిసి భవన్ (జ్యోతిబాపూలే భవనం)కు సామాజికవేత్త డాక్టర్ రాజు 10 కుర్చీలు బహుకరించారు. ఇదే రీతిలో సామాజికవేత్తలు, ఉద్యోగులు, కుల సంఘాల వారు ఇంకా కుర్చీలు ఫర్నిచర్ బహుకరించే విధంగా ముందుకు రావాలని బీసీ జేఏసీ నాయకులు కోరారు. అదేవిధంగా ప్రభుత్వం బీసీలకు 42 శాతం స్థానిక ఎన్నికలలో అమలు చేస్తామన్న మాట ప్రకారం కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిరంజీవి, డివిజన్ యాదవ సంఘం అధ్యక్షుడు చిమట ఎర్రయ్యయాదవ్ ,పిన్నబోయిన శ్రీనివాస్,సిరిశాల శ్రీ నయ్య,అంజిబాబు, వజ్రగిరి అంజయ్య, ఎం.వి.ఆర్.రెడ్డి, సైదులు, తరి ఎల్లయ్య ,కృష్ణయ్య, కోలా కృష్ణ ,ఎస్పీ నాయుడు, సురేష్, మధు,కె.సురేష్ యాదవ్ ,అంజి యాదవ్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అసలు బాన్సువాడ నియోజకవర్గ రాజకీయానికి ఏమైంది





**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 25.** బాన్సువాడ నియోజకవర్గం లో కాంగ్రెస్ పెద్ద షాక్ తగలనంది కాంగ్రెస్లోని పలువురు సీనియర్లు కార్యకర్తలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి అతి తొందరలో బిఆర్ఎస్ తీర్థాన్ని పుచ్చుకోవడానికి సిద్ధమవుతున్నారు దానికి ఈనెల 28న హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరేందుకు సిద్ధమైంది బాన్సువాడ నియోజకవర్గంలోని కొందరు కాంగ్రెస్ నాయకులతో పాటు ప్రధానంగా కోటగిరి పోతంగల్ వర్ని రుద్రూర్ చందూర్ మోస్రా బాన్సువాడ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో తెలంగాణ భవన్ కు తరలి వెళ్ళనున్నట్లు బిఆర్ఎస్ లో చేరేందుకు సిద్ధమైన కాంగ్రెస్ నాయకులు గుసగుసలాడుతున్నారు బిఆర్ఎస్ లో చేరనున్న వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎలమంచిలి శ్రీనివాసరావు కోటగిరి ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు కోటగిరి మండల కేంద్రానికి చెందిన రవికుమార్ రుద్రూర్ సొసైటీ మాజీ చైర్మన్ ఎంపీ గంగారాం తో పాటు బాన్సువాడ ముఖ్యంగా ఏనుగుల రవీందర్ రెడ్డి వర్గానికి చెందినటువంటి ముఖ్యులు పదేళ్లపాటు బిఆర్ఎస్ లో ఉండి తదనంతరం కాంగ్రెస్ తీర్థాన్ని పుచ్చుకున్నటువంటి బడా నేతలు వెళ్లడానికి సైతం రంగాన్ని సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది ఈనెల 28న ముహూర్తం పెట్టుకున్నట్లు గుసగుసలు వినబడుతున్నాయి దీని వెనకాల పెద్ద పెద్ద నేతలే ఉన్నట్లు సమాచారం అందుతుంది. ప్రస్తుత%శీ% ఉన్న సమయంలో రాజకీయంలో ఎవరు ఏ పక్కన ఉంటారో ఎవరికి ఊహకంద అటువంటి ఎత్తుగడలతో నాయకులు పార్టీ ల్లలో వ్యవహరిస్తున్నారు వీరి తీరు చూస్తుంటే ప్రజలు ముక్కునా వేలేసుకుంటున్నారు.

# రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే విడుదల చేయాలి



**సదాశివనగర్ ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలోని రేషన్ డీలర్లకు కమిషన్ వెంటనే విడుదల చేయాలని మండలంలోని రేషన్ డీలర్లు సదాశివనగర్ తాసిల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు గత ఐదు నెలల నుండి డీలర్లకు కమిషన్ రానందున తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామన్నారు. ప్రభుత్వం ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయలేదు. ఈనెల కమిషన్ ఆ నెల జమ చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కుంటూ అప్పలపాలయ్యామని వాపోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లు ఇచ్చే కమిషన్ను వేరు వేరు కాకుండా పాత పద్ధతిలో కమిషన్ ఒకేసారి విడుదల చేయాలని కోరారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రేషన్ డీలర్లకు కమిషన్ వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు మొయినుద్దీన్, సెక్రటరీ రాజలింగం, వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 25. (ప్రజాజ్యోతి)** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం,పర్యావరణం పై అవగహన కల్పించేందుకు. మట్టి గణేష్ విగ్రహాల గురించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు రూపొందించిన పోస్టర్లను సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అహగహన కార్యక్రమాలు టీజీపీసిబి నిర్వహంచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలలో బాగంగా రాష్ట్ర వ్యాప్తం గా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టి చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్బంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని మట్టి తో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 25. ప్రజాజ్యోతి** సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నుండి ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 92 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం పై ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని అందుకు తగ్గట్టు వివిధ శాఖలకు అందిన అర్జీలను ఆయా శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిశీలించి శనివారంలోగా వివరాలను అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఫిజియోథెరపీ శిబిరం



**గాంధారి ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని భవిత ప్రత్యేక పాఠశాలలో సోమవారం రోజు దివ్యాంగుల కోసం ఫిజియోథెరపీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సారిక దివ్యాంగులకు చికిత్స అందిస్తూ, వారికీ ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వ్యాయామం తప్పనిసరి అని తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. ఇలాంటి పిల్లలకు ప్రధానమైన వైద్యం ఫిజియోథెరపీయే అని ఆమె పేర్కొన్నారు. రేపు మండల కేంద్రంలో జరగబోయే దివ్యాంగుల నిర్ధారణ శిబిరానికి తప్పనిసరిగా హాజరుకావాలని ప్రత్యేక ఉపాధ్యాయులు పెంటయ్య, సాయన్న దివ్యాంగుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవాని, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు కమిషన్ కోసం వినతిపత్రం




**రాజంపేట ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)** రాజంపేట మండలంలోని రేషన్ డీలర్లు సోమవారం తమ కమిషన్ విడుదల చేయాలని కోరుతూ తహసిల్దార్ జానకి కి వినతిపత్రం సమర్పించారు. గత ఐదు నెలలుగా కమిషన్ అందకపోవడంతో తమకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు బాలరాజు రెడ్డి, నాయకులు ముంతాజ్, నాయిని శ్రీనివాస్, దుర్గాప్రసాద్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు. డీలర్లు మాట్లాడుతూ, "ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న కమిషన్ విడుదల చేసి, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.

## లక్ష్మీరావులపల్లి గ్రామంలో
# కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**మాచారెడ్డి ఆగస్టు 25.(ప్రజాజ్యోతి)** మాచారెడ్డి మండల కేంద్రం లక్ష్మీరావులపల్లి గ్రామంలో 55 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించారు. రేషన్ కార్డులు అందుకోవడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలలో భాగంగా ఈ పంపిణీ చేపట్టబడింది.

# మహిళ సమాఖ్య సమావేశం



**కమ్మర్‌పల్లి ఆగస్టు 25,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల మహిళ సమాఖ్య సమావేశం సోమవారం మండల మహిళా స్త్రీ శక్తి భవనం లో భారతి అధ్యక్షతన మండల మహిళా సమాఖ్య సమావేశం ఏర్పాటు చేసుకొని ఆర్థిక అంశాలపై, నడవని సంఘాలు పునరుద్ధరణ,నూతన సంఘాల ఏర్పాటు చేసుకోవటం, పెరటి కోళ్ల పెంపకంకు, గేదెలకు, గొర్రెలు మేకల పెంపకం కు రుణాలు, నూతన దుకాణాల కోసం రుణాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు రుణాలు మంజూరు, బ్యాంకు, స్త్రీనిధి రుణాలు మంజూరు, బ్యాంకు ఈ కార్యక్రమంలో ఏపీఎం గోపు కిరణ్ కుమార్, మండల సమైక్య ప్రతినిధులు మంద లక్ష్మీ, వాసవి, రోజు రాణి, సీసీ లు బలెరావ్.రవి, సుంకరి.నవీన్ కుమార్, భాగ్యలక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ అనసూయ, అకౌంటెంట్ ధనలక్ష్మీ అటెండర్ సత్తెమ్మ అన్ని గ్రామల గ్రామ సమాఖ్య ల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ జన్మదిన సందర్భంగా
# రక్తదానం చేసి అభిమానం చాటుకున్న కమల్



**కమ్మర్‌పల్లి ఆగస్ట్ 25,ప్రజా జ్యోతి.** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రక్తదాన శిబిరంలో కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కమల్ పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఎంపీ అరవింద్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమల్ మాట్లాడుతూ..ఎంపీ ధర్మపురి అరవింద్ ఆపదలో ఉన్న. వారికి ఆపద్బాంధవుడు అని, అసాధ్యమైన పనులను సుసాధ్యం చేసే వీరుడని, ధర్మపురి ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది పేద పసిపిల్లల ప్రాణ ప్రదాత అని అన్నారు. నమ్మిన కార్యకర్తల కుటుంబాల సంక్షేమం కొరకు , సమస్యలో ఉన్న పేద ప్రజల కు ప్రతినిత్యం అండగా ఉండే నాయకుడు ధర్మపురి అరవింద్ అని అన్నారు.

## చీమన్‌పల్లి గ్రామంలో
# నూతన రేషన్ కార్డుల పంపిణీ

**సిరికొండ: ఆగస్టు, 25( ప్రజా జ్యోతి)** చీమన్ పల్లిలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు. సిరికొండ మండలం చీమన్ పల్లి గ్రామంలో నూతనంగా వచ్చిన 10 రేషన్ కార్డులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.



"రేషన్ కార్డు అంటే ఆహారంతో సమానం వీటిని మా కందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మెన రాజు, మాజీ సర్పంచ్ జితేంద్ర సింగ్ ఠాగూర్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, బాదే ప్రవీణ్, క్యాతం రఘుపతి రెడ్డి, నందిలాల్ సెక్రెటరీ కరోబార్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు అందని వైద్యం సమయపాలన పాటించని వైద్యులు





**కమ్మర్ పల్లి ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** కమ్మర్‌పల్లి మండలంలోని చౌట్‌పల్లి నాగరత్నమ్మ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం కోసం వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైద్యులు విధి నిర్వహణలో సమయపాలన పాటించకపోవడం వల్ల ఉదయం నుంచే క్యూలలో నిలబడే రోగులు చికిత్స అందక నిరాశకు గురవుతున్నారు.ప్రతి రోజు నిర్ణయించిన సమయానికి హాజరుకావాల్సిన వైద్యులు ఆలస్యంగా రావడం, కొందరు మధ్యలోనే వెళ్లిపోవడం వలన అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన రోగులు చికిత్స లేక కంగారు పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉదయం తొమ్మిదిగంటల లకు రావలిసిన డాక్టర్ లు, సిబ్బంది పది న్నార దాటినా డాక్టర్, పూర్తి సిబ్బంది రాలేదు. పర్మాసిస్ట్, ఏ నమ్, స్విపర్ అటెండర్ మాత్రమే ఉన్నారు. మిగిత డాక్టర్, ల్యాబ్ టెక్నిషన్, హెల్త్ అసిస్టెంట్, సూపర్ వైజర్, మిగితా సిబ్బంది లేరు.గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు ఇలా ఆసుపత్రికి వచ్చే ప్రతి వర్గానికి ఇది తీవ్ర సమస్యగా మారింది. ప్రజలతోపాటు స్థానిక సంఘాలు కూడా వైద్యుల నిర్లక్ష్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. వైద్యులు సమయపాలన పాటించి రోగులకి తగినంత వైద్యం అందించాలనీ, లేకపోతే ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై ప్రజా జ్యోతి డాక్టర్ ఫోన్ చేయగా నేను సెలవు లో వున్నాను అని ఇంచార్జి డాక్టర్‌తో మాట్లాడి తెలుసు కుంటానని తెలిపారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలే
# లక్ష్యంగా ఎంచుకున్న మాజీ ఎంపీపీ



**ఇందల్వాయి మండల ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఆగస్టు, 25** ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి.రాంసాగర్ తండాలో స్కూల్ అభివృద్ధి కొరకు మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి 20,000 రూపాయలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఇమ్మడి గోపి తండా ప్రజలతో మాట్లాడుతూ. పేద ప్రజలు అంటే నాకు ఎంతో ఇష్టమని. పేద వారి యొక్క కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం నాకు ఎంతో ఆనందం ఉందని ఆయన అన్నారు అనంతరం మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో. చదివించాలని ఆయన. కోరారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు సన్న బియ్యం ప్రతి ఒక్కటి ప్రభుత్వం ద్వారా అందజేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో ఇమ్మడి గోపి తో పాటు దామ సుమన్, రోహిత్ గౌడ్, ఎడ్ల శ్రీనివాస్, నవీన్ గౌడ్ తండా వాసులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీజేపీ అధ్యక్షులకు స్వాగతం పలికిన
# ఇందల్వాయి మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ




**ఇందల్వాయి మండల( ప్రజా జ్యోతి న్యూస్ )** ఇందల్వాయి మండల కేంద్రంలోని, బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు జిల్లాకు తొలిసారిగా నిజాంబాద్ జిల్లాకు రావడంతో బిజెపి ఎంపీ ధర్మపురిఅరవింద్ జిల్లా అధ్యక్షులు కులచారి దినేష్ కుమార్ నిజాంబాద్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ ఆధ్వర్యంలో. టోల్ ప్లాజా వద్ద. ఘన స్వాగతం పలికారు, అనంతరం కులచారి దినేష్ మాట్లాడుతూ. ఇది నిజాంబాద్ గడ్డ కాషాయ అడ్డ అని ధర్మపురి అరవింద్ నాయకత్వంలో. ఈరోజు ఆయన జన్మదినం సందర్భంగా ఉన్నత పదవులు కాకుండా పేద బడుగు బలహీన వర్గాల పట్ల పార్టీ కార్యకర్తల కొరకు ఈరోజు ఆయన జన్మదినం సందర్భంగా పేద కొరకు ఆయన పనిచేసి ఇంకా ఉన్నత పదవులకు ఎదగాలని కులచారి దినేష్ అన్నారు అనంతరం పార్టీ కార్యకర్తలు నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు 100 కార్లతోని ర్యాలీతో రామచంద్ర రావు పెద్ద ఎత్తున ర్యాలీతో ఆయనకు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోలం సత్యనారాయణ మాజీ అధ్యక్షులు నాయుడు రాజన్న మఠంల శేఖర్ రాజు మహేందర్ మహేష పబ్బ చందు జితేందర్ జగత్సింగ్ సుదర్శన్ ఉంగరాల శీను మండల పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు పైన అవగాహన సదస్సు




**ఇందల్వాయి మండల (ప్రజా జ్యోతి న్యూస్)** ఇందల్వాయి మండల కేంద్రంలోని లోలం గ్రామము లో రైతులకి ఆయిల్ పామ్ సాగు పైన ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీపైన మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారి అవగాహనా కల్పించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును పలు రకాల సబ్సిడీ లతో సాగును ప్రోత్సహిస్తుందని,ఈ పంటను ఒకసారి నాటితే 4 సంవత్సరాల తర్వాత నిరంతర ఆదాయాన్ని 30సంవత్సరాల పాటు ఇస్తుందని,కోతులు ముట్టని, పందుల బెడద దొంగల బెడద లేని తక్కువ కూలీలు అవసరమయ్యే పంట ఆయిల్ పామ్ అని తెలిపారు. ఎన్. ఎం. ఈ. ఓ ఓ. పి స్కీమ్ కింద ఈ కింది సబ్సిడీలు ఉన్నాయి: 1)మొక్కలకు 90%రాయితీ కింద రైతు కేవలం ఒక ఎకరానికి 1000 చొప్పున జిల్లా ఉద్యాన %ఢ% పట్టుపరిశ్రమ అధికారి నిజామాబాద్ పేరిట డీడీ చెల్లిస్తే 50 మొక్కలు ప్రీ యూనిక్ కంపెనీ వారిచే అందిస్తామని తెలిపారు. 2) ఆయిల్ పామ్ మధ్యలో అంతర పంటల సాగు(మొక్కజొన్న,జొన్న,పసుపు, కూరగాయలు, సోయా %వ్ష%) చేసినందుకు గాను ఎకరానికి 4200/ చొప్పున రైతు ఖాతాలో సంవత్సరానికి ఒకసారి జమ చేస్తున్నామని 3) ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు చిన్న, సన్నకారు, ఐదెకరాల లోపు ఉన్నవారికి 90% రాయితీ,%ాజ/ాు% రైతులైతే 100% రాయితీ,5 ఎకరాల మీదా సాగు చేసేవారు 80% రాయితీ కింద డ్రిప్ సౌకర్యం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) ప్రశాంత్, అభ్యుదయ రైతులు, వీడిసి. అధ్యక్షుడు కిషన్ ,ప్రి యూనిక్ కంపెనీ క్లస్టర్ ప్రతినిధి భూమేష్, పాల్గొన్నారు.

## వ్యక్తిగత శుభ్రతతోనే ఆరోగ్యం: డాక్టర్ ఉదయ్ కుమార్



**నంగునూరు:- ప్రజా జ్యోతి** పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే ఆరోగ్యం లభిస్తుందని రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం నంగునూరు మండలం పాలమాకుల షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వసతి గృహాన్ని ఆయన సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ గా డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వసతి గృహంలో పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించేలా దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం వంటగదిని పరిశీలించి విద్యార్థులకు అందించే కూరగాయలను, పప్పులను పరిశీలించారు. ప్రతిరోజు విద్యార్థులకు తాజా కూరగాయలు అందేలా చూడాలన్నారు. ప్రస్తుత సీజన్ లో జ్వరాలు వస్తే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు. డాక్టర్ వెంట హెచ్ ఈ ఓ స్వామి,వార్డెన్ గణేశ్, ఏఎన్ఎం పద్మ, హెల్త్ అసిస్టెంట్ మహేందర్ ఉన్నారు

## చేర్యాల పురపాలక సంఘం పౌరులకు విజ్ఞప్తి

**చేర్యాల, ఆగస్ట్ 25(ప్రజాజ్యోతి):** చేర్యాల పురపాలక సంఘం పరిధిలోని పౌరులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంబంధించి పురపాలక సంఘం కమిషనర్ నాగేందర్ ఒక ప్రకటన విడుదల చేశారు.పట్టణంలోని మంచినీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్యం, ఇంటి పన్ను మరియు పేరు మార్పిడి వంటి సమస్యలకు సంబంధించి పౌరులు ఫిర్యాదు చేయడానికి సంబంధిత అధికారుల ఫోన్ నంబర్లను విడుదల చేశారు.మంచినీటి సమస్యలు మరియు వీధి దీపాల సమస్యలకు సంబంధించి మున్సిపల్ ఇంజనీర్ శ్రీ వి. శ్రీనాథ్‌ను 9398881464 నంబర్ కి, పారిశుధ్య సమస్యలకు సంబంధించి ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్‌ను 9676201012, 7989100670 నంబర్లలో,ఇంటి పన్ను మరియు పేరు మార్పిడికి సంబంధించిన సమస్యలకు మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్‌ను 9676249957 నంబరులో పౌరులు తమ సమస్యలను ఫిర్యాదు చేయవలసిందిగా పురపాలక సంఘం కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ చర్యతో పట్టణంలో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని ఆయన తెలిపారు.

## మట్టి గణపతులను సిద్ధం చేస్తున్న రామకోటి రామరాజు దంపతులు

- 20 సంవత్సరాలకు పైగా మట్టి గణపతుల పంపిణి
- పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రామకోటి సంస్థ శ్రీకారం
- మట్టి గణపతుల తయారిలో నీలమైన రామకోటి రామరాజు కుటుంబం
- పంపిణికి సిద్ధంగా ఉన్న మట్టి గణపతులు





**గజ్వేల్ ఆగస్టు 25 ప్రజా జ్యోతి** భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదని భక్తుల కోసం శ్రీరామకోటి భక్త సమాజాన్ని స్థాపించి గత 26 సంవత్సరాలనుండి ప్రతి వ్యక్తిచే రామకోటి వ్రాపిస్తూ ముక్తి మార్గాన్ని చూపిస్తున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి రామరాజు అనే రామభక్తుడు. వినాయక చవితి పండుగ శుభ సందర్భంగా ప్రతి సంవత్సరం మట్టి గణపతులను తయారుచేసి భక్తులకు ఉచితంగా పంపిణి చేస్తున్నారు. గత 21సంవత్సరాల నుండి పర్యావరణ పరిరక్షణ మనందరి భాద్యత అని ప్రచారాన్ని కరపత్రాల ద్వారా తెలియజేస్తూ మట్టి గణపతులను అందిస్తున్నారు రామకోటి రామరాజు. మొదటిగా 20 మట్టి గణపతులను పంపిణి చేశానని అంచలంచెలుగా మట్టి గణపతిని తీసుకపోయే భక్తులు పెరగడం వల్ల ప్రతి సంవత్సరం మట్టి గణపతుల పంపిణి సంఖ్య పెరిగిందని తెలిపారు. రామకోటి రామరాజు భార్య కూడా మట్టి గణపతుల తయారీలో నిమగ్నమయ్యారు. కుమారులు కూడా మట్టి గణపతులకు పంపిణిలో భాగస్వాము లవుతున్నారు. రామకోటి రామరాజు భక్తి కుటుంబాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఈ సేవా అందరికీ సాధ్యం కాదని రామకోటి రామరాజుకె సాధ్యమైదన్నారు.

## పోలీసు పహారాలో యూరియా అందించడం విడ్డూరం



**కొమురవెల్లి,ఆగస్టు 25, (ప్రజాజ్యోతి)** తెలంగాణలో రైతులకు యూరియా బస్తాలు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పూర్తిగా విఫలమైందని, యూరియా కోసం నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ ఆరోపించారు. యూరియా కోసం రైతులు ఫర్టిలైజర్స్ దుకాణాలు, రైతు వేదిక వద్ద నిరీక్షణ చేసిన కూడా రైతులకు యూరియా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వేదికల వద్ద పోలీసు పహారాలో యూరియా అందించడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణకు రావాల్సిన వాటా ప్రకారం 4.48లక్షల టన్నుల యూరియాను అందజేసి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్జ వెంకటేష్,బొచ్చు కిషన్, మ్యాకల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల పోలీస్ కానిస్టేబుల్ స్వామికి ఘన సన్మానం



**చేర్యాల, ఆగస్ట్ 25(ప్రజాజ్యోతి):** చేర్యాల పెద్ద చెరువులో ఆత్మహత్య ప్రయత్నంలో ఉన్న మహిళను కాపాడిన చేర్యాల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ తాంద్ర స్వామిని సిపిఐ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.చేర్యాల పట్టణానికి చెందిన ఓ వివాహిత మహిళ కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై ఈనెల 19న చేర్యాల పెద్ద చెరువులోకి దూకి ఆత్మహత్య ప్రయత్నం చేయగా, అటువైపు వాకింగ్ చేస్తూ వెళ్తున్న కానిస్టేబుల్ స్వామి వెంటనే చెరువులోకి దూకి ఆ మహిళను ఒడ్డున చేర్చి నిండు ప్రాణాన్ని కాపాడడం గొప్ప విషయమని సిపిఐ నాయకులు కొనియాడారు.సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ మాట్లాడుతూ కానిస్టేబుల్ స్వామి సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సిద్దిపేట సీపీ అనురాధ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో పాటు నగదు రివార్డు ప్రకటించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్సై వేముల నవీన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కార్యవర్గ సభ్యులు గూడెపు సుదర్శన్, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, కర్రే నర్సిరెడ్డి, గూడెపు పెంటయ్య, శ్రీరాం మహేష్, కాంగ్రెస్ పట్టణ నాయకు తదితరులు పాల్గొన్నారు..

## చేర్యాలలో రైతు సంఘం ఆధ్వర్యంలో యూరియా కొరతపై ఆందోళన





**చేర్యాల, ఆగస్ట్ 25(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో రైతులకు యూరియా బస్తాలు అందించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ చేర్యాలలోని రైతు వేదిక వద్ద తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.ఆందోళన అనంతరం చేర్యాల తహసీల్దార్ దిలీప్ నాయక్ మరియు మండల వ్యవసాయ అధికారి పులి భోగేశ్వర్‌లకు వినతి పత్రం అందజేశారు.ఈ ధర్నాకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ మద్దతు తెలిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి బీజేపీకి 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రైతులకు ఎరువుల కొరతను తీర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.ఈ సందర్భంగా ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు కత్తుల భాస్కర్ రెడ్డి, బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎరువులు యూరియా బస్తాల కోట తగ్గించి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 4.48 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు లక్షల్లో పెట్టుబడులు పెట్టి పండించిన పంటలకు ఎరువులు, యూరియా కోసం రోజుల తరబడి వేచి చూస్తున్నా రైతుల బాధలు కేంద్ర ప్రభుత్వం అర్థం కావడం లేదని వారు విమర్శించారు. రైతే రాజు అని చెప్పి ప్రభుత్వాలు ఆచరణలో పెట్టడంలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విఫలం అయ్యింది అన్నారు. రైతులను మభ్యపెట్టి గద్దెనెక్కిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు గాడి తప్పిందన్నారు. సమయానికి పంట పొలాలకు ఎరువులు, యూరియా వెయ్యకపోతే రైతులకు తీవ్ర నష్టాలు వస్తాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతంగానికి ఎరువులు, యూరియా, విత్తనాలు పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, నంగి కనకయ్య, పొన్నబోయిన శ్రీనివాస్, గుడెపు సుదర్శన్,బీర్ల శ్రీనివాస్, అమరగొండ నరసింహులు, కిషన్, రాజయ్య, మల్లేశం, కనకయ్య రమేష్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రోడ్లపై బైఠాయించి యూరియా కోసం నిరసన

- బస్తా యూరియా కోసం గత పది రోజుల నుండి అన్నదాతల ఎదురుచూపులు
- రైతులకు తప్పని యూరియా కష్టాలు
- యూరియా కోసం చెప్పులను క్యూ లైన్‌లో పెట్టి ఎదురుచూస్తున్న రైతులు





**మిడిదొడ్డి:(ప్రజా జ్యోతి)ఆగస్టు 25** సిద్దిపేట జిల్లా మిడిదొడ్డి మండల కేంద్రంలో రైతులందరూ కలిసి యూరియా కోసం రోడ్లపై బైఠాయించి నిరసన తెలిపారు. రైతును రాజుగా మారుస్తా మని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం రైతులను ఎరువులు, విత్తనాల కోసం పడిగాపులు కాసే పరిస్థితికి తీసుకువచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కోసం తెల్లారింది మొదలు, పగలు తేడా లేకుండా యూరియా కోసం పరుగులు పెడుతున్నారు రైతులకు యూరియా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి పనులన్నీ వదులుకొని రోజు రైతులు గంటల తరబడి క్యూలైన్లలో నిలుచున్న యూరియా దొరకకపోవడం కష్టంగా మారింది ప్రస్తుతం వరి నాట్లు పూర్తయిన మొక్కజొన్నకు రెండోదప్ప యూరియా వేసే సమయం వచ్చింది యూరియా అత్యవసరమైనది కాబట్టి అటు మొక్కజొన్నకు వరి పంటకు యూరియా వేయాలి కాబట్టి యూరియా దొరకకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారుఈ నేపథ్యంలో సోమవారం ఉదయం పెద్ద ఎత్తున రైతులు మిరుదొడ్డి కోపరేటివ్ సొసైటీ మరియు రైతు వేదిక వద్ద రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి క్యూ లైన్ లో చెప్పులు పెట్టి యూరియా కోసం పడి కాపులు కాశారు. క్యూ లైన్ లో నిలబడినప్పటికీ యూరియా లారీ రాకపోవడంతో రైతులు మాత్రం పెద్ద ఎత్తున క్యూలో ఉన్న రైతులు ఒక్కసారిగా రోడ్ ఎక్కడంతో మిడిదొడ్డి పోలీస్ సిబ్బంది నిరసన చేస్తున్న రైతులకు నచ్చజెప్పడంతో శాంతించిన రైతులు రోడ్డుపై నుంచి నిరసన నుండి వెనుతిరి గారు, ఇకనైనా ప్రభుత్వం మేల్కొని యూరియా సరిపడా ప్రతి గ్రామానికి రోజుకు రెండు మూడు లారీల చొప్పున ఏ గ్రామానికి ఆ గ్రామంలో యూరియాను సరిపడా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

## గుండెపోటుతో యువకుడు మృతి





**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 25** రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పరామర్శించిన అనంతరం అంత్యక్రియలో పాల్గొన్న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అల్లుడు చిన్నకోడూరు గ్రామానికి చెందిన జంగపల్లి మణివర్మ గుండెపోటుతో సోమవారం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మణివర్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ఎర్రోళ్ల శ్రీనివాసును పరామర్శించి ఓదార్చారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఎదిగే వయస్సు కొడుకుని కోల్పోయిన తల్లి తండ్రులను, శోక సంద్రంలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చారు. అధైర్య పడొద్దని మనోధైర్యాన్ని ఇచ్చారు. వీరి వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ శర్మ మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ మాజీ కాముని ఉమేష్ చంద్ర, తదితరులు నాయకులు ఉన్నారు

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- ఎస్ఐ రవికాంత్





**తొగుట ఆగస్టు25( ప్రజా జ్యోతి):** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ రవికాంత్ అన్నారు. సోమవారం కేజీబీవీ స్కూల్ తొగుట విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, ఈవిటీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్, సైబర్ నేరాలు, సోషల్ మీడియాల వల్ల కలిగే నష్టాల గురించి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తొగుట ఎస్ఐ మాట్లాడుతూ మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, మరియు అధ్యాపకులు ఏఎస్ఐ రాంరెడ్డి, గజ్వేల్ షీటీమ్ బృందం మహేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లో మహేష్, మల్లేష్, మహిళ కానిస్టేబుల్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలి

- సిద్దిపేట ఏసీపి రవీందర్ రెడ్డి






**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 25 :** డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి కోరారు. జిల్లా పోలీస్ కమీషనర్ బి అనురాధ ఆదేశాల మేరకు డ్రగ్స్ ను నిరోధించడం, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండేందుకు, బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల యువకులకు అవగాహన కల్పించుటలో భాగంగా "సే నో టూ డ్రగ్స్" క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్ ను సోమవారం రోజున ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట ఏసీపి రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజం మన అందరి బాధ్యత అని, గ్రామీణ ప్రాంతాల యువతకి యాంటీ డ్రగ్స్ అవగాహన కోసం క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టి, డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. ఈ టోర్నమెంట్ లో 19 క్రికెట్ టీంలు, 6 వాలీబాల్ టీంలు పాల్గొంటున్నాయని ఎస్ఐ బోయిని సౌజన్య తెలిపారు. అనంతరం క్రీడా మైదానంలో యువకులతో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బి సౌజన్య, పోలీసు సిబ్బంది, ఆయా గ్రామాల క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాదపూజ

**తొగుట ఆగస్టు25 (ప్రజా జ్యోతి )** మండలంలో సుహాసిని పాదపూజ కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో పూజ స్వామీజీలు శంకర్ స్వామీజీ, అంబికా శివయోగి స్వామీజీ, విశ్వత్మానందగిరి స్వామీజీ, మాన్య శ్రీదేవు జీ రావత్ విశ్వహిందూ పరిషత్ అఖిలభారత కార్యదర్శి( అఖిల భారతీయ సమరసత ప్రముఖ్ ) మాన్యశ్రీ భోజన పల్లి నరసింహమూర్తిగారు ప్రాంత అధ్యక్షులు మాన్యశ్రీ మోహన్ రావు ప్రాంత ఉపాధ్యక్షులు, మాన్యశ్రీ ధనుంజయ తెలంగాణ రాష్ట్ర సామాజిక సమరసత ప్రముఖ్, పాల్గొని మార్గదర్శనం చేశారు హిందుత్వంలో అందరము కలిసిమెలిసి అన్నదమ్ముల వలె జీవించాలి మన ధర్మములో అస్పృశ్యతో అంటరానితనంకు తావులేదు సమానత్వమే సనాతన ధర్మమని మన వేదాలు ఉపనిషత్తులు తెలుపుతున్నాయి గ్రామాలలో దేవాలయం అందరికీ దేవాలయ ప్రవేశం లభించాలి అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేయాలి, హిందువులందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే ప్రపంచం శాంతియుతంగా ఉంటుంది రాజకీయాల కతీతంగా కుల వర్గ వర్ణభేదం లేకుండా జీవించాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో 151 మంది తొగుట మండలంలోని దళిత మాతృమూర్తులు పాల్గొన్నారు, పూజ్య స్వామీజీలు, పరిషత్ పెద్దలు, ప్రభాకర్ రెడ్డి , విభీషణ్ రెడ్డి వేల్పుల స్వామి, బొడ్డు నరసింహులు ఇతర పెద్దలందరూ పాద పూజ చేశారు, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతల అభివృద్ధే ప్రజా పాలన ధ్యేయం

- లబ్ధిదారులకు కచ్చితంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
- కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు
- ఒక బండ కుంట తండాలోనే 35 మంది మహిళలు భర్తలను కోల్పోయారు.
- ఇప్పటికైనా ఈ ప్రమాదాలు ఆగాల్సిందే
- ఫ్లై ఓవర్ ల పని పూర్తి చేస్తాం అనుబంధ గ్రామాలకు 100% ఏర్పాటు చేస్తాం.
- కొత్తూరు మండలంలో పలు అభివృద్ధి పనులను పరీక్షించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.







**నందిగామ, ఆగస్ట్ 25 (ప్రజాజ్యోతి) :** ఎవ్వరు అడ్డుకున్న ఆఖరికి ఆ దేవేంద్రుడు అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులను మాత్రం ఆపేది లేదని, ప్రజా సంక్షేమం కొరకై అన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఖచ్చితంగా జరిగి తీరుతాయని, అభివృద్ధి పనులపై ప్రజలకు నాయకులకు ఉన్న అపోహలను పూర్తిగా తొలగిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన అన్ని సంక్షేమ పథకాలు, సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు అందుతాయని కొత్తూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలనకు వెళ్లిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజలకు పూర్తి హామీని ఇచ్చారు.

**లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా అందుతాయి :** సోమవారం కొత్తూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మున్సిపల్ కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలనకు వచ్చారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరీక్షించి, లబ్ధిదారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల విషయాలను సమీక్షించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ తమకు ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ చేయించినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్యపల్లి శంకర్ ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు చేకూరుతుందని ఫ్లై ఓవర్ నిర్మాణం లో ఎవరూ ఇలాంటి అపోహలు పెట్టుకోవద్దని, ఇతర నాయకుల మాటలు నమ్మవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా సంక్షేమ ప్రభుత్వమని, ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రతి ఒక్క నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కచ్చితంగా అందే విధంగా చర్యలు తీసుకుంటానని, ఎవరైనా ఇబ్బంది పెడితే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లబ్ధిదారులకు సూచించారు.

నేషనల్ హైవే పై నిర్మాణం కాబోతున్న ఫ్లై ఓవర్ల నిర్మాణం గురించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.... కొత్తూరు మండల కేంద్రంలో, మరియు కొత్తూరు మండలంలో జరుగుతున్న జరగబోతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను ఎమ్మెల్యే బీర్లపల్లి శంకర్ పరీక్షించి అక్కడి అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఎన్నో పెద్ద పెద్ద కంపెనీలు ఏర్పాటైన మన కొత్తూరు మండలం ఒక మినీ ఇండియా గా మారిందని, గతంలో కేంద్ర మంత్రిత్వ శాఖ మంత్రిగా టి బాలు, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి, అప్పుడు ఎమ్మెల్యేగా శంకర్ రావు ఉన్నప్పుడే కొత్తూరు బైపాస్ నిర్మాణం జరిగిందని, కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఇక్కడ ఫ్లై ఓవర్ల నిర్మాణం జరగలేదని, ఈ కారణం వల్ల జేపీ దర్గా వై జంక్షన్ లో వాహనాల రాకపోకలు చాలా ఎక్కువగా ఉండడంతో, హైవే కావడంతో చాలా ఎక్కువ వేగంగా వాహనాలు వెళ్లడం వలన తరచు ప్రమాదాలు ఏర్పడుతూ అది ఒక బ్లాక్ స్పాట్ గా మారిందని అన్నారు. ఈ విషయాన్ని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ హైవే పై ఫ్లై ఓవర్ల నిర్మాణానికి పూనుకుందని, ఏదైనా ఒక అభివృద్ధి పని జరిగేటప్పుడు 90 శాతం ప్రజలకు అనుకూలంగా ఉంటుందని, కేవలం 10 శాతం మందికే ఇబ్బంది కలిగినట్లు ఉంటుందని, ప్రజలు మరియు అధికారుల ద్వారా తన దృష్టికి వచ్చిందని అలాంటివారు అభివృద్ధి పనులు కాకుండా ఆటంకాలు ఏర్పరిచే అవకాశం ఉంటుందని ఎవ్వరు అడ్డం వచ్చినా దేవేంద్రుడు ఎదురొచ్చినా అభివృద్ధి మాత్రం ఆగేది లేదని ప్రజలకు అవసరమయ్యే అన్ని అభివృద్ధి పనులు కచ్చితంగా జరిపి తీరుతానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభివృద్ధి నిరోధకులను హెచ్చరించారు.

**తిమ్మాపూర్, జెపి దర్గా చౌరాస్తా, కేశంపేట చౌరస్తా, బూర్గుల చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం జరిగి తీరుతుంది :** నేషనల్ హైవేపై అత్యధిక వేగంతో వాహనాల రాకపోకల వలన ఎంతోమంది వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారని, బైపాస్ నిర్మాణం జరిగేటప్పుడు కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఫ్లై ఓవర్ల నిర్మాణం జరగలేదని, ఇప్పుడు ప్రజా సంక్షేమం దృష్ట్యా ఫ్లైఓవర్ల నిర్మాణం కచ్చితంగా జరగాల్సిందేనని త్రైవరుల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, తిమ్మాపూర్ చౌరస్తా జెపి దర్గా చౌరస్తా కేశంపేట రోడ్డు చౌరస్తా బూర్గుల చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నాలుగు ఫ్లైఓవర్ల నిర్మాణం జరుగుతుందని, ఫ్లై ఓవర్లకు అనుసంధానమైన అన్ని గ్రామాలను కలుపుకొని అండర్ పాస్ ల నిర్మాణం కూడా జరుగుతుందని, ఇప్పటికే ఈ విషయాన్ని అధికారులకు సూచించామని, ఫ్లై ఓవర్ల నిర్మాణంపై వెనుకడుగు వేసేది లేదని, ఫ్లై ఓవర్ల నిర్మాణం మరియు అనుసంధానమైన గ్రామాలకు అండర్ పాసుల నిర్మాణం కచ్చితంగా జరిగి తీరుతుందని నిర్మాణ పనుల పరిశీలనకు వెళ్లిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు.

ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడడమే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఒక బండ కుంట తండాలోనే 35 మంది అమాయక మహిళలు తమ భర్తలను కోల్పోయి విధవలుగా మారారని, ఇలాంటి సంఘటనలు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత నాయకులమైన మన పైన, ప్రభుత్వ అధికారుల పైన ఉందని, ఇకనుంచి ప్రమాదాలు జరగకుండా ఫ్లై ఓవర్ల నిర్మాణము, అనుసంత గ్రామాలకు అండర్పాస్ ల నిర్మాణము జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు జెనిగా జగన్, ఇందూరి శ్రీనివాస్, కమ్మరి జనార్దన్, జంగ నర్సింలు, కర్రోళ్ళ సురేందర్, ఏనుగు జనార్దన్ రెడ్డి,చంద్ర పాల్ రెడ్డి, జగన్ గౌడ్, కొమ్ము కృష్ణ, తీగాపూర్ ఆంజనేయులు, నవీన్ చారి, గోవింద్ నాయక్, ఎమ్మె సత్తయ్య,పలువురు కొత్తూరు మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# తాండూర్ లోనే చారిత్రాత్మకమైనది శ్రీరామ మందిరం

- పునర్నిర్మాణానికి అందరి సహకారం అవసరం - ఆలయం కమిటీ సభ్యులు





**తాండూర్ ఆగస్టు 25 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు లోనే శ్రీ రామ మందిరం ఓ చారిత్ర ఆత్మకమైన ఈ మందిరాన్ని పునర్ నిర్మించడం కోసం కోసం మీరు తీసుకున్న నిర్ణయం ఎందరికో ఆదర్శనీయమన్నారు. తాండూర్ పట్టణం ఇంద్రనగర్ లో గల ఏకైక శ్రీ రామా మందిరం నిర్మాణానికి ఇంద్ర నగర్ కాలనీకి చెందిన గడీల ప్రవీణ్ కుమార్, పాటి విక్రమ్ రెడ్డిలు ఒక్కొక్కరుగా రూ 50 వేల రూపాయలు చొప్పున విరాళం అందించి నిర్మాణం చేపట్టడం అభినందనీమన్నారు. అలాగే మా వంతు కూడా మందిరం నిర్మాణానికి సహకారం అందిస్తూ భాగస్వాములం అవ్వాలన్నదే లక్ష్మన్నారు. రవి కుమార్ రూ 11వేలు, ఏ శేఖర్ రూ 10వేల 100 రూపాయలను ఆలయ పునర్నిర్మాణానికి విరాళం అందించారని ఆలయ కమిటీ ప్రతినిధులు చెప్పారు. ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీ రామ మందిర నిర్మాణానికి ముందుకొచ్చి ఆర్థిక చేయూత అందించాలని పిలుపునిచ్చారు. ఆ శ్రీరాముని ఆశీస్సులతో అందరికి మంచి జరగాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు కే శేఖర్, ఉపాధ్యక్షులు దోమ శ్రీనివాస్, కే వెంకటేష్. కోశాధికారి, అంజిల్ రెడ్డి. ఆనంద్ కుమార్ ప్రధాన కార్యదర్శులు, మొగులప్ప, రాము చారి, ప్రవీణ్ కుమార్, సభ్యులు హనుమయ్య,నర్సింలు, బోయ రాజు, యాదగిరి చారి,భద్రప్ప, కృష్ణ, గోపాల్, చందు, శ్రావణ్, అనిల్ కుమార్ నాగప్ప, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే రోజులు అతి దగ్గరలో

- నీరటీ అనసూయ శ్యాంసుందర్ - మండలంలో నెలకొన్న సమస్యలపై తహసీల్దార్ వినతిపత్రం





**పరిగి, ఆగష్టు 25 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు పరిగి రూరల్ మండల అధ్యక్షురాలు నీరటీ అనసూయ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో పరిగి అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా బయలుదేరి గాంధీ చౌక్ నుండి తహసీల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీగా వచ్చి పరిగి మండలంలో నెలకొన్న సమస్యలు తహసీల్దార్ వెంకటేశ్వరీకి వినతిపత్రం అందించారు. పరిగి మండలంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావిస్తూ..

- నస్కలు రోడ్డులో ఉన్న పరిగి చిన్నవాగు చిన్నపాటి వానలకి పొంగిపొర్లుతున్నాయి వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం బిరిడ్జి పనులు ప్రారంభం చేయాలి. - రైతులకు రుణమాఫీ పూర్తిగా కానీ రైతులకు రుణమాఫీ చేయాలి. - మహిళలకు ఇచ్చిన హామీ 2500 రూపాలు వెంటనే అమలు చేయాలి. - వృద్యాప్య పించన్ 4000 రూపాలు అమలు చేయాలి. - వికలాంగులకు 6000 రూపాలు ఇచ్చిన హామీలను అమలు పరచాలి. - ఆడపిల్ల పెళ్ళిలకి తొలం బంగారం ఇచ్చిన అమీలను అమలు చేయాలి. - హరువులైన పేదలకి ఇందిరమ్మ ఇళ్లనూ అమలు చేయాలి. - మండలంలో నెలకొన్న రోడ్లు లక్నాపూర్ ప్రాజెక్ట్ వరకు డబల్ రోడ్ చేస్తాం అన్న హామీలను వెంటనే అమలు చేయాలి. - మండలంలో శితీలావస్థలో ఉన్న పాఠశాలలను కూల్చి కొత్త భవణాలను నిర్మించాలి. - కుంగిపోయిన లక్నపూర్ ప్రాజెక్ట్ ను వెంటనే మరమత్తులు చేయాలి. - అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి. - మండలంలో గ్రామపంచాయతీ పారిశుధ్య పనులను పరిష్కరించాలి. - కాలుష్యనికి కారణమవుతున్న పరిగి సుగుణ స్టీల్ కంపెనీ జనావాసాలకు దూరంగా తరలించాలి.

- 42% బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్యంగా (ముస్లిం మైనార్టీ లకు) ఇవ్వకుండా పూర్తిగా బీసీ లకే అమలు చేయాలి అని బీజేపీ డిమాండు చేస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యమంలో మండల అధ్యక్షురాలు అనసూయ మాట్లాడుతూ గ్రామాలలో పరిపాలన కుంటూ పడిందని ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ అని చెప్పి అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్ద దించే రోజులు అతి దగ్గరలో ఉన్నాయి అని అనసూయ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రామాలలో పరిపాలన చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని ప్రభుత్వం అని ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి అసెంబ్లీ కన్వీనర్ నరసింహా, జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు, జిల్లా ఉపాధ్యక్షుడు రాము యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్తా, పరిగి టౌన్ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి, జిల్లా కార్యదర్శి హరికృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శి రమేష్, మల్లేష్, నారాయణ. మహేందర్, రాఘవేందర్, బసిరెడ్డి, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం టియుడబ్ల్యూజే (ఐజెయు)తోనే సాధ్యం

- వచ్చేనెల ఐదు వరకు సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి - కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టు సమస్యలను పరిష్కరించకపోవడం దారుణం
- ఐక్యమత్యంగా ఉంటేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయి - జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 25 (ప్రజాలజ్యోతి) :** జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ లిస్టు సంఘం (టియుడబ్ల్యూజె) నిరంతరం పాటుపడుతుందని సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అన్నారు. సోమవారం సూరారంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం పటిష్టత కోసం సభ్యులు పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 5వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ సభ్యులుగా నమోదు చేయాలని సూచించారు. సంఘంలో సభ్యులైన వారి వివరాలు కార్మిక శాఖలో నమోదు చేయించబడతాయని తెలిపారు. తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఐక్యమత్యంతో ఉంటేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై చొరవ చూపకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోతే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, సాయిబాబాలు మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపుమేరకు కార్యవర్గ సభ్యులంతా సభ్యత నమోదులను చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలో సభ్యత్వ నమోదుకు బాధ్యులను వేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్రా చారి, దయాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారి శేషారెడ్డి, స్థానిక సభ్యులు గ్రంథాలు, రాజేందర్, కృష్ణ గౌడ్, శాంతన్, శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ కుమారస్వామి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 25 (ప్రజాజ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి లోని కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ కుమారస్వామి జన్మదినము సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వేడుకల్లో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన సొంత నిధులతో 25 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం కుమారస్వామి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా వారికి శిక్షణ తరగతులు నిర్వహించి అనంతరం కుట్టు మిషన్లు అందించడం ఎంతో సంతోషంగా ఉందని, అంతేకాకుండా కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రత్యేకంగా మహిళలకు పార్కులను నిర్మించడం, వారు ఆర్థికంగా బలపడడానికి తక్కువ వడ్డీ రుణాలు అందించడం, వృత్తి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరే టర్ జూపల్లి సత్యనారా యణ, బిఆర్ఎస్ నాయకులు రాజేష్ రాయి, తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని రక్షించుకోవడానికి మట్టి వినాయకులను పూజించండి

- మట్టి వినాయక ప్రతిమలను పంచిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 25 (ప్రజాజ్యోతి) :** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సోమవారం వినాయక చవితి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అందించిన మట్టి వినాయక విగ్రహాలను డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హోటల్ చౌరస్తా వద్ద కార్పొరేటర్ చేతులమీదుగా డివిజన్ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంది కావున మట్టి విగ్రహాలను పూజించి వినాయక పండుగ ఘనంగా జరుపుకోవాలని అన్నారు. విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, విషపదార్థాలు ఉపయోగించడం వల్ల వృక్ష, జంతు జీవనంపై ప్రభావం పడుతుందన్నారు. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది కాబట్టి ప్రజలందరూ మట్టి గణనాథులనే పూజించాలని తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, మల్లేష్, షౌకత్ అలీ మున్నా, లింగం, రాజుగౌడ్, అర్వరవి, సంపత్, ఎస్ఆర్ పి ఎ నాగేశ్వర నాయక్, ఎస్ఎఫ్ఏ మల్లేష్, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

- సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు




**పరిగి, ఆగష్టు 25 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తోపాటు పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని సంకల్ప్ విద్యాపీఠ్ పాఠశాలలో సోమవారం పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించి, 100 డయల్, షీ టీం నం - 181, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం సైబర్ నేరాలపై అవగాహన (నం: 1930) తోపాటు వివిధ అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు, విద్యార్థినులు, షీ టీం సభ్యులు బి. సావిత్రి పాల్గొన్నారు.

# మతాలకు అతీతంగా వినాయక ఉత్సవాలు జరుపుదాం

- విరాళం అందజేసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మత్ అలీ





**తాండూర్, ఆగస్టు 25 ప్రజా జ్యోతి :** ఈనెల 27న జరుపు కునే వినాయక చవితి ఉత్సవాలను మతాలకు అతీతంగా జరుపుకునేందుకు అందరి సహకారం అందించాలని తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మత్ అలీ సూచించారు. తాండూరు మండలం జినుగూర్తి గ్రామంలో ఏర్పాటు చేయనున్న వినాయక ప్రతిష్టా పన కోసం ఆయా కమిటీ సభ్యులకు తనవంతు సహాయంగా విరాళం అందజేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయం, స్థానిక పాఠశాల, జినుగూర్తి తాండలలో ఏర్పాటు చేయనున్న వినాయకుడి ఉత్సవాలకు తనవంతు సహాయంగా విరాళం అందజేసినట్లు చెప్పారు. ప్రతి ఏటా జరుపుకునే పండుగలను ఒక ప్రశాంతవంతమైన వాతావరణంలో అందరూ ఉల్లాసభరితంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు యువజన సంఘ సభ్యులు పలు వినాయక మండపాల ప్రతినిధులు ఉన్నారు.

# రోడ్డుపై ప్రమాదం

- సహాయక చర్యలు చేపట్టాలని సూచించిన ఎమ్మెల్యే బీఎంఆర్





**తాండూర్ ఆగస్టు 25 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ఫ్లై ఓ వర్ బ్రిడ్జి పై ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఉండటాన్ని గమనించిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తన కాన్వాయ్ ని నిలిపివేసి ప్రమాదానికి గురైన వ్యక్తిని పరామర్శించారు. అప్రమత్తమైన పోలీసులు గాయపడిన వ్యక్తి వద్దకు పరుగులు తీశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో గాలకు ఒకరైన వ్యక్తిని తాండూర్ లోని జిల్లా ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేశారు. అలాగే గాయాలకు గురైన వ్యక్తిని ఓ ఆటో లో తరలించి మంచి వైద్యం అందించేలా పోలీసులు దగ్గరుండి సహాయం చేయలని సూచించారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్వయంగా తన వాహనాన్ని నిలిపివేసి గాయాల పాలైన వ్యక్తిని పరామర్శించడంతో పలు వాహనదారులు ప్రయాణికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాను నియోజకవర్గం అభివృద్ధితో పాటు ప్రజల బాగోగుల పైన కూడ నిరంతరం అయన దృష్టి కేంద్రీకరిస్తాననేది నిరూపించారు.

# విద్యుత్ షాక్‌తో పాడి గేదే మృతి

- ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని రైతు మొర



**తాండూరు ఆగస్టు 25 ప్రజాజ్యోతి :** విద్యుత్ షాక్ తో ఓ పాడి గేదే మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. ఈ ఘటన తాండూర్ మండలం చెంగోల్ గ్రామ శివారులోని ఓ పొలములో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం చెంగోల్ గ్రామానికి చెందిన వడ్ల మోనప్ప వ్యవసాయంతో పాటు పాడి గేతలను పెంచుకొని జీవనోపాధి పొందుతున్నాడు అదే క్రమంలో మోనప్పకు చెందిన ఒక పాడి గేదే అల్లాపూర్ శివారులోని ఓ పొలంలో మేత కోసం తీసుకెళ్లాడని చెప్పారు. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గేదేకు గురై గేదె అక్కడికక్కడే మృతి చెందని చెప్పారు. దీంతో సుమారు రూ. 1లక్ష వరకు నష్టం జరిగిందని వాపోయాడు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించి తమను ఆదుకోవాలని రైతు మోనప్ప కోరారు.

## రేషన్ కమీషన్ విడుదల చేయాలని వినతిపత్రం

కొడిమ్యాల, ఆగస్ట్ 25(ప్రజాజ్యోతి): రేషన్ డీలర్లకు పెండింగ్‌లో ఉన్న కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని సోమవారం కొడిమ్యాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రేషన్



డీలర్లు వినతి పత్రం సమర్పించారు. 5 నెలల నుండి కమీషన్ రావడంలేదని దీంతో ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కమీషన్ డబ్బులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వి.అంజయ్య,ప్రధాన కార్యదర్శి వి.హన్మాండ్లు,ఉపాధ్యక్షుడు లంక తిరుపతి,సభ్యులు దేవమ్మ, భాగ్యలక్ష్మి, వెంకటమ్మ, పద్మ,మల్లేశం,నవీన్, స్వర్ణలత పాల్గొన్నారు.

## దుబ్బరాజేశ్వర స్వామి ఆలయం హుండీ లెక్కింపు

జగిత్యాల అర్బన్, ఆగస్ట్ 25, ప్రజాజ్యోతి: జగిత్యాల అర్బన్ మండలం పెంబట్ల కొనపూర్ గ్రామం కొలువై ఉన్న శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థానము నందు2025 ఆగస్ట్ 25 సోమవారం రోజున





హుండీ లెక్కింపు చేయగా 15లక్షల 46వేల నాలుగు వందల ఇరవై ఒక్క రూపాయలు రూ.15,46,421/- వచ్చినవి.ఇందులో నోట్లు:- 13,93,705/- నాణెములు:- 1,52,716/- మొత్తము:- 15,46,421/- వచ్చినవి .ఈ కార్యక్రమంలో దేవాలయ జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమొగిలి , దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ శ్రీపోరండ్ల శంకరయ్య , రేనరేషన్ కమిటీ సభ్యులు రంగు శంకర్ గౌడ్, పిన్నం సత్యం, పంగ కిష్టయ్య, పెంబట్ల,కోనాపూర్ పంచాయతీ కార్యదర్శులు, యూనియన్ బ్యాంక్ జగిత్యాల బ్యాంకు సిబ్బంది, సేవాసమితి వాలంటీర్లు పాల్గొని హుండీ లెక్కింపు చేశారు హుండీ లెక్కింపు సందర్భంలో సారంగాపూర్ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు ఈకార్యక్రమంలోకార్యనిర్వహణాధికారి వి.అనూష మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

జగిత్యాల క్రైం, ఆగస్ట్ 25, ప్రజాజ్యోతి: జగిత్యాల జిల్లాలోని జిల్లాపోలీసు కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొని బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచనలు చేశారు అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లాఎస్పీఅన్నారు ప్రతి సోమవారం



ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా 2025 ఆగస్ట్ 25 సోమవారంరోజున జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## వృద్ధురాలిని రక్షించిన ఫైర్ సిబ్బంది

చొప్పదండి, ఆగస్టు 25(ప్రజా జ్యోతి):



చొప్పదండి పట్టణంలో ప్రమాదవశాత్తు బావిలో పడ్డ ఒక వృద్ధురాలిని ఫైర్ అధికారులు కాపాడిన ఉదంతం సోమవారం జరిగింది. స్థానిక 13 వ వార్డుకు చెందిన పంచల భాగ్యలక్ష్మి అనే వృద్ధురాలు అనుకోకుండా బావిలో పడింది. విషయం తెలిసిన వెంటనే చొప్పదండి ఫైర్ స్టేషన్ అధికారి పి.పవన్ ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది తాళ్లతో బయటికి తీసుకువచ్చారు. ఫైర్ సిబ్బంది సిహెచ్ నరేందర్, ఈ.శశి కుమార్, జి .గణేష్, కె. సత్తయ్య, బి.అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# గొల్లపెల్లిలో వినాయకచవితి వేడుకలకు సిద్ధం

గొల్లపల్లి, ఆగస్టు 25, ప్రజాజ్యోతి: జగిత్యాల జిల్లా గొల్లపల్లి పట్టణం 2025 ఆగస్ట్ 27 బుధవారం నుండి ప్రారంభమయ్యే వినాయక చవితి వేడుకల కోసం మహా ఉత్సాహంతో ముందడుగు వేస్తోంది. ప్రతి వీధి, ప్రతి కాలనీ, దేవాలయాలు, కమ్యూనిటీ హాళ్లు అన్నీ భగవంతుడు వినాయకుడి ప్రతిష్ఠాపనకు సిద్ధం అయ్యాయి పోలీస్ శాఖ పర్యవేక్షణలో ఈసారి మహోత్సవం మరింత ఆధ్యాత్మికంగా, మరింత సామూహికంగా, మరింత శోభాయమానంగా జరగబోతున్నదని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పట్టణంలోని వివిధ ప్రాంతాలలో మండపాల నిర్మాణం జోరుగా కొనసాగుతుండగా, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా వినాయక మహోత్సవాల్లో పాల్గొనేందుకు ముందుకు వస్తున్నారు. పట్టణ ప్రజలు ఈ పండుగను ఒక ఆధ్యాత్మిక కర్తవ్యంగా, ఒక సామాజిక ఐక్యత పండుగగా భావిస్తూ సమగ్రంగా ముందుకు వస్తున్నారు. ఈ సందర్భంగా గొల్లపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం.కృష్ణసాగర్ రెడ్డి పర్యవేక్షణలో పట్టణ ప్రజలు వినాయక చవితి మహోత్సవాన్ని శాంతియుతంగా, క్రమశిక్షణతో, సంపూర్ణతతో జరుపుకునేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఆయన ప్రత్యేకంగా ఒక శాంతి భద్రతా సమావేశం నిర్వహించి,



మండపాల నిర్వాహకులతో మాట్లాడి శాంతి, భద్రతలు కాపాడాలని, క్రమశిక్షణ పాటించాలని, అన్ని వర్గాలు సమన్వయంతో ముందుకు సాగాలని వివరించారు. అదేవిధంగా విద్యుత్ భద్రతపై మరింత జాగ్రత్తలు తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని మండపం నిర్వాకులకు సూచించారు. విద్యుత్ శాఖను కూడా ప్రజలు ప్రత్యేకంగా అభ్యర్థిస్తూ, ఈ తొమ్మిది రోజుల ఉత్సవ కాలంలో ముఖ్యంగా రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అన్నివర్గాల సమన్వయంతో, పోలీస్ శాఖ మరియు విద్యుత్ శాఖ సహకారంతో, గొల్లపల్లి పట్టణం ఈసారి వినాయక చవితి ఉత్సవాన్ని ఒక విశిష్టమైన ఆధ్యాత్మికోత్సవంగా మార్చేందుకు కృషి చేస్తోంది. గొల్లపల్లి ప్రజలంతా ఏకమనసుతో కలిసి వినాయక మహోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

## కొండగట్టు లో హనుమాన్, సాయి భజనమండలి భజన సంకీర్తనలు

చొప్పదండి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి): శ్రావణమాసం చివరి రోజు సందర్భంగాకొండగట్టు దేవాలయంలో చొప్పదండి హనుమాన్ భజనమండలి, సాయి మహిళా సేవా సమితి బాధ్యులు దండె లింగన్న, దూస రాము అద్వర్యంలో అఖండ భజన సంకీర్తనలు ఘనంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు భజన సంకీర్తనలు తిలకించి చప్పట్లతో మారుమోగించారు. అనంతరం సాయి సేవా సమితి బృందం హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.భజనమండలితో కొండగట్టు ఆలయ వాయిద్యా కళకారుడు నీలకంఠం చక్కటి వాయిద్యాన్ని అందించారు. హనమాన్ భజనమండలి వాయిద్య కళాకారుడు గాజుల రాజ్ కుమార్ , గురువు పిట్టల రఘు, పూదరి లస్మయ్య, రాములు, మంచికట్ల మల్లేశం, విఠల్, దండె సత్యానంద్, మంద అంజయ్య, దూస రమేష్,సేవా సమితి సభ్యులు దండె



లావణ్య, మంద విజయ తమ గానమృతాలతో లరించారు. ఈకార్యక్రమంలో గురువు పిట్టల రఘు, గాజుల రాజ్ కుమార్, పూదరి నారాయణ, లస్మయ్య,రాములు, మంచికట్ల విఠల్ , మల్లేశం, దండె లావణ్య, దూస లావణ్య, అరుణ, దండె జమున, కావ్య, మంద విజయ,బ్రాహ్మణపెల్లి లత,కొత్తూరి స్వతంత్రభారతి, సిరిపురం భారతి,లక్ష్మి, వెంగళ భారతి, చింతల లత తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలి

చొప్పదండి, ఆగస్టు 25(ప్రజా జ్యోతి): వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల



నేపథ్యంలో చొప్పదండి లో ఏర్పాటు చేయనున్న వినాయక మంటపాల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజుకు, అదేవిధంగా మండపాల వద్ద సరైన భద్రతను కల్పించాలని ఎస్సై నరేష్ రెడ్డి లను మండల విశ్వహిందూ పరిషత్, మండల హిందూ ఉత్సవ సమితి సభ్యులు సోమవారం కోరారు.ఈ సందర్భంగా మండల విహెచ్పి అధ్యక్షుడు పడకంటి కృష్ణ మాట్లాడతూ హిందువులను ఐకమత్యం చేయడానికి తిలక్ ప్రారంబించిన ఈ వినాయక నవరాత్రులు హిందువులు చాలా గణంగా జరుపుకుంటారని, ఈ ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు నిర్వహించాలని కోరామని అన్నారు.మండప నిర్వాహకులు వినాయక మండపాలలో ఈ నవరాత్రులు భక్తి శ్రద్ధలతో పూజలు, భజనలు నిర్వహించాలని, అదేవిధంగా ప్రతి మండపం వద్ద కుంకుమ, గోమాత పూజలు చేస్తూ, ఓం జెండాను ఉంచాలని చెప్పారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగగుండా పండగ వాతావరణంలో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు కటుకం మహేష్, మోలుమురి రమేష్, దూస రాము, పొన్నాల తిరుపతి, చిలుకునూరి లక్ష్మీరాజం, కొక్కుల రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

## గణపతి నవరాత్రుల ఆచారాలు

### సనాతన ధర్మ పరిరక్షణలో యువత పాత్ర

గొల్లపల్లి, ఆగస్టు 25, ప్రజా జ్యోతి

సనాతన ధర్మ పరంపరలో ప్రతి పండుగ ఒక శాస్త్రీయ, ఆధ్యాత్మిక సామాజిక బంధాన్ని కలిగించి మన సమాజానికి పవిత్రతను నింపే విధంగా కొనసాగుతుంది. ఆ పరంపరలో భాగంగానే గణపతి నవరాత్రులు అత్యంత ప్రధానమైన ఆధ్యాత్మిక ఉత్సవాలుగా మన సంప్రదాయాలలో ప్రత్యేక స్థానం పొందాయి. విఘ్నేశ్వరుడు, వినాయకుడు, గణపతి అనేక నామాలతో ఆరాధించబడే ఈ మహాగణపతి పూజ కేవలం ఆచారం మాత్రమే కాకుండా క్రమశిక్షణ, ధర్మబద్ధత, యువతలో సన్మార్గానికి ప్రేరణ ఇచ్చే పండుగగా నిలుస్తుంది.భగవద్గీతలో శ్రీకృష్ణుడు ధర్మమునకు ఇచ్చిన ప్రాధాన్యం ఈ సందర్భంలో మరువరానిది. "శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్ స్వనుష్ఠితాత్" (గీత 3-35) అని పేర్కొన్నట్లు, మన స్వధర్మాన్ని పాటించడం ఎంత చిన్నదైనా గొప్పదే. గణపతి నవరాత్రుల ఆచారాలు కూడా ఈ స్వధర్మానికే ప్రతీక.ఈ ఉత్సవాలలో పాటించవలసిన నియమాలు పరిశుభ్రత, పవిత్రత, సత్యవచనం, సాత్విక ఆహారం. పూజ సమయములో మద్యపానం, మాంసాహారం, ధూమపానం వంటి అపవిత్రతలకుచోటుఉండకూడదు. మత్తు పదార్థాలు సేవించిన వారు, శరీర శుచితో లేని వారు విగ్రహానికి తాకడం శాస్త్రపరంగా తగదు. ఈ విధి ఉల్లంఘన సమాజానికి తప్పుడు సంకేతాన్ని ఇస్తుంది.
భగవద్గీతలో మరో శ్లోకం "ఉద్ధరేత్ ఆత్మనాత్మానం నాత్మానం అవసాదయేత్" (గీత 6-5) యువతకు ఒక స్పష్టమైన బోధను అందిస్తుంది. ధర్మాన్ని గౌరవిస్తే మన ఆత్మ మన మిత్రమవుతుంది. ధర్మాన్ని నిర్లక్ష్యం చేస్తే మనమే మన శత్రువులుగా మారతాం. కనుక ఈ గణపతి ఉత్సవాలు యువతకు కేవలం వినోదం కోసం కాకుండా, సనాతన ధర్మానికి బలాన్ని చేకూర్చే మార్గదర్శక పండుగలుగా మారాలి. పూజ చేయకపోతే నష్టం ఏమీ ఉండదు. కానీ పూజ చేస్తూ అపవిత్రతను కలిపితే, సనాతన ధర్మపరంపరనే అవమానపరచినట్లవుతుంది. అందుకే భగవద్గీతలో చెప్పిన "తస్మాత్ శాస్త్రప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ" (గీత 16-24) శ్లోకం మనకు మార్గదర్శకమై నిలుస్తుంది. ఏది కర్తవ్యం, ఏది అకర్తవ్యం అన్నది శాస్త్రం చెప్పినట్లే మనం పాటించాలి. గణపతి నవరాత్రులు భక్తి, పవిత్రత, సాంస్కృతిక క్రమశిక్షణల పండుగలు. వీటిని నిజమైన ఆచార నిష్ఠతో జరిపితేనే భవిష్యత్తు తరాలకు సనాతన ధర్మం మరింత బలపడుతుంది.
యువత ఈ ఉత్సవాల స్ఫూర్తిని తమ జీవన విధానంలో ఆచరణలో పెట్టడం సమాజానికి శాశ్వతమైన శ్రేయస్సునిస్తుంది.



**అనంతుల భూమయ్య**
**సామాజిక కార్యకర్త**

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఆగస్టు 25: అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు





అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామానికి చెందిన ఎం.కవిత తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన గద్దం పుష్పలత గ్రామ శివారు లోని 59వ సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమి తన కబ్జాలో ఉందని, తనకు పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అర్హత మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంఘ సభ్యుని కుటుంబానికి విండో ఆర్థిక సాయం

చొప్పదండి, ఆగస్టు 25(ప్రజా జ్యోతి): చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సభ్యుడైన ముసాపురి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో



మరణించారు. కాగా మృతుని కుటుంబానికి సంఘం అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి సంఘం తరఫున రు.15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు నాంపల్లి మల్లయ్య, నాయకులు ఏలేటి తిరుపతిరెడ్డి, మునిగాల సుధాకర్, నారాయణ, చందు, సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కు ఏఎస్ ఐగా పదోన్నతి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు25 (ప్రజాజ్యోతి): ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా



పనిచేస్తున్న పాషా ఏఎస్ఐ పదోన్నతి పొందారు. ఆయనకు జిల్లా ఎస్ పి మహేష్ బి గీతే తన కార్యాలయంలో పాషా కు బ్యాడ్జి అలంకరించి అభినందించారు. పదోన్నతి పొందినా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా పాషా పనిచేయనున్నారు. ఈ కార్యక్రమం లో ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.

## చాతి నొప్పితో వృద్ధ రైతు మృతి



మల్యాల ,ఆగస్టు 25,ప్రజా జ్యోతి : పొలం వర్ధకు వెళ్లి చాతి నొప్పితో వృద్ధ రైతు మృతి చెందిన ఘటన మల్యాల మండలం నూకపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నూకపల్లి గ్రామానికి చెందిన ఎనుగందుల గంగారం సోమవారం ఉదయం గ్రామ శివారులోని పొలం వర్ధకు కరెంటు మోటర్ ఆన్ చేయడానికి వెళ్లి చాతినొప్పి రావడంతో పొలంలో పడి ఊపిరాడక చనిపోయాడు. మృతుడు గత రెండు రోజులుగా చాతినొప్పితో బాధపడుతున్నాడని మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.



## ప్రభుత్వం రైతులకు వెంటనే పంట నష్టపరిహారాన్ని అందించాలని తహసిల్దార్‌కి వినతి



**లక్ష్మణ చాంద, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** ఇటీవల వర్షాభావం, తుఫాను ప్రభావం వలన మండలంలో వ్యవసాయ పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పంట నష్టపరిహారాన్ని అందించాలని మండల బీజేపీ కన్వీనర్ గంధ్ర చిన్నయ్య, నాయకులు అద్యాల రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం రోజున వారు తహసిల్దార్ సరితకు తమ వినతి పత్రాన్ని అందించారు. అలాగే నష్టపోయిన రైతులకు పంట రుణమాఫీ చేసి అర్హులైన వారికి కొత్త పింఛన్లు, ఇందిరమ్మ గృహాలు,అలాగే వికలాంగులకు వృద్ధులకు పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

గ్రామీణ సి.ఐ హనూక్

**బెల్లంపల్లి ఆగస్టు 25 ప్రజాజ్యోతి :** విద్యార్థులు ప్రస్తుతం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రూరల్ సీ.ఐ హనూక్ చెప్పారు. బెల్లంపల్లి 2 టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థితిలోకి వెళుతూ తల్లిదండ్రులకు, ఉన్న ఊరుకు పేరు తీసుకురావాలన్నారు.

## ఆర్థిక సహాయం అందచేత



**జన్నారం, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు దేవి ప్రభాకర్ ఇటీవలే క్యాన్సర్ వ్యాధితో మరణించగా తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాంపూర్ సంస్థ తరఫున ఆయన కుటుంబానికి 17వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కళ్యాణ భూమయ్య మాట్లాడుతూ సంస్థ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక గల్ఫ్ కార్మికుడికి ఆపదలో ఉన్న సమయంలో సంస్థ అండగా నిలుస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగాల వెంకటేష్, అలుగునూరు విజయ్, జాడి లక్ష్మణ్ ,దూట రవి తదితరులు పాల్గొన్నారు.

## రెడీమేడ్ దుస్తుల దెబ్బ..

– జనసులేక కుదేలవుతున్న టైలర్ల జీవితాలు

**బెల్లంపల్లి ఆగస్టు 25( ప్రజాజ్యోతి) :** గతంలో పండుగలు, శుభకార్యాలు వస్తే చేతినిండా పనితో తీరిక లేకుండా గడిపే టైలర్ల జీవితాలు ఇప్పుడు తలకిందులయ్యాయి. రెడీమేడ్ దుస్తుల సంస్కృతి పెరిగిపోవడంతో, కుట్టు పని మీద ఆధారపడి జీవించే టైలర్ల పరిస్థితి దయనీయంగా మారింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా టైలర్లు పనులు లేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

**ఆధునికతకు అందని జీవనం :** ఆధునికత, ప్రపంచీకరణ నేపథ్యంలో రెడీమేడ్ వస్త్రాలకు ఆదరణ పెరిగింది. తక్కువ ధరలో, సులభంగా లభించే రెడీమేడ్ దుస్తుల కారణంగా వస్త్రాలు కొనుగోలు చేసి కుట్టించుకునే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. దీంతో టైలర్ల వృత్తి ప్రశ్నార్థకంగా మారింది. ఒకప్పుడు పండుగలు, వివాహాలు, ఇతర శుభకార్యాలకు కొత్త దుస్తులు కుట్టించుకోవడం ఒక ఆచారంగా ఉండేది. కానీ ఇప్పుడు అన్నీ రెడీమేడ్ దుస్తులే. దీంతో చేతిలో పనిలేక టైలర్ల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయి.

**ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూపు :** టైలర్ల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చేతివృత్తులవారిని ఆదుకునేందుకు ప్రభుత్వం చేపడుతున్న పథకాల్లో టైలర్లకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు. విద్యార్థులకు యూనిఫాం కుట్టే పనిని టైలర్లకు అప్పగిస్తే వారికి కొంతమేర పని దొరుకుతుందని, వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని సూచిస్తున్నారు.


**సమస్యలు, పరిష్కారాలు పనిలేకపోవడం...** రెడీమేడ్ దుస్తుల రాకతో టైలర్లకు పని దొరకడం లేదు. దీనికి పరిష్కారంగా ప్రభుత్వం టైలర్లకు పని కల్పించేలా చర్యలు చేపట్టాలి. ఉదాహరణకు, పాఠశాల యూనిఫాంలు, ప్రభుత్వ ఉద్యోగుల దుస్తులు కుట్టే కాంట్రాక్టులను వారికి ఇవ్వవచ్చు.


**ఆర్థిక ఇబ్బందులు... :** పనులు లేక ఆర్థికంగా చితికిపోయిన టైలర్లకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి. వారికి తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేసి, వారి వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు ప్రోత్సహించాలి.

**నైపుణ్యాభివృద్ధి...** మారుతున్న ఫ్యాషన్ ట్రెండ్స్‌కు అనుగుణంగా టైలర్లకు ఆధునిక డిజైన్లపై శిక్షణ ఇవ్వాలి. దీనివల్ల వారు రెడీమేడ్ దుస్తులకు పోటీగా కొత్త డిజైన్లను రూపొందించగలుగుతారు.

**ఆరోగ్య సమస్యలు...** కుట్టు పని చేసే చాలామంది టైలర్లు కంటి చూపు సమస్యలు, వెన్నునొప్పి, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంటారు. వీరికి ఆరోగ్య బీమా పథకాలను అందుబాటులోకి తీసుకురావాలి. టైలర్ల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం, సంఘాలు, ప్రజలు అందరూ కలిసి కృషి చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. చేతివృత్తుల వారికి అండగా నిలబడి, వారి జీవితాలను నిలబెట్టుకోవడానికి సహాయం చేయాలని వారు కోరుతున్నారు.

## హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శాంతి, మృత్యుంజయ హోమం





**మంచిర్యాల, 25, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గణపతి ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సోమవారం శాంతి హోమం, మృత్యుంజయ హోమం లను నిర్వహించారు. ముఖ్య ఉద్దేశం రాబోయే వినాయక చవితి పురస్కరించుకొని నవరాత్రుల లో మండపాలు నిర్వాహకులకు, భక్తులకు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహించుకునే విధంగా శాంతి హోమం, లాగే మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర రావు ఆరోగ్యం పూర్తిగా బాగుపడి, తొందరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో ఆయన ముందుండి అభివృద్ధిలో ముందుండాలని, ఆయన కుటుంబానికి మనో ధైర్యం కలగాలని ఆ భగవంతుని కోరుకుంటు హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మృత్యుంజయ హోమం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి కర్ర కంటి రవీందర్, ఉపాధ్యక్షులు పూదరి ప్రభాకర్, తూముల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తూముల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, మాజీ కౌన్సిలర్ నల్ల శంకర్, ఉత్సవసమితి సభ్యులు బండి మల్లికార్జున్,వెంకట్ రెడ్డి, బద్రి నారాయణ,సీరికొండి బోస్, న్యాయ సలహాదారులు గోలి తిరుపతి, రామగిరి శ్రీనివాస్,మల్లా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి ప్రతిమలతో పర్యావరణం పదిలం

• మట్టితో చేసిన ప్రతిమలనే పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం • సంస్కృతి సేవా సమితి సభ్యులు







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25, (ప్రజాజ్యోతి) :** ఈనెల 27న వచ్చే వినాయక చవితి ఉత్సవాలకు ఊరూ వాడ చిన్న పెద్ద అందరూ సిద్ధమవుతున్నారు. జిల్లా లో ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే ఎక్కువగా వినాయక చవితి పండుగ సందడి కన్పిస్తుంది. ప్రతి ఇంట, వాడవాడలా వినాయక ప్రతిమలను కొనుగోలు చేసి తీసుకవస్తున్నారు ,జిల్లా కేంద్రంలో సంవత్సరం ముందు నుంచే విగ్రహాల తయారు చేసే స్థలాలు ప్రారంబబించారు. అయితే గతలో వలె కాకుండా ఈ సంవత్సరం ఎక్కువగా మట్టి విగ్రహాలకే ప్రాముఖ్యత చూపుతున్నారు. మట్టి విగ్రహాలనే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే పిలుపును పాటిస్తూ ప్రజలు ఎక్కువగా మట్టివిగ్రహలను తయారు చేపిస్తున్నారు. ఈ సందర్భంగా సంస్కృతి సేవా సంఘ సభ్యులువిశ్వసాయి తేజ, నరేందర్, సేనాపతి కృష్ణచంద్ర, శివ వర్ధన్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వినాయక చవితి రోజున మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ,అసలు వినాయకుడు అంటేనే ప్రకృతి అని కావున రసాయన రంగులు లేని మట్టి వినాయకులతో జల కాలుష్యాన్ని నివారించాలని పిలుపునిచ్చారు.గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రయత్నిస్తున్నామనీ ఇప్పుడు అది 40 శాతం వరకు మార్పు వచ్చిందని అన్నారు.ఇంకా 80 శాంతం మార్పు వస్తుందని వారు ఆశించారు. వినాయక పూజలో వాడే వివిధ పత్రాలు ,పుష్పాలలో కూడ ఔషధ గుణాలు ఉంటాయని ఆయన తెలిపారు. కనుకనే ఈ పండుగ కేవలం ఆద్యాత్మిక పరంగానే కాకుండ ఆరోగ్య పరంగాకూడ ఎంతో ప్రాముఖ్యత కలిగినదని సభ్యులు సేనాపతి కృష్ణచంద్ర సూచించారు. ఈ వినాయక పూజలో వాడే ప్రతి వస్తువు ద్వార సర్వరోగాలు తొలిగిపోతాయని కృష్ణచంద్ర తెలిపారు.ఈ పండుగ రోజు అందరూ భక్తిశ్రద్ధలతో ఆ గణనాథని ఆరాదించి ఆయన కృపకు పాత్రులు కావాలని ఆయన అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి





కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు25, (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పని చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను త్వరితగ తిన పూర్తి చేయాలని తెలిపారు. నాటిన మొక్కలకు సంబంధించిన వివరాలను వెంటవెంటనే ఆన్ లైన్ లో పొందుపరచాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు వేగవంతంగా పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు వారి వారి మండలాలను సందర్శిస్తూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ బడులు తనిఖీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జ గణపయ్య మళ్ళీ వచ్చాడు ... రేపు వినాయక చవితి పండుగ

మంచిర్యాల జిల్లాలోని పట్టణాల్లో, సింగరేణి కార్మిక వాడల్లో "సందడే సందడి"





**మంచిర్యాల, 24, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** "ఓ బొజ్జ గణపయ్య మళ్ళీ రావయ్యా" అని అని వేడుకుంటాము ప్రతి ఏడాది వరాలు ఇచ్చి సర్వ లోకాన్ని, భక్తులను కాపాడే గణపయ్య మళ్లీ ఈ ఏడాది రానే వచ్చాడు. రేపు వినాయక చవితి పండుగ. వినాయక చవితి అనగానే జ్ఞానం, విజయానికి అధిపతి అయిన గణేశుడి పుట్టినరోజులు సూచిస్తుంది.

**పండుగ సమయం ...** బొజ్జ గణేష్ చతుర్థి శుభ సమయం దృక్ పంచాంగం ప్రకారం గణేష్ చతుర్దశి 26 ఆగస్టు 20 25 మధ్యాహ్నం 1 గంట 54 నిమిషాలకు ప్రారంభమై 27, ఆగస్టు,2025 మధ్యాహ్నం మూడు గంటలు 44 నిమిషాల వరకు ఉంటున్న సమయమని గణపతిని ప్రతిష్టించి పూజించడానికి అత్యంత పవిత్రమైన సమయమని పూజారులు తెలిపారు. వినాయక చవితి బుధవారంనాడు వచ్చింది. నేటి ఈ రోజున వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేస్తారు. " గణేష్ చతుర్థి" దీనినే " వినాయక చవితి" అని కూడా పిలుస్తారు. హిందువులకు ముఖ్యమైన పండుగలలో ఇది ఒకటి. ఈ పండుగను భారతదేశం అంతట ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉత్సాహం గా జరుపు కుంటారు. గణేష్ చతుర్థి లేదా వినాయక చవితి అనే గణేశుడు జన్మ దినాన్ని జరుపుకునే ప్రసిద్ధ హిందూ పండుగ రోజు గణేశుడి విగ్రహాన్ని పలుచోట్ల ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్దకు భారీ ఊరేంపుగా తీసుకుని వస్తారు . ఈ పండుగను నవరాత్రుల పేరిట భక్తి శ్రద్ధలతో మండపాల వద్ద కోలాహలంగా నిర్వహించి ఆ తర్వాత నిమజ్జన కార్యక్రమాలతో పూర్తీ చేయడం ఆనవాయితీగాకొనసాగుతున్నది ఇక్కడ ఒక విషయం ఏమిటంటే గణేష్ చతుర్థి పూజ చేయడానికి వినాయక చవితి రోజున ఉత్తమ సమయం మధ్యాహ్నం ముహూర్తం. ఎందుకంటే ఈ సమయంలోనే గణేష్ డు జన్మించాడు అని నమ్ముతారు.

**వినాయక చవితి పండుగ ప్రాముఖ్యత ....** ఒకసారి గణేష్ చతుర్థి ప్రాముఖ్యత గురించి తెలుసుకుందాం. శివుడు , పార్వతి దేవిల కుమారుడిగ గణేశుడి కి భక్తులలో ప్రత్యేక స్థానం ఉంటుంది . గణేశుడి పుట్టుక ప్రకారం . తన తల్లి పార్వతిదేవి తను స్నానానికి వెళుతూ కాపలాగా ఉంచి బాధ్య తలను అప్పగిస్తుంది. ఎవరిని లోపలికి అనుమతించవద్దని పార్వతి ఆదేశిస్తుంది. శివుడు స్వయంగా లోపలి ప్రవేశించాలని ప్రయత్నించినప్పుడు గణేషుడు అడ్డుకుంటా డు. ఆ సమయంలో శివుడు అనుకోకుండా గణేశుడి తలను నరికి వేస్తాడు.ఈసంఘట న పార్వతి దేవిని తీవ్రంగా కదిలించి, గణేశున్ని తిరిగి బ్రతికించమని భక్త వాళ్ళభుడైన పరమేశ్వరున్ని ప్రార్ధిస్తుంది. దాంతో గణేశుడిని పునరుద్ధరించడానికి బ్రహ్మదేవుడు ఏనుగు తలను అతనికి శరీరంపై అతికిస్తాడు. ఫలితంగా అతను ఏనుగు తల గల దేవుడిగా విలక్షణమైన రూపంతో గణేశుడు లక్షణముగా మారుతాడు. గణేష్ చతుర్ది పండుగను ప్రజలు గణేశుడు పునర్జన్మను స్మరించుకోవడానికి ఆనందించడానికి ఒక మార్గంగా చెబుతారుఇది గణేష్ ని పట్ల అచంచలమైన భక్తిని వ్యక్తపరచడానికి ఆయన ఆశీర్వాదాలను పొందే అవకాశాన్ని కలిగిస్తుంది. ప్రజలు లేదా భక్తులు తమ జీవన ప్రయాణం లో గాని ఇతరత్రా ఎదుర్కొనే ఏమైనా సమస్యలను సవాళ్ళను అధిగమించ డానికి శక్తిని ఇస్తుందని ప్రఘాడంగా నమ్ముతారు భక్తులు . భారతదేశంలో గణేష్ చతుర్దని జరుపుకోవడానికి దేశంలో టాప్ 5 స్థానాల్లో హైదరాబాద్ తో పాటు ముంబై, పూణే గోవా , గణపతి పూలే అనే చిన్న నగరంలో కూడా ప్రసిద్ధి చెందాయి. వినాయక చవితి మొదటి రోజు ఇల్లల్లో కావచ్చు, మండపాలలో కావచ్చుగణపతిని అలంకరించి విగ్రహాన్ని ప్రతిష్టించి హృదయపూర్వకంగా, భర్తీ శ్రద్ధలతో పూజలను నిర్వహిస్తారు.ఇక రెండవ రోజు చతుర్థి అని పిలవబడే వేడుకను గుండెకాయగా పిలుస్తారు ఇక మూడవ రోజు గణేశునికి ప్రత్యేకమైన ప్రార్థనలు హారతి లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. నాలుగవ రోజు భక్తితో ఆనందోత్సవాలు హారతి రుచికరమైన నైవేద్యాలను సమర్పిస్తారు. ఐదవ రోజు గణేష్ నినికి శోదోపచార పూజలతో ఇలా నవరాత్రులను పూర్తి అయిన తర్వాత 10వ రోజు భక్తిశ్రద్ధలతో ఊరేగింపు ద్వారా గణేష్ నిమజ్జనాన్ని పూర్తిచేస్తారు. ఈ సందర్భంగా గాపతి బప్పా మోరియా అంటూ వాడవాడలా శోభయా త్ర నిర్వహించి దగ్గరలో ఉన్న గోదావరి లేదా ఇతర చెరువులు, నదులలో ఓ బొజ్జ గణపయ్య మళ్ళీరావయ్య అని వేడుకని నిమజ్జనం చేసి ఎవరి ఇళ్లకు వారు తిరిగి వస్తారు.

**మంచిర్యాల జిల్లాలో పట్టణం , కోల్ బెల్టు ఏరియాలో సందడి ....** మంచిర్యాల జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో అలాగే కోల్ బెల్టు ఏరియాలోని కార్మికవాడల్లో పలుచోట్ల వేలాది పెద్ద, చిన్న మండపాలన ఏర్పాటు చేసి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలతో కథలు హరికథలు, నృత్యాలు, తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో నవరాత్రులు భక్తి పరంగా అలాగే సందడి సందడిగా కుటుంబ సభ్యులతో వినాయక చవితి పండుగను జరుపుకుంటారు. మట్టి విగ్రహాలనే పూజిద్దాం.. ..మట్టి విగ్రహాలనే పూజిద్దామని పర్యావరణ ప్రేమికుల, స్వచ్ఛంద సంస్థల పిలుపులు ఫలిస్తున్నాయిపెద్ద విగ్రహం నుంచి చిన్నవిగ్రహాల వరకు మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పూజ చేయడం పూజలు ఆయా మండపాల కమిటీ సభ్యులు, అలాగే ఇళ్లల్లో ప్రజలు అలవాటు పడ్డారు.మార్కెట్లో కూడా గత నాలుగైదుసంవత్సరాల నుంచి పెద్ద చిన్న మట్టి విగ్రహాలను తయారు చేసి వాటికి రసాయనాలతో హానికరం చేసే రంగులను కాకుండా హానే చెయ్యని , పర్యావరణాన్ని రక్షించే రంగులతో తయారు చేసిన విగ్రహాల ను మార్కెట్లో అమ్ముతున్నారు. విగ్రహం సైజును బట్టి పది అడుగుల విగ్రహము, 15 అడుగుల విగ్రహం, 20 అడుగుల విగ్రహం లేదా 30 నుంచి 35 అడు గుల విగ్రహాలు 2 లేదా 3 వేల నుంచి 30 నుంచి 35 వేల వరకు వ్యాపారులు మార్కెట్లో అమ్ముతున్నారు. చాలామంది ఇతర చోట్ల చేసిన విగ్రహాలను మంచాల మార్కెట్ లోకి తీసుకువచ్చి అమ్ముతుండగా మరికొంతమంది విగ్రహాలను తయారు చేసే కళాకారులను ఇక్కడికి రప్పించుకొని కొన్ని భవనాలను తాత్కాలికంగా అద్దెకు తీసుకొని మట్టి విగ్రహాల ను హానికరం చేయలేని చేయని రంగులతో తయారు చేయించి అమ్ముతున్నారు. ఇక పోలీసు యంత్రాంగం, హిందూ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు ,ఇతర మాట పెద్దలు సంయుక్తంగా వినాయక చవితి పండుగ సందర్భంగా ఈ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో మతసామరస్యంతో విజయవంతంగా భక్తులు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాదు ఉత్సవాల ఏర్పాట్లపై హిందూ సమితి కమిటీ సభ్యులు వివిధ మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశాలను పోలీసు ఉన్నతాధికారులు రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నవరాత్రులలో డీజే సిస్టంలను వాడ వద్దని ఎలాంటి అనుమతులు లేవని, అలాగే మండపాల నిర్వహణ కూడా అనుమతి తప్పనిసరని పోలీస్ కమిషనర్ స్పష్టంగా అధికారులను ఆదేశించారు. గణేష్ ఉత్సవా లకు వివిధ మత పెద్దలతో పాటు గణేష్ ఉత్సవాల హిందూ కమిటీలు కూడా మద్దతు ప్రకటించి శాంతియుత వాతావరణంలో వినాయక చవితి పండుగ జరగడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఏదేమైనా రేపటి నుంచి మంచిర్యాల పట్టణంలో, అలాగే సింగరేణి ప్రాంతాలైన కార్మిక వాడల్లో వినాయక చవితి వేడుకల సందడే సందడి.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ ఓ తనిఖీ





**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 25 ఆగస్టు :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆరోగ్య అధికారి డిఎం అండ్ హెచ్ ఓ.డాక్టర్ సాధన తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను.మందులను పరిశీలించారు.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ సాధన. మాట్లాడుతూ. వైద్య అధికారి డాక్టర్ భీమ్రావు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రస్తుత సీజన్ వర్షాలు కురుస్తున్న నైపద్యంలో దోమల ద్వారా విష జ్వరాలు తదితర రోగాల బారిన ప్రజలు పడే అవకాశం ఉందని. ఆసుపత్రి సిబ్బంది అప్రమత్తంగా అందుబాటులో ఉండి ప్రజలకు సరైన వైద్యం చేయాలని.అదేవిధంగా. గర్భిణీ స్త్రీల సంరక్షణ ప్రసవాలు నిర్వహణ. ల్యాబ్ సేవలు వంటి వాటిపై సమీక్షలు నిర్వహించారు.మరియు. మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. డ్రై డే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి జ్వర సంబంధమైన సర్వేలను నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్





**బజార్ హత్నూర్ ప్రజాజ్యోతి 25 ఆగస్టు :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మరియు పార్లమెంట్ సభ్యుని పిలుపు మేరకు బజార్ హత్నూర్ మండల కేంద్రంలో 20 నెలల కింద బూటకపు హామీలు ఇచ్చి గద్దె నెక్కినటువంటి కాంగ్రెస్ పార్టీ పాలనా అబద్ధపు ప్రచారాలతో గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రజలకు ఒరగ బెట్టిదేమి లేదని కాంగ్రెస్ వైఫల్యాల మీద బజార్ హత్నూర్ పట్టణ కేంద్రంలో గల శివాజీ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి ర్యాలీతో వెళ్లి మండల్ తహసిల్దార్ కే శ్యాంసుందర్‌కి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల పై వినతిపత్రం అందజేయడం జరిగినది. మరియు వారం రోజుల క్రితం భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించి కేంద్రం అమలు చేస్తున్నటువంటి, పసల్ బీమా పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ వెంకన్న మాజీ ఎంపీపీలు కేవల్సింగ్, నాగోరావ్, మాజీ జడ్పీటీసీ శంకర్ మాజీ ఎంపీటీసీలు గజానంద్. ఈశ్వర్. లక్ష్మన్, మాజీ సర్పంచ్ ప్రకాష్. సంతోష్. సీనియర్ నాయకులు ఉత్తమ్, గణేష్, సుకుదేవ్, రమణ,నందు, వినాయక్ జాంసింగ్. బలిరామ్, దినేష్, ఈశ్వర్, కృష్ణ, రాము, నాందేవ్, పవన్ కళ్యాణ్ సుందర్, గోవింద్, ప్రభాస్ రవి మండలంలోని రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సోన్ తహసీల్దార్‌కు మెమోరాండం ఇచ్చిన బిజెపి నాయకులు



**సోన్, ఆగస్టు 25(ప్రజా జ్యోతి) :** సోన్ మండలకేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మార గంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ లు, 420 హామీలను వెంటనే అమలు చేయాలనీ, ప్రభుత్వం ఏర్పడి దాదాపు 21 నెలలు అవుతున్న, ఆసరా పెంచన్లు 4000, వికలాంగులకు 6000,రైతులకు రుణమాఫీ, రైతు భరోసా,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని లేని పక్షం లో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని స్థానిక తహసీల్దార్ మల్లేష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల ప్రదాన కార్యదర్శులు మామిడాల సంతోష్, సుంచు సవీన్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ ముథకపల్లి నరేశ్, ఉపాధ్యక్షులు గంగాధర్, గంగయ్య,నాయకులు సోషల్ మీడియా కన్వీనర్ ప్రవీణ్, గడ్డం నర్సయ్య,సొన్నపేట గంగారెడ్డి, బర్మా రాజా నర్సయ్య, అమృత్,శ్రీనివాస్ ,రాజు, పోశెట్టి,నారాయణ, కళ్యాణ్,సాయిరెడ్డి,మనోహర్,సత్యం, నర్సయ్య, ప్రవీణ్ బూత్ అధ్యక్షులు వెంకట నర్సయ్య,గణేష్, పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేత



**ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ జిల్లా కొత్తగా ఏర్పడిన సాత్నాల మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సాత్నాల మండలం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం రోజున తహసీల్దార్ జాదవ్ రామారావు కు వినతిపత్రం అందజేశారు. బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు అస్తక్ సుభాష్ మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా లేక రుణమాఫీ గాకరైతులు చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా గురించి అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సాత్నాల మండల జెడ్పిటిసి ఇన్చార్జ్ పోతురాజు రమేష్, ఎంపీటీసీ ఇన్చార్జ్ సురేష్, రాథోడ్ రోహిదాస్, రాథోడ్ దినేష్, స్వామి,తిరుపతి, ,పంద్ర రాము, మాజీ ఎంపీటీసీ రేణుక,సుధాకర్ బాలు,డోకే సంతోష్, బీజేపీ మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## అపాయమేమి లేదు.. అంతా క్షేమమే

### అస్వస్థతకు గురైన చిన్నారులను పరామర్శ భాజపా మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్

నర్సాపూర్(ప్రజాజ్యోతి)
గత మూడు రోజులు క్రితం రత్నాపూర్ గ్రామం అంగన్వాడి కేంద్రంలో చంద్రెలుక పడి చనిపోయిన కలుషిత నీరు త్రాగి చిన్నారులు అస్వస్థతకు గురైన విషయం విధితమే. నర్సాపూర్ ప్రభుత్వ





ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను సోమవారం భాజపా మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి పట్ల వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం చిన్నారుల ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదృష్టవశాత్తు పిల్లలకు ఎటువంటి అపాయము లేదని, వారు ఇప్పుడు క్షేమంగానే ఉన్నారన్నారు. అంగన్వాడీ టీచర్, సిబ్బంది నిర్లక్ష్యం వలన చిన్నారులకు ఈ దుస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు మధ్యాహ్న భోజనం, త్రాగునీరు పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఆయన వెంట ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి, శివంపేట మండల్ బిజెపి అధ్యక్షులు పెద్దపులి రవి, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు చంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శిలు సంఘసాని రాజు, రామ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బిక్షపతి, అశోక్ సదుల, బాలరాజు, పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు కృష్ణ, బూత్ అధ్యక్షులు ఈశ్వర్, నాయకులు నర్సారెడ్డి, అశోక్,బిక్షపతి, రాంసింగ్ నాయక్, సుధాకర్, రత్నాకర్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం

జహీరాబాద్, ఆగష్టు 25(ప్రజా జ్యోతి న్యూస్)
ఉల్లాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి ఆధ్వర్యంలో



స్థానిక అతిథి గృహం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో జలదంకి నరసింగరావు ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జిల్లా ఇంచార్జి మాట్లాడుతూ వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారుల పెంపుకై సెప్టెంబర్ 9 నా పరేడ్ గ్రౌండ్ హైదరాబాద్ లో జరిగే మహాగర్జన విజయవంతం చెయ్యాలని అన్ని మండల అధ్యక్షులకు పని విభజన చేసి కార్యచరణ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో రాయి కోటి నర్సింములు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కోకన్వీనర్, విజయలక్ష్మి వికలాంగుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ నాయకురాలు, అశోక్ మాజీ సర్పంచ్, జైరాజ్ మాదిగ న్యాల్కల్ మండల ఇన్చార్జ్, నిర్మల్ కుమార్ మాదిగ మొగుడంపల్లి కన్వీనర్, మాదిగ కోహిర్ మండల అధ్యక్షులు, మైఖేల్ మాదిగ ఝరా సంగం మండల అధ్యక్షులు, సుకుమార్ మాదిగ, పవన్, పుట్రాజ్ లు పాల్గొన్నారు.

## ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్, మంత్రులు

బీహార్‌లో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న ర్యాలీలో సిఎం తదితర మంత్రులు పాల్గొంటారు. ఇకపోతే వెనుకబడిన వర్గాల వారికి 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన కేసులో ఇంప్లీడ్ కానుందని సమాచారం. రాష్ట్రపతి గవర్నర్ కు పంపిన బిల్లుల ఆమోదంపై రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ జరుపుతోంది. ఆరు నెలల క్రితం బీసీలకు 42??? రిజర్వేషన్లు కేటాయిస్తూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. దానిని గవర్నర్ కు పంపగా.. ఆయన కేంద్ర హోంశాఖ ద్వారా రాష్ట్రపతికి పంపారు. తమిళనాడు, కేరళ కేసుల్లో తెలంగాణ కూడా ఇంప్లీడ్ కావాలని బా విస్తోంది. ఈ మేరకు సుప్రీంకోర్టుద్వారా కేంద్రపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించనుంది. ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. న్యాయ నిపుణులతో చర్చించనున్నట్టు- తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్ల కోసం ఎంపిక చేసిన మంత్రి వర్గ ఉపసంఘం సభ్యులు మల్లు భట్టి విక్రమార్క. ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఢిల్లీ వెళ్లారు. ఉదయం సీఎం రేవంత్ రెడ్డి ఈ మంత్రులకు పర్సనల్ గా కాల్ చేసి ఢిల్లీకి రావాలని కోరారు. దీంతో వరంగల్ పర్యటనలో ఉన్న సీతక్క, కరీంనగర్ పాదయాత్రలో ఉన్న పొన్నం ప్రభాకర్ సహా మిగిలిన మంత్రులు హుటాహుటిన ఢిల్లీ బయల్దే రివెళ్లారు. అక్కడ న్యాయ కోవిదులతో చర్చించి సుప్రీంకోర్టు లో పెండింగ్ లో ఉన్న కేరళ, తమిళనాడు కేసులో ఇంప్లీడ్ కానున్నారు. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గడువు విధించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఏర్పాట్లు- పూర్తి చేసింది. 2023 డిసెంబర్ లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ సూచన మేరకు కులగణన నిర్వహించి బీసీల లెక్క తేల్చింది. ఈ మేరకు 42??? రిజర్వేషన్లు కేటాయిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసింది. దీనిని ఎలాగైనా అమల చేయాలని చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్న ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాయడంతోపాటు- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా సైతం నిర్వహించింది. పార్లమెంటు-లో నిరసన వ్యక్తం చేసింది.

## సి పి ఆర్ ద్వారా ప్రాణాలు కాపాడుదాం.. మన గుండె పదిలం గుండెను కాపాడుదాం

### గుండె వైద్య నిపుణులు డాక్టర్.రాజేష్. స్థానిక ఎస్ఐ చైతన్య కిరణ్

రాయికోడ్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)
సిపిఆర్ విధానం ద్వారా ప్రాణాలు కాపాడదామని మన గుండె పదిలం గుండెను కాపాడుదామని హెూప్ న్యూరో కార్డియాలజీ హాస్పిటల్ వైద్యులు రాజేష్, స్థానిక ఎస్ ఐ చైతన్య కిరణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన రాయికోడ్ లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కళాశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలలో సిపిఆర్ విధానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి సమాజంలోఎంతోమంది చిన్నపిల్లల నుంచి మధ్య వయస్కులు ,వృద్ధుల వరకు వయసుతో సంబంధం లేకుండా హార్ట్ ఎటాక్ తో మరణిస్తున్నారని అన్నారు.ఒక వ్యక్తికి హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు అందుబాటులో ఉన్న వ్యక్తులు ఆయనను పరిశీలించి నిర్ధారణ చేసుకున్న తర్వాత సిపిఆర్ విధానాన్ని అవలంబించాలని అది ఏ విధంగా చేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సిపిఆర్ విధానంపై అవగాహన ఉన్నవారు గుండె నొప్పి వచ్చిన వ్యక్తిని కాపాడి అంబులెన్స్ లో కానీ అందుబాటులో ఉన్న ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమం హెూప్ న్యూరో కార్డియాలజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమూర్తి లక్షల మందికి సిబిఆర్ విధానం ద్వారా అవగాహన




కల్పించాలని వారి ప్రాణాలను కాపాడాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ మానయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, నాయకులు రాములు, రాచయ్య స్వామి,హెూప్ న్యూరో యాజమాన్యం టి శ్రీనివాస్ బి శ్రీనివాస్ తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మంజులవాని, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కళాశాల స్పెషల్ ఆఫీసర్ దీపిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

ప్రభుత్వ అసమర్థతతో దిగుమతి యూరియా రాలేదు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోర వైఫల్యం చెందింది. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు- బీజేపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారు.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో ఆరోపించారు. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ప్రేరేపిత పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. గత పక్షం రోజులుగా ఇదే పరిస్తితి ఉంది. దీంతో రైతులు మండిపడుతున్నారు. పంపిణీ కేంద్రాల వద్ద తెల్లవారుజాము




పంపిణీ చేశాం. ఆగస్టు వరకు రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. ఎఈర లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు- ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. ఆందోళనలు చేస్తున్నారు. యూరియా క్యూలైన్లపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతోంది. నానో యూరియా వినియోగం పెంచితే రైతులకు మేలు జరుగుతుంది. కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలని కేంద్రానికి డిమాండ్ చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు భరోసా కల్పిస్తాం. రాష్ట్రానికి రావాల్సిన యూరియా తెప్పించేందుకు ఎంతవర-కై-నా పోరాడతాం.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో నుంచే బారులు తీరారు. త్రిపురాంతకం, శాలిగౌరారం పీఏసీఎస్‌ల వద్ద క్యూలైన్లలో ఆధార్ కార్డులు, చెప్పులుపెట్టి నిరీక్షిస్తున్నారు. మరోవైపు సూర్యాపేట జిల్లా అనంతగిరిలో ఉదయం 5 గంటల నుంచే రైతులు క్యూ కట్టారు. పలు కేంద్రాల వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు పహారా కాస్తున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందేలా చర్యలు చేపడుతున్నారు.

## దర్యాప్తుకు సహకరించండి

దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు. ప్రభాకర్ రావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించడం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా దర్యాప్తునకు హాజరవుతున్నట్లు- ప్రభాకర్‌రావు తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌టాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

## బీఆర్ఎస్ అదృశ్యం ఖాయం

జనహిత పాదయాత్ర వల్ల బీజేపీ, భారాస కు కడుపు నొప్పి వస్తుంది. కార్యకర్త త్యాగ ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజల్లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర చేపట్టాం. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను వదిలిపెట్టుకోబోమన్నారు. పేదవారి జీవిత కాల స్వప్నమైన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాం. పథకాలు రాని 10 శాతం వారే ఇబ్బంది పెడుతున్నారు .దీనిపై కార్యకర్తలు దృష్టి పెట్టాలి. బండి సంజయ్ వ్యాఖ్యల వల్లే బీసీ బిల్లు పెండింగ్ లో ఉంది. దేవుడి పేరు చెప్పకుండా బండి సంజయ్ మళ్ళీ గెలుస్తారా అని ప్రశ్నించారు. .అంబానీ, అదానీలకు కేంద్ర ప్రభుత్వం దోచి పెడుతుంది. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గలేదు. 12 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ ఏం చేసింది.? రాష్ట్రంలో జరిగిందంతా కాంగ్రెస్ హయంలోనే జరిగింది. 42 బీసీ రిజర్వేషన్స్ లో ముస్లింలకు 5.8 శాతం మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే 4 శాతం ఉంది. అయినా బీజేపీ 10 శాతం అని తప్పుడు ప్రచారం చేస్తోంది. బీజేపీ ఎంపీల వల్ల బీసీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు .కరీంనగర్



బిజెపి ఎంపిలు దొంగ ఓట్లతో గెలిచారని టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దొంగ ఓట్లతో గెలిచినట్టు- తమ దగ్గర ఆధారాలున్నాయని అన్నారు. మహేష్ మీడియాతో మాట్లాడుతూ..బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ కి మెజారిటీ- ఎలా వస్తుంది? అని ఒకే డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో 69 ఓట్లు- ఎలా ఉంటాయని ప్రశ్నించారు. బండి సంజయ్ అసలు బిసినే కాదని ఆయన దేశ్ ముఖ్ అని తెలియజేశారు. తెలంగాణలో ఓట్ల చోరిపై ఇసిని కలుస్తామని అన్నారు. ఎన్నికల సంఘం ఇలా ఉండటం మన దౌర్భాగ్యం అని ఆవేదనను వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపి అర్వింద్ గెలుపుపై కూడా అనుమానం ఉందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లు 10 నెలలు ఖచ్చితంగా పార్టీ కోసం పనిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చే వారికి అవకాశాలు ఉంటాయి కానీ పాత వారికి ముందు అవకాశం వస్తుందన్నారు. కరీంనగర్ లో కార్యకర్తల మీటింగ్లో మాట్లాడిన మీనాక్షి నటరాజన్.. ఓట్ చోరీ నీ ఆపాలంటే ఓటర్ లిస్ట్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం బీజేపీకి ఫ్రంటల్ ఆర్గనైజేషన్ గా పని చేస్తోందని ఆరోపించారు మీనాక్షి నటరాజన్. కార్యకర్తల మనోభావాలు తెలుసుకునేందుకే అందరితో మాట్లాడామని చెప్పారు.

## జూబ్లీహిల్స్‌లో మరో ఆక్రమణ తొలగింపు

పిల్లా సత్యనారాయణ వ్యక్తి ఆ భూమిని ఆక్రమించి, ఫేక్ ఇంటి నెంబర్ క్రియేట్‌చేసి అందులో నర్సరీ నడుతున్నాడనీ, ఆయనపై జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో కేసు కూడా నమోదైనట్టు- హైడ్రా అధికారులు వివరించారు. ఆ భూమిని జీహెచ్ఎంసి పలుమార్లు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసింది. ఆక్రమణకు పాల్పడిన సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టును కూడా తెచ్చుకున్నాడు. స్టేటస్‌కో ఉంటుండగా అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు. నర్సరీ నడపరాదు.
కానీ, అక్కడ అనుమతిలేని పెద్దల నిర్మాణాలు, నర్సరీ వ్యాపారాన్ని నిర్వహించారు.జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ- ఈ అవకతవకలపై హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాలతో హైడ్రా అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. లేఅవుట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలంగా నిర్ధారించారు. నర్సరీ నడుపుతున్న సత్యనారాయణకు హైడ్రా నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసులపై తిరిగి హైకోర్టును ఆశ్రయించిన సత్యనారాయణకు అక్కడ చుక్కెదురైంది. గతంలో ఉన్న స్టేటస్‌కోను కూడా కొట్టేసి.. హైడ్రా తీసుకోబోయే చర్యలకు హైకోర్టు అనుమతినిచ్చిందని హైడ్రా అధికారులు తెలిపారు.

## రేషన్ డీలర్ల పెండింగ్ కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలి

### రేషన్ డీలర్ల సమస్యలపై తహసిల్దార్ కు వినతి

వెల్దుర్తి, ప్రజాజ్యోతి, ఆగస్ట్ 25:
రేషన్ డీలర్లకు పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల రేషన్ కమీషన్‌ను



వెంటనే విడుదల చేయాలని వెల్దుర్తి మండల కేంద్రంలో రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.తమ సమస్యలపై తమకు రావలసిన ఐదు నెలల రేషన్ కమిషన్ నిధులు విడుదల కాకపోవడంతో ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు రావలసిన ఐదు నెలల కమిషన్ నిధులు వెంటనే విడుదల చేయాలని అర్ఐ నర్సింగ్ యాదవ్ కు రేషన్ డీలర్లు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డీలర్లు కోరారు.ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ఆలయ, ధ్వజస్తంభానికి 60 వేల విరాళం

### వితరణ దాత చంద్రశేఖర్ రెడ్డి


నర్సాపూర్ (ప్రజాజ్యోతి)
మండలంలోని లింగోజిగూడ తండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ జగదాంబ, సంత్ సేవాలాల్ ఆలయా, ధ్వజస్తంభానికి



పిల్లుట్ల గ్రామానికి చెందిన సంఘ సేవకులు 'చంద్రశేఖర్ రెడ్డి' సోమవారం 60 వేల రూపాయల విరాళం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బుర్ర మురళి గౌడ్, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, మధు, యూత్ కాంగ్రెస్ పిల్లుట్ల గ్రామ అధ్యక్షులు నర్సింలు గౌడ్, ఉపాధ్యక్షులు రవీందర్, నాయకులు సతీష్, స్వామి, ఆంజనేయులు, హనుమంతు, సుధాకర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు తావి నదికి వరదలు

ముప్పు ఉంది. దీంతో ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ పాక్ అధికారులకు దీనిపై సమాచారం ఇచ్చినట్లు ఆ దేశంలోని జియో న్యూస్, దిన్యూస్ ఇంటర్నేషనల్ వంటి మీడియాల్లో కథనాలు వచ్చాయి. భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. వరదలపై దాయాదిని న్యూదిల్లీ అలర్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కొన్ని మీడియా కథనాలను ఉటంకిస్తూ ..ఇరు దేశాల మధ్య సింధూ



నదీ జలాల ఒప్పందం అమలు నిలిచిపోయినప్పటికీ.. వరదలపై పాక్ ను భారత్ అప్రమత్తం చేసి మానవత్వాన్ని చాటుకుంది. అంతకుముందు ఇలాంటి సమాచారాన్ని సింధూ నది జలాల ఒప్పంద కమిషనర్ పంచుకునేవారు.ఇప్పుడు దౌత్య కార్యాలయం పాక్‌ను అప్రమత్తం చేసినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. భారత్ అందించిన సమాచారంతో పాక్ యంత్రాంగం తమ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసినట్లు- తెలిపాయి. అయితే, దీనిపై భారత్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో దాయాదిపై తీవ్రంగా మండిపడిన భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 1960 నుంచి ఇరు దేశాల మధ్య అమల్లో ఉన్న సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్‌లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. జూన్ 26 నుంచి ఇప్పటివరకు 780 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. మరో వెయ్యి మందికి పైగా గాయపడ్డారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industri
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967